జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | బుధవారం 06 మే 2026 | సంపుటి: 19 | సంచిక: 59 | పేజీలు: 12 | వెల: రూ.3 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , వైశాఖ మాసము , తిథి: పూర్ణిమ - 22:55:30 వరకు నక్షత్రంస్వాతి - 28:35:51 వరకు కరణంవిష్టి - 10:03:09 వరకు, బవ - 22:55:30 వరకు పక్షంశుక్ల యోగంసిద్ధి - 21:12:02 వరకు వారం

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## బెంగాల్, అసోంలకు బిజెపి పరిశీలకుల నియామకం

**అమిత్ షా, జెపి నడ్డాలకు పార్టీ బాధ్యతలు**

న్యూఢిల్లీ,మే5(ప్రజాజ్యోతి): పశ్చిమ బెంగాల్, అసోంలలో బీజేపీ ఘన విజయం సాధించిన నేపథ్యంలో అక్కడ ప్రభుత్వాల ఏర్పాటుకు బిజెపి రంగం సిద్ధం చేసింది. ఈ రెండు రాష్ట్రాల్లో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు చేయబోతుంది.

మిగతా1 2లో..

## ఇంటర్ అడ్మిషన్ల సర్క్యులర్ నిలిపివేత

**ఇంటర్ బోర్డు అనూహ్య నిర్ణయం**

హైదరాబాద్,మే5(ప్రజాజ్యోతి): ఇంటర్ అడ్మిషన్ షెడ్యూల్‌పై తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు ఎడ్యుకేషన్ కీలక నిర్ణయం తీసుకుంది.

మిగతా 2లో..

# బెంగాల్లో నేను ఓడిపోలేదు.. రాజీనామా చేయను

- బీజేపీ కుట్రలతో గెలిచింది.. తొత్తుగా మారిన ఎన్నికల సంఘం
- ప్రధాన విలన్ ఎన్నికల కమిషనర్.. మమతా బెనర్జీ వ్యాఖ్యలు
- అన్నిరకాల దౌర్జన్యాలు చేశారు.. దాడికి తెగబడ్డారు
- ఫేస్‌బుక్ పేజీలో మమత ఫోన్‌కాల్ ఆడియో విడుదల



కోల్‌కతా,మే5(ప్రజాజ్యోతి): పశ్చిమబెంగాల్ ఎన్నికల్లో బీజేపీ కుట్రలతోనే గెలిచిందని టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ అన్నారు. బీజేపీకి ఈసీ ఏజెంట్‌గా మారిందని ఆక్షేపణ తెలిపారు. ఈ ఎన్నికలో ప్రధాన విలన్ ఎన్నికల సంఘమేనని విమర్శలు గుప్పించారు. 100పైగా సీట్లు లూటీ చేశారని, తాను ఎన్నికల్లో ఓడిపోలేదని చెప్పారు. అందువల్ల తాను రాజీనామా చేసే ప్రసక్తి కూడా లేదన్నారు. లోక్‌భవన్‌కు వెళ్లనని, రాజీనామా చేయమని

మిగతా 2లో..

## బెంగాల్, అసోంలలో ఓట్ చోరీ

- జనాదేశాన్ని చోరీచేసిన బిజేపీ
- మరోమారు రాహుల్ విమర్శలు



న్యూఢిల్లీ,మే5(ప్రజాజ్యోతి): బెంగాల్, అసోంలో ఓటు చోరీ జరగిందని విపక్షనేత రాహుల్ మరోమారు ఆరోపించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు దేశ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి. పశ్చిమ బెంగాల్‌లో

మిగతా 2లో..

## చెరుకు రైతుల కోసం లక్ష కోట్లు కేటాయింపు

- దేశాభివృద్ధికి కేంద్రం కీలక నిర్ణయాలు
- రూ. 1,52,702 కోట్ల నిధుల మంజూరు
- మిషన్ ఫర్ కాటన్ ప్రొడక్టివిటీ' కింద రూ. 5,659 కోట్లు
- సెమీకండక్టర్ యూనిట్ల ఏర్పాటుకు ప్రోత్సాహకాలు
- ఉన్నత న్యాయస్థానంలో మరో నలుగురు జడ్జిల పెంపు
- కీలక నిర్ణయాలు వెల్లడించిన కేంద్ర కేబినెట్



న్యూఢిల్లీ,మే5(ప్రజాజ్యోతి): దేశాభివృద్ధిని పరుగులు పెట్టించే దిశగా కేంద్ర క్యాబినెట్ ఇవాళ సంచలన నిర్ణయాలు తీసుకుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన మంగళవారం జరిగిన సమావేశంలో పలు కీలక ప్రాజెక్టులు, సంక్షేమ పథకాలకు ఆమోదం తెలుపుతూ దాదాపు రూ. 1,52,702 కోట్ల నిధులను మంజూరు చేసింది. మౌలిక సదుపాయాలు, వ్యవసాయం, సెమీకండక్టర్ రంగాలకు ఈ నిధులను కేటాయించారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా కేంద్రం భారీ కేటాయింపులు చేసింది. చెరుకు రైతులకు తీపి కబురు అందించింది. 2026-27 సంవత్సరానికి గాను చెరుకు 'ఫెయిర్ అండ్ రెమ్యునరేటివ్ ప్రైస్' కోసం ఏకంగా రూ. 1 లక్ష కోట్లను కేటాయించింది. కాటన్ మిషన్.. పత్తి ఉత్పాదకతను పెంచేందుకు 'మిషన్ ఫర్ కాటన్ ప్రొడక్టివిటీ' కింద రూ. 5,659 కోట్లు మంజూరు చేసింది. టెక్నాలజీ

మిగతా 2లో..

## ప్రాణహిత-చేవెళ్లకు జాతీయ హోదా కల్పించాలి

**పోలవరంకు జాతీయ హోదా ఇచ్చి, తెలంగాణను విస్మరిస్తే ఎలా**

- ఒక్క ప్రాజెక్టుకు కూడా జాతీయ హోదా ఇవ్వకపోవడం వివక్షే
- ధాన్యాన్ని కేంద్రం తీసుకోకుండా కొర్రీలు పెట్టడం సరికాదు
- నిధుల విడుదలలో జాప్యం చేయడం రైతుల్ని మోసం చేయడమే
- పంట వ్యర్థాలను కాల్చకుండా బయో గ్యాస్ ప్లాంట్‌లకు సరఫరా
- ప్రధాని మోడీకి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విజ్ఞప్తి



రాజన్నసిరిసిల్ల,మే5(ప్రజాజ్యోతి): ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెలంగాణ పర్యటనను పురస్కరించుకుని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో డిజైన్ చేసిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును తక్షణమే జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విజ్ఞప్తి చేశారు. సిరిసిల్లా జిల్లా గంబిరావుపేట గ్రామంలోని పంతులుగారి తోటలో బయోస్ట్రాట్రమ్ టెక్నాలజీస్ ప్రయివేట్ లిమిటేడ్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్లాంట్ నిర్మాణానికి మంగళవారం డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, తుమ్మల నాగేశ్వర్ రావు, పొన్నం ప్రభాకర్ లతో కలిసి భూమి పూజ చేశారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో రైతులను

మిగతా 12లో..

## 51 కులాల పేర్ల మార్పు

**బీసీ కమిషన్ సిఫార్సులకు ఆమోద ముద్ర**

హైదరాబాద్,మే5(ప్రజాజ్యోతి): తెలంగాణ ప్రభుత్వం బీసీ కమిషన్ సిఫార్సుల వల్ల 51 కులాలను 'జాతులు, సంచార, అర్ధ సంచార కులాలు'గా గుర్తించేందుకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. బీసీఏలో 49, బీసీఈలో 2 కులాలకు

మిగతా 2లో..

## 3 కొత్త ఎంఎంటీఎస్ స్టేషన్లు

**దక్షిణ మధ్య రైల్వే ప్రతిపాదనలు**

హైదరాబాద్,మే5(ప్రజాజ్యోతి): హైదరాబాద్ మహానగరంలో ఎంఎంటీఎస్ రెండో దశ విస్తరణలో భాగంగా ప్రయాణికులకు మరిన్ని సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయి. హైదరాబాద్‌లోని ప్రధాన ప్రాంతాల ప్రజల నుంచి వస్తున్న విన్నపాలను పరిగణనలోకి తీసుకుని 3 కొత్త ఎంఎంటీఎస్ స్టేషన్లు నర్మించాలని దక్షిణ మధ్య రైల్వే భావిస్తోంది. లయోలా కాలేజీ, ఆనంద్‌బాగ్, మౌలాలీ వద్ద మూడు కొత్త ఎంఎంటీఎస్ స్టేషన్లను నిర్మించాలని దక్షిణ మధ్య రైల్వే దీనికి సంబంధించిన

మిగతా 2లో..

## తమిళనాట కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు కసరత్తు

**7న ప్రమాణం చేస్తామని ప్రకటించిన టివికె**

- గవర్నర్‌కు లేఖ రాసిన టివికె చీఫ్ విజయ్
- శాసనసభా పక్ష నేతగా విజయ్ ఎన్నిక
- పొత్తు కోసం ఎవరినీ అడుక్కోబోమని స్పష్టీకరణ



చెన్నై,మే5(ప్రజాజ్యోతి): తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ఏకైక పెద్ద పార్టీగా నిలిచిన తమిళగ వెట్రి కళగం పార్టీ ప్రభుత్వ ఏర్పాటుకు సన్నాహకాలు చేస్తోంది. పార్టీ అధినేత విజయ్ శాసనసభాపక్ష నేతగా ఎన్నిక కావడంతో ఈనెల 7న కొత్త ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయనున్నట్టు పార్టీ వర్గాలు తెలిపాయి. చెన్నైలోని జవహర్‌లాల్ నెహ్రూ ఇండోర్ స్టేడియంలో ప్రమాణస్వీకర కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నాయి. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో టీవీకే అనూహ్యంగా 108 స్థానాల్లో విజయం సాధించినప్పటికీ ప్రభుత్వం ఏర్పాటు అవసరమైన మ్యాజిక్ ఫిగర్

మిగతా 12లో..

## ప్రముఖ నిర్మాత ఆర్‌బీ చౌదరి దుర్మరణం

**రాజస్థాన్‌లో రోడ్డు ప్రమాదంలో మృతి**

హైదరాబాద్,మే5(ప్రజాజ్యోతి): చిత్ర పరిశ్రమలో విషాదం నెలకొంది. ప్రముఖ నిర్మాత ఆర్‌బీ చౌదరి (76) దుర్మరణం చెందారు. రాజస్థాన్‌లోని

మిగతా 2లో..

## మక్కల కొనుగోళ్లలో కావాలనే జాప్యం

- రైతులను మోసం చేస్తున్న ప్రభుత్వం
- నేటిలోగా సమాధానం రాకపోతే ఆందోళన
- ప్రభుత్వాన్ని హెచ్చరించిన కేటీఆర్



జనగామ,మే5(ప్రజాజ్యోతి): రాష్ట్రంలో సుమారు 14 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న పండించారని, అయితే ఆ మేరకు కొనుగోలు ప్రణాళికలు రూపొందించలేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. ప్రభుత్వం కేవలం 10 లక్షల టన్నుల పంటను మాత్రమే కొనుగోలు చేయాలని భావిస్తోందని, మిగతా పంటను నిర్లక్ష్యం చేస్తున్నదని విమర్శించారు. పంటను కొనుగోలు చేయకుండా ఆలస్యం చేయడం వల్ల వర్షాల కారణంగా పంట దెబ్బతింటుందని, దీంతో రైతులు నష్టపోతున్నారని అన్నారు. కేటీఆర్ వరంగల్ జిల్లా పర్యటనలో

మిగతా 2లో..

## నేడు ఢిల్లీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**మెట్రో ఫేజ్ -2 విస్తరణపై కేంద్రంతో చర్చ**

**కేబినెట్ విస్తరణపై అధిష్ఠానంతో మంతనాలు!?**



హైదరాబాద్,మే5(ప్రజాజ్యోతి): తెలంగాణ రాజకీయాల్లో మరోసారి మంత్రివర్గ విస్తరణ ఊహాగానాలు మొదలయ్యాయి. బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ వెళున్నారనే ప్రచారంతో కాంగ్రెస్ సీనియర్ నేతలంతా హై అలర్ట్ అయ్యారు. నౌ అర్ నెవర్ అన్నట్టు కీలక పదవులు సొంతం చేసుకునేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టారు. ముఖ్యమంత్రి పర్యటన మాత్రం మంత్రివర్గ విస్తరణతోపాటు కేంద్రం వద్ద చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న అంశాలపై చర్చించనున్నారు. పనిలో పనిగా పార్టీలో ప్రక్షాళనకు శ్రీకారం చుట్టబోతున్నారని టాక్ నడుస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం ఉదయం ఢిల్లీకి బయల్దేరి వెళ్లనున్నారు. ఈ పర్యటనలో ప్రధాన అజెండా హైదరాబాద్ మెట్రో ఫేజ్-2కు సంబంధించిన అనుమతులు, నిధుల సమీకరణ. నగర

మిగతా 12లో..

## ఏరోస్పేస్ దిగ్గజాలకు తెలంగాణ వ్యూహాత్మక భాగస్వామి

- డ్రోన్ టెక్నాలజీ, శాటిలైట్ కమ్యూనికేషన్స్‌లోనూ గ్లోబల్ లీడర్
- ఎకోసిస్టమ్, ఇన్నోవేషన్, ఆర్‌అండ్ డీ, ఇండస్ట్రీ రెడీ వర్క్ ఫోర్స్ పైదృష్టి
- 'ఐటీపీ ఏరో - ఇండియా' ప్లాంట్ కు మంత్రి శ్రీధర్ బాబు భూమిపూజ



హైదరాబాద్,మే5(ప్రజాజ్యోతి): అంతర్జాతీయ ఏరోస్పేస్ దిగ్గజాలకు తెలంగాణను ఒక వ్యూహాత్మక భాగస్వామిగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. రాష్ట్రాన్ని కేవలం విడిభాగాల తయారీకే పరిమితం

మిగతా 12లో..

# సంపాదకీయం

## ప్రజల ఆకాంక్షలను బిజెపి గౌరవించాలి !

దేశంలో అత్యధిక రాష్ట్రాలు ఇప్పుడు బిజెపి ఖాతాలో పడ్డాయి. మోడీ నామజపంతో పొంగిపోకుండా ప్రజలకు మార్పును చూపాలి. క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేకానేక సమస్యలకు పరిష్కారం దక్కాలి. విద్య,వైద్యం,ఉపాధి రంగాలకు పెద్దపీట వేయాలి. బిజెపి రావడం వల్లనే ఈ సమస్యలు పరిష్కారం అయ్యాయని ప్రజలు చర్చించాలి. అప్పుడే మార్పు సాధ్యం అవుతుంది. ఇకపోతే మిగతా రాష్ట్రాల్లో ఎలా ఉన్నా..బెంగాల్లో సరిహద్దులకు కంచె వేస్తామన్న బిజెపి హామీ నెరవేర్చాలి. ఇందుకు తక్షణం నడుం బిగించాలి. అలాగే చొరబాటుదారులను గుర్తించి నిర్దాక్షిణ్యంగా ఏరి పారేయాలి. ఎందుకంటే చొరబాటుదారులు స్థానిక ప్రజలను మించి, పెత్తనం సాగిస్తున్నారు. ఊరూరా జల్లెడ పట్టి వారిని గుర్తించాలి. రోహింగ్యాల విషయంలో ఎలాంటి క్షమాగుణం అవసరం లేదు. భారతదేశం ధర్మసత్రం కాదన్న కేంద్ర హోం మంత్రి అమిత్ షా వెంటనే ఇందుకు కార్యాచరణ సిద్దం చేయాలి. బెంగాల్‌తో పాటు అసోం, ఈశాన్య రాష్ట్రాలను జల్లెడపడితే తప్ప స్థానికంగా గొడవులు సద్దుమణగవు. ఒక్కొక్కర్ని గుర్తించి, వారి ఆధార్, రేషన్ కార్డులు, డ్రైవింగ్ లైసెన్సులు వంటివన్నీ లాగేసుకుని సరిహద్దు దాటించాలి. అలాగే సరిహద్దు కంచెపైనా నిర్ణయం తీసుకోవాలి. ఇవే సమస్యలపై బిజెపి పోరాడింది కనుక ప్రభుత్వం ఏర్పాటు కాగానే ప్రథమ కర్తవ్యం ఇదే కావాలి. యావద్భారతంలో ఆసక్తి రేకెత్తించిన ఐదు అసెంబ్లీల ఎన్నికల ఫలితాలను విశ్లేషిస్తే ప్రజలు మార్పును కోరుకున్నారు. బెంగాల్లో మమతా బెనర్జీ 15 ఏళ్ల రాక్షస పాలనను ప్రజలు తమ ఓటుహక్కుతో తిరస్కరించారు. ఇకపోతే తమిళనాటు విజయ్ గెలవడం ఓ సంచలనమే. ఆయన హామీలు గుప్పించారు. తెలుగు రాష్ట్రాల్లో లాగా బంగారం, మహిళలకు నెలనెలా పెన్షన్ లాంటి చెల్లింపులు తదితర హామీలు గుప్పించారు. ద్రవిడ పార్టీల ఆధిక్యాన్ని సవాలు చేస్తూ.. తమిళనాట సినీ హీరో విజయ్ అరంగేట్రంలోనే అదరగొట్టడంలో హామీల బుట్ట కూడా ఉంది. సినీ ఛరిష్మాకు తోడు, హామీలు కూడా కలసి వచ్చాయి. కనుక గత పాలకుల వైఫల్యాలను ముందు పెట్టుకుని విజయ్ నడుచుకుంటేనే నిలదొక్కుకోగలరు. కేరళలో యూడీఎఫ్ మళ్లీ పీఠమెక్కడంతో.. కామ్రేడ్లకు ఇక దేశంలో ఎక్కడా స్థానం లేకుండా పోయింది. మళ్లీ అధికారంలోకి వచ్చేందుకు బెంగాల్, త్రిపుర, కేరళలో అవకాశాలు లేనట్లుగానే భావించారు. ఇది వారి స్వయంకృతమనే చెప్పలి. నేలవిడిచి సాము చేయడం కమ్యూనిస్టులకు అలవాటు. కేరళలో కూడా అదే జరిగింది. పదేళ్ల పినరయ్ విజయన్ అధికారంలో కేరళలో గణనీయమైన మార్పులు గోచరించ లేదు. అస్సాంలో కమలం ముచ్చటగా మూడోసారి జయభేరి మోగించారు. పుదుచ్చేరిలో మళ్లీ సామాన్యుడికే పీఠం దక్కింది. అస్సాం, పుదుచ్చేరి తప్పిస్తే... అంతటా ఓటర్లు మార్పునే కోరుకున్నారు. భారత ప్రజాస్వామ్యంపై నమ్మకం కల్పించిన రోజిది. మన రాజ్యాంగం, రాజ్యాంగ సంస్థలు విజయం సాధించాయి. అని ప్రధాని మోడీ ప్రకటించుకున్నారు. ఒక్కో రాష్ట్రం బిజెపి ఖాతాలో పడుతున్న వేళ ప్రజలకు మేలైన పాలన దిశగా బిజెపి కృషి చేయాలి. లేకుంటే ఈ ఆనందం ఆవిరి కావడానికి కూడా సమయం పట్టదు. గంగోత్రి నుంచి గంగాసాగర్ వరకు కమలం వికసించిందన్న ప్రధాని మోదీ, ప్రజల ఆకాంక్షలను కూడా పట్టించుకోవాలి. దేశంలో అనేకానేక సమస్యలు ఉన్నాయి. వాటిపై కమలనాథులు దృష్టి సారించాలి. ఇద్దరు ముఖ్యమంత్రులు స్టాలిన్, మమతా బెనర్జీ తాము పోటీ చేసిన స్థానాల్లో ఘోర పరాజయం పాలయ్యారు. ఆయా రాష్ట్రాల్లో పలువురు మంత్రులు మట్టికరిచారు. భవానీపుర్‌లో పోటీ చేసిన ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తన ప్రత్యర్థి, ప్రతిపక్ష భాజపా నేత సువేందు అధికారి చేతిలో ఘోర పరాజయం పాలయ్యారు. ఆమెతోపాటు దాదాపు 20 మంది మంత్రులు ఓడిపోయారు. సువేందు అధికారి రెండు చోట్లా విజయం సాధించారు. ఎన్నికల ఫలితాలు వెలువడుతున్న సమయంలో మమతా బెనర్జీ తీవ్ర అసహనానికి గురయ్యారు. చివరి వరకూ వేచి ఉండాలని, విజయం తమదేనని మధ్యాహ్నం సమయంలో వీడియో సందేశంలో పేర్కొన్నారు. ఎన్నికల సంఘం, భాజపాపై తీవ్ర విమర్శలు చేశారు. అయితే సాయంత్రానికి తృణమూల్ పరాజయం పరిపూర్ణమైంది. రాజకీయాల్లో కక్షలు కార్పణ్యాలు తగవు. ప్రజలను ప్రజలుగా చూడలేని వారు అధికారానికి అనర్హులు. బెంగాల్లో ప్రజలకు గత పదిహేనేళ్లుగా స్వేచ్ఛ లేకుండా పోయింది. బెంగాల్ విజయంతో భాజపా స్వతంత్రంగా పాలించే రాష్ట్రాల సంఖ్య 15కు చేరనున్నాయి. అదనంగా బిహార్‌లో జేడీయూ, ఆంధ్రప్రదేశ్‌లో తెదేపా, నాగాలాండ్‌లో నాగా పీపుల్స్ ఫ్రంట్, మేఘాలయ లో నేషనల్ పీపుల్స్ పార్టీ తదితరాలతో కలిపి భాజపా అధికారంలో ఉన్న రాష్ట్రాల సంఖ్య 21కి చేరుతోంది. దాదాపు 75శాతం రాష్ట్రాలు బిజెపి గుప్పిట ఉన్నట్లే. కనుక పాలనలో మార్పు కనిపించాలి. ప్రజలకు బిజెపి పట్ల అనురాగం పెరగాలి. ఇజెపికి ఓటేసినందుకు ప్రజలు ఆనందపడాలి. అందుకు అనుగుణంగా పాలనా పరమైన మార్పులు రావాలి. రాజకీయ పందురాలకు, ఉచిత పథకాలకు దూరంగా ఉండాలి. పన్నుల రూపంలో వచ్చే డబ్బులను అభివృద్ధికే వినియోగించాలి. అప్పుడే బిజెపిని మరోమారు ప్రజలు నమ్ముతారు. అందుకు కఠినమైన నిర్ణయాలకు కూడా వెనకాడరాదు.

## 51 కులాల పేర్ల మార్పు

మొదటిపేజీ తరువాయి..

డీఎన్‌టీ జారీ చేసేందుకు అంగీకరించింది. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సీడ్ పథకానికి అవసరమైన అర్హులను ఎంపిక చేసుకోవడానికి డీఎన్‌డీగా నోటిఫై చేసి ధ్రువపత్రాలు జారీ చేయాలని డీఎన్‌టీ బోర్డు ఇప్పటికే సూచించింది. దీనిపై 51 కులాలను సంచార జాతులుగా గుర్తిస్తూ బీసీ కమిషన్ సమగ్ర అధ్యయనం చేసి ప్రభుత్వానికి సిఫార్సులు చేసింది. దీనిని ఆర్డీవోల ఆధ్వర్యంలో జారీ చేయాలని సూచించింది.బీసీ కమిషన్ రాష్ట్రవ్యాప్తంగా బహిరంగ విచారణలు, కుల సంఘాలతో సమావేశాలు నిర్వహించి విస్తృతంగా చర్చించింది. జనవరి 2025లో 8 కులాల పేర్ల మార్పు, పర్యాయపదాలు చేర్చడంపై నోటిఫికేషన్ జారీ చేసి అభ్యంతరాలు కోరింది. వచ్చిన సూచనలు, అభ్యంతరాల ఆధారంగా తుది సిఫార్సులు సిద్ధం చేసి ప్రభుత్వానికి సమర్పించింది. కొన్ని కులాల పేర్లను మార్చాలంటూ కుల సంఘాలు చేస్తున్న విజ్ఞప్తిపై బీసీ కమిషన్ స్పందించింది. ఈ విషయంపై క్షేత్రస్థాయి పర్యటనలు నిర్వహించింది. చివరకు చేసిన సిఫార్సులను మంత్రి మండలి ఆమోదించింది. రాష్ట్రంలో కొన్ని కులాల పేర్లు పిలవడానికి చాలా ఇబ్బందికరంగా ఉన్నాయి. ఆయా కులాలను పిలిచినప్పుడు వారిని తిట్టినట్టుగా ఉంది. దీంతో ఆ కులస్థుల ఆత్మగౌరవాన్ని కాపాడేలా ప్రభుత్వం వాటి పేర్లను మార్చాలని నిర్ణయం తీసుకుంది. దీనివల్ల కొన్ని కులాల పేర్లను తొలగించి, నూతన పేర్లను పెట్టారు.ఏళ్లుగా కొన్ని కులాల పేర్లు సామాజికంగా చులకనగా, తిట్లుగా మారాయి. ఇది విద్య, ఉపాధి, వివాహాలు, సామాజిక గౌరవం వంటి అన్ని రంగాల్లో ప్రభావం చూపుతోందని సంఘాలు ఫిర్యాదు చేశాయి. పేర్లు మార్చడం ద్వారా ఆయా సమాజాలకు కొత్త గుర్తింపు, గౌరవం లభించి తర్వాతి తరాలపై ప్రతికూల ప్రభావం తగ్గుతుందని కమిషన్ అభిప్రాయపడింది. దీంతో కులాల పేర్లను మార్చడానికి సిద్ధమైంది. కులం పేరుతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి ఆ పేరును తొలగించారు.



# బెంగాల్లో నేను ఓడిపోలేదు..

మొదటిపేజీ తరువాయి..

తనను ఎవరూ ఒత్తిడి చేయలేరని స్పష్టం చేశారు. పశ్చిమబెంగాల్ ఎన్నికల ఫలితాల అనంతరం తొలిసారి మీడియా సమావేశంలో మంగళవారంనాడు మమతాబెనర్జీ మాట్లాడుతూ..ఇసి, బిజెపిలపై ఘాటు విమర్శలు చేశారు. బిజెపి కనుసన్నల్లో ఇసి పనిచేసిందన్నారు. అమిత్ షా, ప్రధాని మోడీలు కలసి కటు÷-రలు చేశారని మండిపట్టారు. 'ఈ ఎన్నికల్లో విలన్‌గా ప్రధాన ఎన్నికల కమిషనర్ వ్యవహరించారు. బెంగాల్‌లో ఈవీఎంలను లూటీ చేశారు' అని మమత ఆరోపించారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లు పోలింగ్ ముగిసిన తర్వాత కూడా 80 నుంచి 90 శాతం కంటే ఎక్కువ బ్యాటరీని కలిగి ఉండటం ఏమిటని ప్రశ్నించారు. పోలింగ్‌కు రెండ్రోజుల ముందే అధికారులు తమ పార్టీపై దాడులు, కార్యకర్తల అరెస్టులు చేశారని అన్నారు. భవనీపూర్‌లో ఉద్దేశపూర్వకంగానే ఒక ప్లాన్ ప్రకారం తనను ఓడించారని, ఎన్నికల కమిషన్‌ను దుర్వినియోగపరిచి బీజేపీ విజయం సాధించిందని, తన జీవితంలో ఎప్పుడూ ఇలాంటి ఎన్నికలు చూడలేదని అన్నారు. కౌంటింగ్ సెంటర్లలో టీఎంసీ కార్యకర్తలను కొట్టారని, తనను 'సీఆర్‌పీఎఫ్ గూండాలు' పొత్తికడుపులో తన్ని కౌంటింగ్ సెంటర్ నుంచి గెంటేశారని తీవ్రారోపణలు చేశారు. ఎస్ఐఆర్ నుంచి 90 లక్షల ఓట్లను తొలగించారనీ, కోర్టుకు వెళ్లడంతో 32 లక్షల ఓట్లు చేర్చారని, టీఎంసీని ఓడించేందుకు అన్నిరకాలుగా ఎత్తుగడలు పన్ని 100 సీట్ల వరకూ బీజేపీ లూటీ చేసిందని విమర్శించారు.

ఈ మొత్తం ఉదంతంలో 'ఇండి' కూటమి తన వైపే ఉందని తెలిపారు. ఎన్నికల ఫలితాల అనంతరం సోనియాగాంధీ, రాహుల్ గాంధీ తనతో మాట్లాడారని, అఖిలేష్ యాదవ్, తేజస్వి యాదవ్, హేమంత్ సోరెన్ తదితరులు ఫోను చేసి సపోర్ట్‌గా నిలిచారని చెప్పారు. 'ఇండి' కూటమిలోనే తాను కొనసాగుతానని కూడా స్పష్టం చేశారు. కౌంటింగ్ సెంటర్‌లో తనపై దాడి జరిగినట్లు మమతా బెనర్జీ పేర్కొన్నారు. టీఎంసీ ఎంపీ కళ్యాణ్ బెనర్జీతో ఫోన్‌కాల్‌లో ఆమె ఈ ఆరోపణలు చేశారు. మమతా బెనర్జీ మాట్లాడిన ఫోన్ కాల్ ఆడియోను ఎంపీ కళ్యాణ్ బెనర్జీ తన ఫేస్‌బుక్ పేజీలో పోస్టు చేశారు. కౌంటింగ్ వద్ద ప్రవర్తన సరిగా లేదని, తుది రౌండ్ల సమయంలో అక్రమాలు జరిగినట్లు మమతా బెనర్జీ తన ఫోన్ కాల్‌లో పేర్కొన్నారు. భబానీపూర్‌లో తుది రౌండ్ల కౌంటింగ్ మా ప్రాంతానివని, ఆ సమయంలో కొందరు గుండాలు కౌంటింగ్ సెంటర్‌లోకి ప్రవేశించారని, నన్ను కొట్టారని, సీఆర్పీఎఫ్ సహాయంతో మా ఏజెంట్లను తోసేశారని మమతా బెనర్జీ ఆ ఫోన్‌కాల్‌లో ఆరోపించారు. కీలక సమయంలో కౌంటింగ్ హాల్‌లోకి తనను ఎంట్రీ కానివ్వ లేదన్నారు. భబానీపూర్‌లో కౌంటింగ్ ప్రక్రియ థ్రిల్లింగ్‌గా సాగింది. 20 రౌండ్ల కౌంటింగ్‌లో కొన్ని సమయాల్లో అటూ ఇటూ వెళ్లింది. ఆరంభంలో మమతా బెనర్జీ రెండు వేల ఓట్ల మెజారిటీతో ఉన్నారు. ఏడో రౌండ్ సమయానికి ఆమె 17 వేల ఓట్లు ఆధిక్యంలోకి వెళ్లారు. ఇక ఆ సమయంలో టీఎంసీ మద్దతుదారులు దాదాపు సంబరాలు చేసుకున్నారు. ఇక తర్వాత ఫలితాల్లో మార్పు మొదలైంది. 14వ రౌండ్ ముగిసే వరకు మమతా బెనర్జీ ఆధిక్యం నాలుగు వేలకు పడిపోయింది. కొన్ని రౌండ్ల తేడాలోనే నాటకీయంగా బీజేపీ అభ్యర్థి సువేందు అధికారి ఆధిక్యంలోకి వెళ్లారు. ఆ తర్వాత ఆయన 15,105 ఓట్ల తేడాతో విజయాన్ని నమోదు చేశారు. దీంతో దీదీకి షాక్ ఇచ్చాడు సువేంధు. 16వ రౌండ్ వరకు తానే లీడింగ్‌లో ఉన్నట్లు మమతా బెనర్జీ పేర్కొన్నారు. కానీ తమ పార్టీకి చెందిన కౌంటింగ్ ఏజెంట్లను తొలగించిన తర్వాత మార్పు మొదలైనట్లు ఆమె ఆరోపించారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్లను సరైన సీలింగ్ లేకుండానే స్ట్రాంగ్‌రూమ్ లకు తరలించారని, తుది రౌండ్ల కౌంటింగ్ సమయంలో కౌంటింగ్ హాల్‌లో టీఎంసీ ప్రతినిధులు లేరని ఆమె పేర్కొన్నారు. చిత్రహింసకు గురిచేసినట్లు మమతా బెనర్జీ ఆరోపించారు. కేంద్రం, బీజేపీ ఆదేశాల ప్రకారమే ఎన్నికల సంఘం, సీఆర్పీఎఫ్, స్థానిక ఎన్నికల అధికారులు వ్యవహరించినట్లు మమతా బెనర్జీ విమర్శించారు. ఓటర్ రోల్స్‌లోనూ అక్రమాలు జరిగినట్లు ఆరోపించారు. బలవంతంగా ఓట్లను చోరీ చేశారన్నారు. అన్ని ఆధారాలను డాక్యుమెంట్ చేశామని, వాటిని కోర్టులో సమర్పించనున్నట్లు తెలిపారు.ఇది బీజేపీ విజయం కాదు, అనైతిక గేమ్ అన్నారు. పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో తృణమూల్ కాంగ్రెస్ ఘోర పరాజయాన్ని చవిచూసింది. తాజాగా ఎన్నికల్లో ఆ పార్టీకి కేవలం 81 సీట్లు మాత్రమే వచ్చాయని తేలింది. బీజేపీ 206 స్థానాల్లో విజయ కేతనం ఎగురవేసింది. అయితే భవానీపూర్ నియోజకవర్గం నుంచి పోటీ చేసిన సీఎం మమతా బెనర్జీ అనూహ్య రీతిలో ఓటమి పాలయ్యారు.ఈ నేపథ్యంలో ఆమె తీవ్ర ఆరోపణలు చేశారు. ప్రజా తీర్పును చోరీ చేశారని ఆమె అన్నారు. అనైతిక రీతిలో తనను ఓడించినట్లు ఆమె చెప్పారు.

## బెంగాల్, అసోంలలో ఓట్ చోరీ

మొదటిపేజీ తరువాయి..

తృణమూల్ కాంగ్రెస్(టీఎంసీ) ఓటమి చెందడంతో కొందరు కాంగ్రెస్ నేతలు సంబరాలు చేసుకోవడంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బెంగాల్, అస్సాం రాష్ట్రాల్లో జనాదేశాన్ని బీజేపీ చోరీచేసిందని ఆరోపించారు. ఇది కేవలం ఓ పార్టీ ఓటమి కాదని, దేశ ప్రజాస్వామ్య వ్యవస్థను కూనీ చేసే ప్రమాదకర పరిణామం అని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. సంకుచిత రాజకీయ ప్రయోజనా లను పక్కనపెట్టి.. దేశ ప్రజాస్వామ్య పరిరక్షణపై అన్ని పార్టీలు దృష్టి సారించాలని ఈ సందర్భంగా రాహుల్ పిలుపునిచ్చారు. 'ఇది ఒక పార్టీకి సంబంధించిన విషయం కాదు. దేశ అస్తిత్వానికి సంబంధించిన సమస్య' అని ఆయన పేర్కొన్నారు. విపక్ష పార్టీల మధ్య అనైక్యత పెరుగుతున్న నేపథ్యంలో.. అది బీజేపీకి వరంగా మారుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. బెంగాల్, అస్సాం రాష్ట్రాల్లో చోటుచేసుకున్న పరిణామాలు దేశ ప్రజాస్వామ్య వినాశనానికి సంకేతాలుగా పరిగణించాల్సిన అవసరం ఉందని రాహుల్ హెచ్చరించారు. విపక్షాలు పరస్పర విభేదాలను తగ్గించి, ప్రజాస్వామ్య రక్షణ కోసం ఒకే వేదికపైకి రావాలని సూచించారు. దేశ భవిష్యత్తు దృష్ట్యా రాజకీయ పార్టీలన్నీ బాధ్యతతో వ్యవహరించాల్సిన సమయం ఆసన్నమైందని ఆయన అభిప్రాయపడ్డారు.

## చెరుకు రైతుల కోసం లక్ష కోట్లు కేటాయింపు

మొదటిపేజీ తరువాయి..

రంగంలో స్వయం సమృద్ధి సాధించేందుకు సెమీకండక్టర్ యూనిట్ల ఏర్పాటుకు ప్రోత్సాహకాలు ప్రకటించింది. క్రిస్టల్ మ్యాట్రిక్స్ లిమిటెడ్.. సెమీకండక్టర్ యూనిట్ ఏర్పాటు కోసం ఈ సంస్థకు రూ. 3,068 కోట్లు కేటాయించారు. సుచి సెమికాన్ ప్రైవేట్ లిమిటెడ్.. మరో యూనిట్ కోసం రూ. 868 కోట్లు మంజూరు చేశారు. రైల్వే నెట్‌వర్క్‌ను బలోపేతం చేసేందుకు మూడు కీలక మార్గాల్లో 3వ, 4వ లైన్ల నిర్మాణానికి ఆమోదం తెలిపారు. నగద - మథుర రైల్వే లైన్ నిర్మాణానికి రూ. 16,403 కోట్లు, గుంతకల్ - వాడి లైన్ నిర్మాణానికి రూ. 4,758 కోట్లు కేటాయించారు. ఇది తెలుగు రాష్ట్రాల ప్రయాణికులకు ఎంతో మేలు చేకూరుస్తుంది. బుర్వాల్ - సీతాపూర్ రైల్వే లైన్‌కు రూ. 2,276 కోట్లు కేటాయించారు. వీటితోపాటు మరికొన్ని ఇతర కీలక నిర్ణయాలను కేంద్ర క్యాబినెట్ తీసుకుంది. ఎమర్జెన్సీ క్రెడిట్ లైన్ గ్యారంటీ స్కీమ్ కోసం రూ. 18,100 కోట్లు కేటాయిస్తూ నిర్ణయం తీసుకున్నారు. షిప్పింగ్ రంగం.. వడినర్‌లో ఓడల మరమ్మత్తుల సౌకర్యాల అభివృద్ధికి రూ. 1,570 కోట్లు కేటాయించారు. సుప్రీంకోర్టు బలోపేతం.. అత్యున్నత న్యాయస్థానం పనితీరును మరింత మెరుగుపరచడానికి, మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించి ఒక కీలక విధాన నిర్ణయాన్ని క్యాబినెట్ ఆమోదించింది. దీంతోపాటు, సుప్రీంకోర్టులో మరో నలుగురు న్యాయమూర్తులను పెంచడానికి కూడా కేంద్రం ఆమోదం తెలిపింది. దీంతో దేశ అత్యున్నత న్యాయస్థానంలో జడ్జిల సంఖ్య 33 నుంచి 37కు చేరుతుంది. ఈ భారీ కేటాయింపులు దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడమే కాకుండా, భారీగా ఉద్యోగ అవకాశాలను కల్పిస్తాయని కేంద్రం ఆశాభావం వ్యక్తం చేసింది.

## మక్కల కొనుగోళ్లలో కావాలనే జాప్యం

మొదటిపేజీ తరువాయి..

భాగంగా జనగామ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ శ్రేణులు ఆయనకు ఘన



స్వాగతం పలికాయి. అనంతరం జనగామ మండలంలోని యశ్వంతపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కేటీఆర్ సందర్శించారు. అక్కడ రైతులతో నేరుగా మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలులో తీవ్ర జాప్యం జరుగుతోందని రైతులు కేటీఆర్ దృష్టికి తీసుకువచ్చారు. 15 నుంచి 20 రోజులుగా ధాన్యం కొనుగోలు జరగకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై వెంటనే స్పందించిన కేటీఆర్, మార్క్‌ఫెడ్ ఎండీ శ్రీనివాస్ రెడ్డితో ఫోన్‌లో మాట్లాడి, మొక్కజొన్న కొనుగోళ్లను వేగవంతం చేయాలని కోరారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు.

ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన కేటీఆర్ రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. అలాగే మార్క్‌ఫెడ్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం రూ.22,000 కోట్ల అప్పులు తీసుకువచ్చిందని కేటీఆర్ ఆరోపించారు. సివిల్ సప్లై కార్పొరేషన్‌లో జరిగిన అక్రమాల కారణంగా అక్కడి నుంచి నిధులు రాకపోవడంతో, మార్క్‌ఫెడ్ నిధులను వాడుకుంటున్నారని చెప్పారు. తాను చెప్పిన లెక్కలు తప్పైతే ప్రభుత్వం రుజువు చేయాలని సవాల్ విసిరారు. రైతులను ఇలాగే ఇబ్బందులకు గురి చేస్తే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేపడతామని కేటీఆర్ హెచ్చరించారు. సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని, రేపటి వరకు గడువు ఇస్తున్నామని తెలిపారు. లేకపోతే రైతుల తరపున పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని స్పష్టం చేశారు.

## 3 కొత్త ఎంఎంటీఎస్ స్టేషన్లు

మొదటిపేజీ తరువాయి..

సమగ్ర నివేదికను రైల్వే బోర్డు ఆమోదం కోసం పంపింది. త్వరలోనే గ్రీన్ సిగ్నల్ వచ్చే అవకాశం ఉంది. ఈ స్టేషన్ల నిర్మాణం పూర్తయితే కనుక సిటీలో ఈ ప్రాంతాల నుంచి వెళ్లే వారికి ట్రాఫిక్ కష్టాల నుంచి భారీ ఊరట కలగనుంది. సిటీ సబర్బన్ ప్రాంతాల్లో ప్రతి 2 కిలోమీటర్లకు ఒక ఎంఎంటీఎస్ స్టేషన్ ఉండాలి. కానీ ప్రస్తుతం చర్లపల్లి నుండి నేరేడ్‌మెట్ వరకు ఒక్క స్టేషన్ కూడా లేదు. దీనివల్ల మల్కాజిగిరి చుట్టుపక్కల ప్రజలు చర్లపల్లి లేదా నిజామాబాద్ వైపు వెళ్లే రైళ్లు ఎక్కాలంటే చాలా దూరం వెళ్లాల్సి వస్తోంది. ఆనంద్‌బాగ్‌లో కొత్త స్టేషన్ అందుబాటులోకి వస్తే ఈ ప్రాంత వాసుల దశాబ్దాల కల నెరవేరుతుంది.

## బెంగాల్, అసోంలకు బిజెపి పరిశీలకుల నియామకం

మొదటిపేజీ తరువాయి..

బెంగాల్ సీఎం ఎవరూ అనేదానిపై ఉత్కంఠ నెలకొంది. ఈ నేపథ్యంలో పశ్చిమ బెంగాల్‌లో ప్రభుత్వ ఏర్పాటుకు సంబంధించి కేంద్ర పరిశీలకుడిగా కేంద్ర హోంమంత్రి అమిత్ షాను బీజేపీ అధిష్టానం నియమించింది . అలాగే, ఒడిశా సీఎం మోహన్ చరణ్ మాఝిని సహ పరిశీలకుడిగా నియమించింది. అమిత్ షా, మోహన్ చరణ్ ఆధ్వర్యంలో బెంగాల్‌లో బీజేపీ ఎమ్మెల్యేలు, అగ్రనేతలు సమావేశమవుతారు. బెంగాల్ బీజేపీ లెజిస్లేటివ్ నేతను ఎన్నుకుంటారు. ముఖ్యమంత్రి అభ్యర్థిని ఎన్నుకోవడం, కొత్త ప్రభుత్వ ఏర్పాటును షా, మోహన్ పర్యవేక్షిస్తారు. బెంగాల్‌లో ఈ నెల 9న కొత్త ప్రభుత్వం ఏర్పాటు కానుంది. పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ 207 సీట్లు గెలుచుకుంది. మరోవైపు అసోంకు సంబంధించి ప్రభుత్వ ఏర్పాటుకోసం కేంద్ర పరిశీలకుడిగా కేంద్ర మంత్రి, బీజేపీ మాజీ జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డాను బీజేపీ నియమించింది. నడ్డాతోపాటు సహపరిశీలకుడిగా హరియాణా సీఎం నయాబ్ సింగ్ సైని వ్యవహరిస్తారు. వీరు ఇద్దరూ అసోంలో బీజేపీ కూటమి ప్రభుత్వ ఏర్పాటు, లెజిస్లేటివ్ పార్టీ లీడర్ ఎన్నికను పర్యవేక్షిస్తారు. అసోంలో బీజేపీ కూటమి 82 సీట్లు గెలుచుకుంది. పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ తొలిసారి అధికారం చేపట్టబోతుంది. దీంతో ముఖ్యమంత్రి అభ్యర్థి విషయంలో ఆసక్తి నెలకొంది. బీజేపీ అధిష్టానం ఎవరిని నియమిస్తుందో చూడాలి. ప్రస్తుతానికి సువేందు అధికారి పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. అసోంలో ఇప్పటికే బీజేపీ నుంచి సీఎంగా ఉన్న హిమంత బిశ్వ శర్మ అదే పదవిలో కొనసాగుతారు.

## ఇంటర్ అడ్మిషన్ల సర్క్యులర్ నిలిపివేత

మొదటిపేజీ తరువాయి..

2026-27 విద్య సంవత్సరానికి సంబంధించిన సర్క్యులర్‌ను తాత్కాలికంగా నిలిపివేసింది. ఈ మేరకు మంగళవారం టీజీబీఐఈ ఆదేశాలు జారీ చేసింది. ప్రతిపాదిత సంస్కరణల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించింది. త్వరలో కొత్త మార్గదర్శకాలు విడుదల చేస్తామని ఇంటర్ బోర్డు ప్రకటించింది. అన్ని జూనియర్ కాలేజీలకు ఈ ఆదేశాలు జారీ చేసినట్లు వివరించింది. మే 4వ తేదీన ఈ విద్య సంవత్సరానికి సంబంధించిన సర్క్యులర్‌ను టీజీబీఐఈ జారీ చేసిన సంగతి తెలిసిందే.

## ప్రముఖ నిర్మాత ఆర్‌బీ చౌదరి దుర్మరణం

మొదటిపేజీ తరువాయి..

ఉదయ్‌పుర్‌లో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆయన ప్రాణాలు కోల్పోయారు. సూపర్ గుడ్ ఫిలిమ్స్ బ్యానర్‌పై తమిళ, తెలుగు, మలయాళంలో ఎన్నో విజయవంతమైన చిత్రాలను ఆయన నిర్మించారు. పలు సినిమాలను డిస్ట్రిబ్యూట్ చేశారు. 'రంగం' ఫేమ్ హీరో జీవా.. ఆర్‌బీ చౌదరి తనయుడే. మరో తనయుడు రమేశ్ 'విద్యార్థి' చిత్రంలో హీరోగా నటించారు. వీరితోపాటు మరో ఇద్దరు కుమారులున్నారు. రాజస్థానీ అయిన ఆర్‌బీ చౌదరి 1950లో మద్రాసులో జన్మించారు. పూర్తి పేరు రతన్‌లాల్ భగత్‌రామ్ చౌదరి. సినిమాల్లోకి రాకముందు స్టీల్, జ్యువెల్లరీ తదితర వ్యాపారాలు నిర్వహించారు. ఆయన నిర్మించిన తొలి సినిమా 'ఆదిపాపమ్' (మలయాళం). 1988లో విడుదలైంది. 1990లో 'పుదు వసంతం'తో కోలీవుడ్‌లోకి అడుగుపెట్టారు. 'నవ వసంతం' పేరుతో తెలుగులో రీమేక్ చేశారు. 'సుస్వాగతం'తో ఘన విజయాన్ని అందుకున్నారు. అది మొదలు 'సూర్యవంశం', 'రాజా', 'శీను', 'నువ్వు వస్తావని', 'నిన్నే ప్రేమిస్తా', 'ప్రియమైన నీకు', 'శివరామరాజు', 'గోరింటాకు', 'సంక్రాంతి'.. ఇలా కుటుంబమంతా కలిసి చూడదగ్గ చిత్రాలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచారు. 'శుభాకాంక్షలు'లాంటి హిట్ సినిమాలకు సమర్పకుడిగానూ వ్యవహరించారు. టాలీవుడ్‌లో రీమేక్ సినిమాలతోనే ఆర్‌బీ చౌదరి ఎక్కువగా విజయాలు అందుకున్నారు. దీనికి గల కారణాన్ని ఓ సందర్భంలో తెలిపారు. తనకు తమిళం బాగా వచ్చు కాబట్టి తొలుత కోలీవుడ్‌లో నిర్మిస్తానని, వాటిలో తెలుగు ప్రేక్షకులను మెప్పించే అంశాలుంటే తప్పక రీమేక్ చేస్తుంటానని చెప్పారు. సూపర్‌గుడ్ ప్రొడక్షన్స్, సూపర్‌గుడ్ కంబైన్స్, మెగా సూపర్ గుడ్‌ఫిల్మ్స్.. బ్యానర్ల పేర్లు మారినా ఆయన సినిమాల్లోని వినోదం మాత్రం తగ్గలేదు.


**శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానము**

మట్టపల్లి మహాక్షేత్రము, మఠంపల్లి మండలము, సూర్యాపేట జిల్లా

**టెండర్-కం-బహిరంగ వేలముల ప్రకటన**

లేఖ నెం. 29/యస్.యల్.ఎన్.యస్.డి/2024, తేది: 05-05-2026

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునగా ఏమనగా! సదరు దేవస్థానమునకు సంబంధించిన బహిరంగ వేలము ది: 11-05-2026, సోమవారము రోజున మ॥ 2-00 గం॥లకు దేవాలయ ప్రాంగణం నందు దేవాదాయ శాఖ అధికారుల సమక్షంలో నిర్వహించబడును.

| క్ర.సం. | వేలము వివరము | డిపాజిట్ డి.డి. | కాలపరిమితి |
|---|---|---|---|
| 1. | కిరాణం, జనరల్ & ఫ్యాన్సీ సామాగ్రి అమ్ముకొను హక్కు | 3,00,000/- | 12-05-2026 నుండి 11-05-2027 వరకు |

కావున పైన తెలిపిన టెండర్-కం-బహిరంగ వేలం నిర్వహించుటకు ఒక గంట ముందు ఆసక్తిగల వారు డిపాజిట్ చెల్లించి వేలం పాటలో పాల్గొనగలరని కోరనైనది. ఇతర వివరములకు మొబైల్ నెంబర్ 9849539594 సంప్రదించగలరు.

ఇట్లు

చెన్నూరు మట్టపల్లిరావు, అనువంశిక ధర్మకర్త, మొబైల్ నెం. 9490626253

బి.జ్యోతి, కార్యనిర్వహణాధికారి, మొబైల్ నెం. 7981570939

R.O. No. : 1984-PP/CL/ADVT/2026-27, Date: 05-05-2026

## కమల వికాసం నేరడిగొండలో సంబరాల సందడి





**నేరడిగొండ, మే 05 (ప్రజాజ్యోతి) :** ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల్లో భారతీయ జనతా పార్టీ మూడు రాష్ట్రాల్లో ప్రభంజనం సృష్టించి, ఘనవిజయం సాధించిన నేపథ్యంలో నేరడిగొండ మండల కేంద్రంలో సంబరాలు మిన్నంటాయి. మంగళవారం మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌక్ వద్ద పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున విజయోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ కార్యకర్తలు బాణాసంచా పేల్చి, మితాయిలు పంచుకుంటూ తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. "జై శ్రీరామ్.. నరేంద్ర మోదీ జిందాబాద్" అనే నినాదాలతో అంబేద్కర్ చౌక్ పరిసరాలు మారుమోగాయి. రాష్ట్రంలో కషాయ జెండా ఎగురవేస్తాం : కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు ఆకుల రాజశేఖర్ మాట్లాడుతూ.. "దేశవ్యాప్తంగా మోదీ నాయకత్వంపై ప్రజలకున్న నమ్మకం మరోసారి రుజువైంది. మూడు రాష్ట్రాల్లో బీజేపీ జెండా రెపరెపలాడింది. అరాచక పాలన అంతమై రామరాజ్యం సిద్ధించింది. ఇక మా తదుపరి లక్ష్యం తెలంగాణే! రాబోయే ఎన్నికల్లో తెలంగాణ గడ్డపై కషాయ జెండా ఎగురవేయడమే ధ్యేయంగా కార్యకర్తలు సమరోత్సాహంతో సిద్ధం కావాలి. ఈ విజయోత్సవంలో జిల్లా కార్యదర్శి గాదె శంకర్, మండల ఉపాధ్యక్షులు అడెపు రమేష్, గూడ రాజేందర్ రెడ్డి, రామగుండ్ల సురేష్, ప్రధాన కార్యదర్శి రజింత్, కార్యదర్శి జాదవ్ భీం రావ్ పాల్గొన్నారు. వీరితో పాటు మాజీ సర్పంచ్ కోట్నాక్ కోటేశ్వర్, పరుశురాం జాదవ్, మాజీ ఎంపీటీసీ ధురువ రాజు, టౌన్ అధ్యక్షులు బాక్రె శేఖర్, సీనియర్ నాయకులు శ్రీధర్ రెడ్డి, సిడాం సంతోష్, ప్రణిత్ మరియు అధిక సంఖ్యలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిఎంఆర్ డెలివరీ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**





**నిర్మల్ జిల్లా ప్రతినిధి, మే 5, (ప్రజాజ్యోతి) :** సిఎంఆర్ డెలివరీ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. కలెక్టర్ భవేశ్ మిశ్రా, మంగళవారం సిఎంఆర్ డెలివరీ ప్రక్రియ పై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మిల్లులకు కేటాయించిన సిఎంఆర్ లక్ష్యాలను పూర్తిచేయాలని అన్నారు. సిఎంఆర్‌కు సంబంధించిన వివరాలను మిల్లర్ల వారిగా సమీక్షించారు. సిఎంఆర్ డెలివరీలో వెనుకబడిన మిల్లర్లు, ప్రక్రియలో వేగం పెంచాలని ఆదేశించారు. అన్ని మిల్లులలో, మిల్లులకు సంబంధించిన అన్ని రకాల రికార్డులను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. రికార్డుల నిర్వహణకు సంబంధించి అధికారులు, మిల్లర్లకు అవగాహన కల్పించాలని వివరించారు. సీఎంఆర్ ప్రక్రియలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. రెవెన్యూ రికవరీ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని అన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, వరి ధాన్యపు సంచులు ఉంచడానికి తగిన గోదాములు ఇతరత్రా ప్రదేశాలు అన్వేషించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వరి ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే లారీల ద్వారా ధాన్యపు సంచులను తరలించాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లో ధాన్యపు సంచులు కొనుగోలు కేంద్రాల్లో నిల్వ ఉండకూడదన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, పౌరసరఫరాల అధికారి రాజేందర్, మేనేజర్ సుధాకర్, రైస్ మిల్లర్లు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాత ఆలయంలో మహాహారతి కార్యక్రమం



**మంచిర్యాలరూరల్, మే 05 (ప్రజాజ్యోతి) :** భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో మంగళవారం మంచిర్యాల పట్టణంలోని దుర్గామాత దేవాలయంలో మహా హారతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహిళా మోర్చా అధ్యక్షురాలు బైరి లక్ష్మి,ఆదేపు శ్రీలత నాయకత్వం వహించారు. ఈ నెల 10న రాష్ట్ర రాజధానిలో పర్యటనకు రానున్న దేశ ప్రధాని నరేంద్రమోడీ సభను విజయవంతం కావాలని అర్చకులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమిరిశెట్టి రాజకుమార్ మాట్లాడుతూ దేశ అభివృద్ధి కోసం ప్రధాని చేపడుతున్న కార్యక్రమాలను ప్రజలు ఆదరిస్తున్నారని, ఇటీవల జరిగిన ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి లభించిన విజయాలు ప్రజాభిమానాన్ని కొనియాడుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గర్మిళ్ళ జోన్ అధ్యక్షుడు అమిరిశెట్టి రాజ్ కుమార్, ఆదేపు రాజబాబు,మేరడికొండ శ్రీనివాస్,బింగి సత్యనారాయణ,తోట మల్లికార్జున్ ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## వాణిజ్య పంటలు పండించి అధిక లాభాలు పొందాలి

**రైతు వారోత్సవాల్లో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ వెల్లడి**







**ఖానాపూర్ మే 5 (ప్రజాజ్యోతి) :** రైతాంగం వాణిజ్య పంటలు పండించి అధిక లాభాలు పొందాలని స్థానిక శాసనసభ్యులు వెడమ బొజ్జు పటేల్ అన్నారు నిర్మల్ జిల్లా ఖానాపూర్ నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన రైతు వారోత్సవాలు సందర్భంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి రమణ ఎంపీడీవో రాథోడ్ రాధా ఆత్మ కమిటీ చైర్మన్ తోట సత్యం ఖానాపూర్ మండలం ఉద్యాన శాఖ అధికారిని స్పందన తో పాటు పలువురు రైతులు సర్పంచులు కౌన్సిలర్లు పాల్గొన్నారు ప్రజా ప్రభుత్వ నిర్వహిస్తున్న 99 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా ఈనెల 4నుండి జరుగుతున్న వారోత్సవాల్లో రెండవ రోజు స్థానిక జెకె ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎన్నో ఆర్థిక ఓడుదోడు గులను అధిగమించుకుంటూ రైతును రాజు చేయాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశయాల మేరకు వ్యవసాయ ఉద్యాన వన శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నేతృత్వంలో రైతుకు అనేక రకాల సబ్సిడీతో పరికరాలను ఎరువులను అందిస్తూ సాగుకు సహకరిస్తున్నామని అన్నారు కేవలం వరి పంటనే కాకుండా లాభాలు చేకూర్చే కమర్షియల్ ఆయిల్ ఫామ్ సాగు నిర్మల్ జిల్లాలో అధిక మొత్తంలో చేస్తూ రైతులు లాభాలు పొందడం సంతోషకరమని అయితే రైతులకు ఇంకా ఎలాంటి ఇబ్బందులు ఉన్న తమ దృష్టికి తీసుకు వచ్చినట్లయితే ఉద్యానవన శాఖ అయితేనేమి వ్యవసాయశాఖ అయితేనేమి రైతుకు కావలసిన సబ్సిడీని మరింత పెంచి పరికరాలను అందించేందుకు ప్రజా ప్రభుత్వం సిద్ధంగా ఉందని రైతులకు ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు వరి సాగు ఎకరా కు సరిపడే నీటిని ఆయిల్ ఫామ్ పంటలు నాలుగు ఎకరాల వరకు పండిస్తున్న విషయాన్ని రైతులు గమనించి ఆయిల్ ఫామ్ పంటలపై మక్కువ చూపి పంటతోపాటు రైతు లాభాల బాటలో నడవాలని ఆకాంక్షించారు తెలంగాణ రాష్ట్రంలో నిర్మల్ జిల్లాలో ఆయిల్ ఫామ్ అధిక పంట వేస్తున్న దరిమిలా తన సొంత యోజకవర్గం లోని ఖానాపూర్ పాత తాలూకా నాలుగు ఖానాపూర్ పెంబి దస్తురాబాద్ కడెం మండలాల్లోనే 1500 ఎకరాల ఆయిల్ ఫాం పంట సాగు చేయడం శుభసూచకమని ఇదేవిధంగా రైతు లాభాలపై దృష్టి సారించి ఆయిల్ ఫామ్ పంటలు సాగు చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎమ్మెల్యే బొజ్జపటేల్ రైతులను కోరారు ఎలాంటి సమస్యలు ఉన్న ఉద్యానవన శాఖ అధికారులకు సంప్రదించి తమ సమస్యలు తీర్చుకోవాలని అదేవిధంగా క్షేత్రస్థాయిలో గ్రామాల వారీగా మండలాల వారీగా నియోజకవర్గాల వారీగా అధికారులు రైతులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అధికారులను ఆదేశించారు ఆయిల్ ఫామ్ అధిక పంటలు సాగు చేస్తున్న రైతులను ఈ సందర్భంగా అధికారులతో పాటు ఎమ్మెల్యే సన్మానించారు కార్యక్రమంలో కౌన్సిలర్లు రాజుల సత్యం నిమ్మల రమేష్ మాజీ పిఏసిఎస్ చైర్మన్లు దొనికని భీమయ్య చిన్నయ్య శ్రీనివాస్ రెడ్డి గొర్రె గంగాధర్ మధిర సత్యనారాయణ ఇతరులు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ పంటలు వేస్తే అధిక లాభాలు





- **20 ఎకరాల్లో సాగు చేస్తున్న 4 లక్షల సంపాదించా**
- **రైతు కన్నె సత్తన్న వినతి**

**ఖానాపూర్ మే 5 (ప్రజా జ్యోతి) :** ఆయిల్ ఫామ్ పంటలు పండిస్తే అధిక లాభాలు పక్కాగా వస్తాయని రైతు కన్నె సత్తన్న ఖానాపూర్ లో జరిగిన రైతు వారోత్సవాల్లో భాగంగా ఉద్యానవన శాఖ నిర్వహించిన కార్యక్రమాల్లో పాల్గొన్న సందర్భంగా తన అనుభవాలను తోటి రైతులతో జిల్లా ఉద్యానవన శాఖ అధికారులు ఎమ్మెల్యే బొజ్జపటేల్ సమక్షంలో వెల్లడించారు.

వ్యాపార పరంగా ఖానాపూర్‌లో నివాసం ఉంటూనే తన సొంత గ్రామమైన కడెం మండలంలోని చిన్న బెల్లల్ గ్రామంలో 20 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ పంటను వేసి ఇప్పటికే 4 లక్షల మేరకు తక్కువ కాలంలో సంపాదించాలని వెల్లడిం చారు సమాజంలో అన్ని వర్గాలు ఉద్యోగ ఉపాధ్యాయ అధికార రాజకీయంగా బలపడుతుంటే రైతులు కూడా బలపడాల్సిన అవసరం ఉందని అందరు బాగుండాలి అందులో రైతు ఉండాలన్న ద్యేయంతో కష్టపడి పని చేస్తే తప్పక లాభాలు గడిస్తారని తెలియజేశారు మొదట ఉద్యాన వన శాఖ అధికారులు ఆయిల్ పంట వేయాలని తమకు పొద్దు మాపు లేకుండా వెంటపడితే విసుకున్న తను ఈ పంట మొదట రెండు ఎకరాల్లో వేసి 20 ఎకరాల మేరకు సాగు చేసుకున్నాను అంటే ఈ పంటఎంత లాభం ఉందని స్పష్టం చేశారు ఈ మేరకు తనను ప్రేరేపించిన ఉద్యానవన శాఖ అధికారులకు రుణపడి ఉన్నా నని దీన్ని గమనించి రైతులు కేవలం వరి పసుపు మొక్కజొన్న పంటలే కాకుండా ప్రస్తుతం ఫామ్‌లో ఉన్న ఆయిల్ ఫామ్ పంటలు పండించి అధిక లాభాలను పొందవచ్చని తెలిపారు ఎకరానికి 34 క్వింటాళ్ల ఆయిల్ ఫామ్ గెలలు సాగవుతాయని ఈ పంటతో నెలకు రెండు లక్షల మేరకు సంపాదించవచ్చు అని దీన్ని ప్రతి రైతు గమనించి కష్టపడి ఈ పంటపై శ్రద్ధ చూపి లాభాలు పొందాలని కోరారు.

పంట వేసేటప్పుడు రైతులు విద్యుత్తు వైర్లు తాకకుండా శ్రద్ధ వహించాలని అయితే తాను ఇప్పటికే వేసిన పంటల్లో విద్యుత్ వైర్లు తగలడంతో ఇబ్బందులు పాలవుతున్నామని ఈ సమస్యపై వెంటనే ఎమ్మెల్యే బొజ్జపటేల్ స్పందించి విద్యుత్ అధికారులతో విద్యుత్ స్తంభాన్ని ఎత్తైన విధంగా అమర్చి వైర్లు సరిచేయాలని కోరారు కేవలం మూడు మాసాల్లోనే అధిక దిగుబడి తో నాలుగు లక్షల మేరకు సంపాదించిన కన్నె సత్తన్న రైతును ఎమ్మెల్యే సమక్షంలో శాలువాతో ఘనంగా సన్మానించారు.

ఈయనతో పాటు మరో ఆరుగురు రైతులు గంగన్న చిన్నయ్య దేవేందర్ రెడ్డి తదితరులను సన్మానించారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా డిఆర్డిఓ పిడి విజయలక్ష్మి

**వడ్లు కొనుగోలు చేపట్టాలని రైతుల డిమాండ్**





**ఖానాపూర్(దస్తురాబాద్) మే 5 (ప్రజా జ్యోతి) :** నిర్మల్ జిల్లా దస్తురాబాద్ మండలంలోని దస్తురాబాద్ రాంపూర్ గ్రామాలలో ఇటీవల ఐకెపి ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా డిఆర్డిఓ పిడి విజయలక్ష్మి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు కొనుగోలు కేంద్రాల్లో గల రైతులను కలిసి వారి సమస్యల పట్ల ఆరా తీశారు అయితే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి 15 రోజులు కావస్తున్న వడ్లు రైతుల దగ్గర నుండి తీసుకోవడం లేదని ఆరోపించారు కొనుగోలు కేంద్రాల్లోసిబ్బంది అందుబాటులో లేకపోవడం వల్ల నానా ఇబ్బందులు కలుగుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు గతంలో బోనస్ డబ్బులు ఐకెపి సిబ్బంది రైతులకు ఖాతాలకు కాకుండా ఇతరుల ఖాతాలకు మళ్లించారని కొనుగోలు చేసిన తర్వాత రసీదులు ఇవ్వకుండా ధాన్యం మిల్లులకు తరలించారని ఆరోపించారు రైతుల వద్ద అదనంగా క్వింటాలకు మూడు నాలుగు కిలోలు కట్ చేస్తున్నారని డి ఆర్ డి ఓ పి ఓ విజయలక్ష్మి కి ఫిర్యాదు చేశారు రెండు కొనుగోలు కేంద్రాల్లో సరైన విధంగా సిబ్బందితోపాటు హమాలీల సంఖ్యను పెంచి త్వరగా కొనుగోళ్లు ప్రారంభించాలని రైతులు డిమాండ్ చేశారు తగు చర్యలు తీసుకొని రైతులకు మేలు జరిగే విధంగా కొనుగోళ్లు త్వరలోనే ప్రారంభిస్తామని విజయలక్ష్మి హామీ ఇచ్చారు.

## విద్య ఉచితం-హక్కు మాత్రమే కాదు, భవిష్యత్తు పునాది

**- చట్టం ఉందే గాని అమలులో ఎందుకు వెనకడుగు?**
**- తీర్మానాలపై పెరుగుతున్న డిమాండ్**




**మంచిర్యాల, 5, మే (ప్రజాజ్యోతి) :** దేశంలో ప్రతి బాలబాలికకు ఉచిత, తప్పనిసరి విద్యను హామీ ఇస్తూ " రైట్ ఆఫ్ చిల్డ్రన్ టూ ఫ్రీ అండ్ కంపల్సరీ ఎడ్యుకేషన్ యాక్ట్ "తీసుకువచ్చారు. అయితే అమలు విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎందుకు వెనకడుగు వేస్తున్నాయన్న ప్రశ్న రోజు రోజుకు తీవ్రంగా మారుతోంది. చట్టం ఉన్నప్పటికీ, అది ప్రతి కుటుంబం వరకు పూర్తిగా చేరకపోవడం పట్ల తల్లిదండ్రులు, విద్యావేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**తీర్మానాలే కీలకం...** పార్లమెంట్, అసెంబ్లీల్లో చర్చ అవసరం విద్యా హక్కు చట్టం అమలును కఠినంగా అమలు చేయాలంటే కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో, రాష్ట్ర ప్రభుత్వాలు అసెంబ్లీల్లో స్పష్టమైన తీర్మానాలు చేయాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు. కేవలం చట్టం ఉనికితో సరిపోదని, దాని అమలుకు కఠిన మార్గదర్శకాలు, పర్య వేక్షణ వ్యవస్థ అవసరమని అభిప్రాయపడుతున్నారు.

**ప్రైవేట్ సంస్థల ప్రభావం..? ఆరోపణలకు బలం :** దేశంలో ఇతరులకు మాదిరిగానే అనేక రాజకీయ నాయకులకు కూడా ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు ఉన్నాయనే ఆరోపణలు తరచూ వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఫీజుల నియంత్రణ, ఉచిత విద్య అమలుపై కఠిన నిర్ణయాలకు ప్రభుత్వాలు వెనకడుగు వేస్తున్నాయా అన్న సందేహాలు వ్యక్తమవు తున్నాయి. ఈ ఆరోపణలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తావు ఇవ్వకుండా, పారదర్శకంగా కఠిన చట్టాలు తీసుకువస్తేనే ప్రజల్లో నమ్మకం పెరుగుతుందని మేధావులు సూచిస్తున్నారు. ఊకదంపు డు మాటలు కాదు... అమలు కానీ హామీలు కాదు.. ఆచరణ కావాలి. "నేటి బాలలే రేపటి మేధావులు, శాస్త్రవేత్తలు" అంటూ సభల్లో ఊకదంపుడు మాటలు చెప్పడం కాదు, వాటిని ఆచరణలో చూపించాల్సిన సమయం ఆసన్నమైంది. విద్యను నిజంగా ఉచితంగా అందించా లంటే ప్రభుత్వాల సంకల్పం కచ్చితంగా కనిపించాలి. మాటలు కాదు... అమలు ముఖ్యం అన్న భావన ప్రజల్లో బలపడుతోంది. ప్రతి ఏడాది

**ప్రైవేట్ ఫీజుల భారంతో పెరుగుతున్న భయం :** ప్రైవేట్ పాఠశాలల ఫీజులు పెరుగుతుండటంతో సామాన్య, మధ్యతరగతి కుటుంబాలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నాయి. తమ పిల్లల విద్య విషయంలో భయాందోళనకు గురి అవుతున్నారు. "ఇలా కొనసాగితే భవిష్యత్తులో మా పిల్లలకు విద్య అందు తుందా?" అన్న ఆందోళన తల్లిదండ్రుల్లో పెరుగుతోంది. విద్య అందని ద్రాక్షగా మారే ప్రమాదం ఉందని వారు హెచ్చరిస్తున్నారు.

**కఠిన చట్టాలే పరిష్కారం :** విద్యను పూర్తిగా ఉచితంగా అందుబాటులోకి తీసుకు రావడం అసాధ్యం కాదని మేధావులు అభిప్రాయ పడుతున్నారు. కఠిన చట్టాలు, ఫీజుల నియంత్రణ, పారదర్శక అమలు వ్యవస్థ ఉంటే ప్రతి బాల,బాలికకు విద్య అందించడం సాధ్యమేనని వారు చెబుతున్నారు.

**విద్య ఉచితం - ప్రతి పిల్లవాడి హక్కు :** విద్య అనేది కేవలం సేవ కాదు... ప్రతి పిల్లవాడి మౌలిక హక్కు. ఆ హక్కు కేవలం చట్టపరంగా కాకుండా, వాస్తవంగా ప్రతి ఇంటికి చేరేలా చేయడం ప్రభుత్వాల బాధ్యత. రాజకీయ నాయకులు, విద్యా అధికారులు ఇప్పటికైనా ఆత్మపరిశీలన చేసి, కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు.

## సమస్యల సుడిగుండంలో ఆశా కార్యకర్తలు



**నేరడిగొండ, మే 05 (ప్రజాజ్యోతి) :** నేరడిగొండ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ( పి హెచ్ సి) పవర్ రవీందర్ మెడికల్ ఆఫీసర్‌కు ఆశా కార్యకర్తలు తమ సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు.

ఈ సందర్భంగా ఆశా కార్యకర్తలు మాట్లాడుతూ.. గత ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ తమ మానిఫెస్టోలో ఆశా వర్కర్లకు రూ. 18,000 స్థిర వేతనం ఇస్తామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని స్పష్టమైన హామీ ఇచ్చారని గుర్తు చేశారు. స్వయంగా నాటి పీసీసీ అధ్యక్షులు, నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చి రెండున్నర ఏళ్లు గడుస్తున్నా నేటికీ అమలుకు నోచుకోలేదని వారు వాపోయారు. సమయంతో సంబంధం లేకుండా, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల ఆరోగ్య క్షేమం కోసం తాము నిరంతరం పని చేస్తున్నామని, పెరిగిన ధరల దృష్ట్యా ప్రస్తుతం వస్తున్న వేతనం ఏమాత్రం సరిపోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్యపై ఇప్పటికే పలుమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా ఎటువంటి స్పందన లేదని వారు పేర్కొన్నారు. అనంతరం మెడికల్ ఆఫీసర్‌ను కోరుతూ.. "స్థానిక సమస్యలతో పాటు మా వేతన పెంపు అంశాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చేలా కృషి చేయాలి" అని విన్నవించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆశా కార్యకర్తలందరి తరపున తమకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పలువురు ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## సింగరేణి వ్యాప్తంగా టీఎన్‌టీయూసీ 'కార్మిక బాట'కు శ్రీకారం

**- సమస్యల పరిష్కారానికి పోరాటాలకు సిద్ధం టిఎన్టి యుసి నాయకులు**



**మంచిర్యాల, 5, మే (ప్రజా జ్యోతి) :** సింగరేణి వ్యాప్తంగా కార్మిక సమస్యలను వెలికి తీసి పరిష్కారం సాధించేందుకు తెలుగుదేశం పార్టీ కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ (టీఎన్‌టీయూసీ) ఆధ్వర్యంలో 'కార్మిక బాట' కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. బెల్లంపల్లి రీజియన్‌లో ప్రారంభమైన ఈ కార్యక్రమాన్ని అన్ని సింగరేణి వ్యాప్తంగా అన్ని రీజియన్లలో కొనసాగిస్తున్నట్లు నాయకులు తెలిపారు. రామగుండం రీజియన్‌లోని ఒకటవ ఇన్‌క్లైన్ లైన్, ఏరియా వర్క్‌షాప్‌లలో కూడా కార్మిక బాటను నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ జనరల్ సెక్రటరీ మనిరామ్ సింగ్ మాట్లాడుతూ, సింగరేణిలో అనేక సమస్యలు పెండింగ్‌లో ఉన్నప్పటికీ గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు స్పందించకపోవడం వల్ల కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. ఎన్నికలు జరిగి రెండేళ్లు పూర్తైనా ఇచ్చిన హామీలు అమలు కాలేదని ఆరోపించారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. సింగరేణిలో కొత్త బొగ్గు గనుల ప్రారంభం జరగకపోవడంతో ఉపాధి అవకాశాలు తగ్గుతున్నాయని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని, కొత్త నియామకాలు లేకపోవడం వల్ల నిరుద్యోగ యువత ఆశలు నిలిచిపోతున్నాయని తెలిపారు. మెడికల్ సదుపాయాలు సక్రమంగా లేకపోవడంతో కార్మికులు, వారి కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నారని, స్వంత ఇళ్ల కల నెరవేర్చే హామీలు అమలు కాకపోవడం కార్మికుల్లో అసంతృప్తి పెంచిందన్నారు. పెర్క్స్‌పై మినహాయింపులు లేకపోవడం వల్ల ఆర్థిక భారాలు పెరుగుతున్నాయని, మారుపేర్ల మార్పిడి వంటి పరిపాలనా సమస్యలు పరిష్కారం కాకపోవడం వల్ల అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయకపోవడం వల్ల ఉద్యోగ భద్రత లేకుండా పనిచేస్తున్నారని, సమాన పనికి సమాన వేతనం అమలు కాకపోవడం అన్యాయమని కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని, రిటైర్డ్ కార్మికులకు పెన్షన్ పెంపు లేకపోవడంతో పెరిగిన ధరల నడుమ జీవనం కష్టమైందని ఆవేదన వ్యక్తం చేశారు. మైనింగ్ డిప్లొమా పొందిన వారికి బీ గ్రేడ్ ఇవ్వకపోవడం, సీఎంపీఎంఆర్ఎస్ కింద అధికారులకు ఇచ్చినట్లే కార్మికులకు 25 లక్షల ప్రయోజనం కల్పించకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తమవుతోందని గ్రాట్యుటీ పరిమితి పెంపు అమలు చేయక పోవడం, కొత్త వేతన ఒప్పందం ఆలస్యం అవడం కూడా ప్రధాన సమస్యలుగా ఉన్నాయని తెలిపారు. కాంట్రాక్ట్ కార్మికులకు హై పవర్ కమిటీ వేతనాలు అమలు చేయకపోవడం పట్ల కూడా కార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఈ అన్ని సమస్యల పరిష్కారం కోసంఅవసరమైతే ఇతర కార్మిక సంఘాలతో కలిసి సమ్మెకు దిగేందుకు సిద్ధంగా ఉన్నామని టీఎన్‌టీయూసీ నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ నిమ్మకాయల ఏడుకొండలు, ఉపాధ్యక్షుడు గద్దల నారాయణ, రాష్ట్ర సీనియర్ నాయకుడు సల్ల రవీందర్, పెద్దపల్లి పార్లమెంట్ టీఎన్‌టీ యూసీ అధ్యక్షుడు ముదిగంటి దామోదర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కార్మిక హక్కుల సాధనలో ఎలాంటి వెనుకడుగు లేకుండా పోరాటాన్ని కొనసాగిస్తామని నాయకులు స్పష్టం చేశారు.

## పీ.సీ.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న మజ్జిగ పంపిణీ

**జన్నారం, మే 5 (ప్రజాజ్యోతి) :** పూర్ణచంద్రరావు (పీ.సీ.ఆర్) ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి మంగళవారం నిర్వహించే మజ్జిగ పంపిణీ ఈ వారం కూడ కొనసాగింది. జన్నారం మండల కేంద్రంలో ప్రతి మంగళవారం జరిగే వారసంతకు వచ్చే వివిధ గ్రామాల ప్రజల దాహార్తిని తీర్చేందుకు మజ్జిగ పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ముడుగు ప్రవీణ్ తెలిపారు. వేసవికాలం పూర్తియ్యేంతవరకు ప్రతి మంగళ వారం పీ.సీ.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కేంద్రానికి చెందిన ప్రముఖ వ్యాపారి ఉత్తూరి శ్రీనివాస్,జన్నారం ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి జాడి వెంకట్, ఫౌండేషన్ సభ్యులు నిముషకవి రాజేష్,చకినాల భూమేష్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోళ్లు జరపాలి

- కొనుగోలు కేంద్రాల్లో క్రమబద్ధతపై అదనపు కలెక్టర్ దృష్టి

వనపర్తి, మే 5 (ప్రజాజ్యోతి):
వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు తెచ్చిన ధాన్యాన్ని తూకం వేసిన వెంటనే కేటాయించిన మిల్లులకు తరలించాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్ కుమార్ సూచించారు. మంగళవారం వరి కొనుగోలు ప్రక్రియను పరిశీలించేందుకు ఆయన వనపర్తి మండలంలోని చిట్యాల



మార్కెట్ యార్డు, కొత్తకోట మండలంలోని వడ్డేవాటా, సంకిరెడ్డిపల్లి, ముమ్మలపల్లి గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రాల్లో కొనసాగుతున్న కొనుగోలు ప్రక్రియను సమగ్రంగా పరిశీలించిన ఆయన, రైతులకు అందిస్తున్న సౌకర్యాలపై ఆరా తీశారు. ధాన్యం రికార్డులను పరిశీలిస్తూ నమోదు పత్రాల నిర్వహణపై అధికారులకు సూచనలు చేశారు. కేంద్రాల్లో ఏర్పాటు చేసిన క్లీనర్లను వినియోగించి వరి ధాన్యంలో తాలు, గడ్డి, మట్టి లేకుండా శుభ్రపరచేలా రైతులకు అవగాహన కల్పించాలని ఆయన పేర్కొన్నారు. కొన్ని చోట్ల ధాన్యంలో మలినాలు ఎక్కువగా కనిపిస్తున్నాయని, తాలు లేకుండా ఉంటే మిల్లర్లు కోత పెట్టే అవకాశం ఉండదని తెలిపారు. అలాగే కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహించాలని కేంద్రాల ఇన్‌చార్జీలకు ఆదేశించారు. తేమ శాతం నిర్ధారణ అనంతరం వెంటనే తూకం వేసి కొనుగోలు పూర్తి చేయాలని, ట్యాబ్ ఎంట్రీ ప్రక్రియను వేగవంతం చేసి రైతులకు చెల్లింపుల్లో ఎటువంటి లోపాలు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆయన ఆదేశించారు.

## అమృత్ 2.0 పనుల్లో నాణ్యత-వేగం-సమయపాలనకు ప్రాధాన్యం

వనపర్తి, మే 5 (ప్రజాజ్యోతి):
అమృత్ 2.0 అభివృద్ధి పనుల్లో నాణ్యత, వేగం, సమయపాలనపై ప్రత్యేక దృష్టి సారించాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖీమ్యా నాయక్



అధికారులను ఆదేశించారు. మంగళవారం వనపర్తి, కొత్తకోట మున్సిపాలిటీలలో అమృత్ 2.0 పనులను పరిశీలించారు. అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షిస్తూ, ప్రజలకు ఉపయోగపడే విధంగా పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని సూచించారు. పనుల నిర్వహణలో ఎటువంటి నిర్లక్ష్యం లేకుండా ప్రతి దశలో పర్యవేక్షణ పెంచాలని అధికారులకు స్పష్టమైన దిశానిర్దేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ ఛైర్పర్సన్ మాధవి, కమిషనర్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతి పెండింగ్ దరఖాస్తులు త్వరగా పరిష్కరించాలి: కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి ప్రతినిధి, మే 5 (ప్రజాజ్యోతి):
జిల్లాలో భూ భారతి పెండింగ్ దరఖాస్తులను వీలైనంత త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్ కుమార్‌తో కలిసి భూ భారతి, సాదా బైనామా పెండింగ్ అప్లికేషన్లపై అన్ని మండలాల తహసిల్దార్లు, రెవెన్యూ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా




కలెక్టర్ మాట్లాడుతూ భూ భారతి పెండింగ్ ఫైల్స్‌ను కలెక్టర్ లాగిన్‌కు పంపడంతో పాటు సంబంధిత ఫిజికల్ ఫైల్స్ కూడా సమర్పించాలని సూచించారు. సాదా బైనామా దరఖాస్తులను జి.ఓ. 76, 77 ప్రకారం నిబంధనల మేరకు పరిశీలించి పరిష్కరించాలని తెలిపారు. ప్రభుత్వ భూములకు సంబంధించిన వివరాలను ప్రతి మండలంలో తహసిల్దార్లు ప్రత్యేక జాబితాగా సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. అలాగే జిల్లాలోని 472 డబుల్ బెడ్‌రూమ్ ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి లబ్ధిదారుల జాబితాను సంబంధిత అధికారులు త్వరగా సిద్ధం చేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం, హౌసింగ్ పీడీ విటోభా, అన్ని మండలాల తహసిల్దార్లు, రెవెన్యూ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## హెల్మెట్‌తో భద్రతకు హామీ

– పోలీసులే ప్రజలకు ఆదర్శం కావాలి : ఎస్పీ జానకి స్పష్టం

మహబూబ్‌నగర్, మే 5 (ప్రజా జ్యోతి బ్యూరో):
పోలీసులు తమ భద్రతను కాపాడుకుంటూనే ప్రజలకు ఆదర్శంగా నిలవాలని జిల్లా ఎస్పీ దరావత్ జానకి పేర్కొన్నారు. మహబూబ్‌నగర్ రూరల్ సర్కిల్ పరిధిలోని పోలీసు సిబ్బందికి హెల్మెట్ల పంపిణీ కార్యక్రమం ఏనుగొండలోని ఓం కన్వెన్షన్ హాల్‌లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్పీ సిబ్బందికి హెల్మెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, హెల్మెట్ ధరించడం ద్వారా ప్రాణాపాయం నుంచి రక్షణ పొందవచ్చని తెలిపారు. విధుల్లోనే కాకుండా వ్యక్తిగత ప్రయాణాల్లో కూడా హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. అలాగే నాలుగు చక్రాల వాహనాల్లో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ వినియోగాన్ని కచ్చితంగా పాటించాలన్నారు. పోలీసుల ప్రవర్తనే ప్రజలకు మార్గదర్శకమని, కాబట్టి ట్రాఫిక్ నిబంధనలను ముందుగా పోలీసులే కచ్చితంగా అమలు చేయాలని ఆమె అన్నారు. రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు సిబ్బంది చురుకుగా పనిచేయాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యల్లో ఎలాంటి రాజీ పడకూడదని స్పష్టం చేశారు. "పోలీసులే రోల్ మోడల్‌గా నిలిస్తే సమాజం మొత్తం నిబంధనలు పాటించే దిశగా ముందుకు సాగుతుంది" అని ఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎన్.బి.రత్నం, డీఎస్పీ వెంకటేశ్వర్లు, డీసీఆర్‌బీ డీఎస్పీ రమణారెడ్డి, రూరల్ సీఐ గాంధీ నాయక్, వన్ టౌన్ సీఐ అప్పయ్య, టూ




టౌన్ సీఐ ఇజాజుద్దీన్, జడ్చర్ల సీఐ కమలాకర్, భూత్పూర్ సీఐ రామకృష్ణ, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ మోతిరామ్‌తో పాటు రూరల్ సర్కిల్‌కు చెందిన సబ్ ఇన్స్పెక్టర్లు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## సాధించిన విజయమే స్ఫూర్తి – బాలికల భవిష్యత్తుకు దిశానిర్దేశం

- తెలుగు మీడియం విద్యార్థినులకు ప్రత్యేక వర్క్‌షాప్...

మహబూబ్‌నగర్, మే 5 (ప్రజా జ్యోతి బ్యూరో):
ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతూ ప్రతిభ కనబరిచిన బాలికలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తారని జిల్లా ఎస్పీ దరావత్ జానకి పేర్కొన్నారు. మహబూబ్‌నగర్, వనపర్తి, నారాయణపేట జిల్లాలకు చెందిన తెలుగు మీడియం పదవ తరగతి మెరిట్ సాధించిన బాలికల కోసం "విలేజ్ ఇన్ పార్ట్నర్‌షిప్ (వి.ఐ.పీ)" ఫౌండేషన్ ఆధ్వర్యంలో రెండు రోజుల ప్రత్యేక వర్క్‌షాప్‌ను మహబూబ్‌నగర్ పట్టణంలోని దుర్గాబాయి దేశ్ముఖ్ మహిళా ప్రాంగణంలో నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్పీ విద్యార్థినులను ఉద్దేశించి మాట్లాడుతూ, సాధారణ కుటుంబాల నుంచి వచ్చిన బాలికలు కష్టపడి సాధించిన విజయాలు ఎంతో ప్రేరణాత్మకమని అన్నారు. తమ లక్ష్యాలను స్పష్టంగా నిర్ణయించుకుని, ఎంచుకున్న రంగంలో అంకిత భావంతో ముందుకు సాగాలని సూచించారు. అమ్మాయిలు ఎదుర్కొనే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొని, తమపై నమ్మకంతో ముందుకు సాగితే విజయాలు సాధించడం సులభమవుతుందని ఆమె పేర్కొన్నారు. విద్యతో పాటు వ్యక్తిత్వ వికాసం, మానసిక ధైర్యం కూడా సమానంగా




అవసరమని సూచించారు. ఈ వర్క్‌షాప్ ద్వారా గ్రామీణ ప్రాంతాలు మరియు ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల బాలికలకు విద్యా మార్గదర్శకం, కెరీర్ అవగాహన, వ్యక్తిత్వ వికాస శిక్షణ అందిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. జిల్లా పోలీసు శాఖ తరఫున ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన వి.ఐ.పీ ఫౌండేషన్‌ను ఎస్పీ అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలు మరింత మంది బాలికలకు మార్గదర్శకంగా నిలుస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వి.ఐ.పీ ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ నాగేంద్ర స్వామి, ఫౌండేషన్ సభ్యులు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి:జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

గద్వాల మే 05(ప్రజా జ్యోతి ప్రతినిధి):
జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఇబ్బందులు పడకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశించారు.మంగళవారం సూచించారు.ధాన్యం అధికంగా వచ్చిన కేంద్రాలకు ప్రాధాన్యత ఇచ్చి సమీప మిల్లులకు పంపించడం ద్వారా సమయం ఆదా చేయవచ్చన్నారు.ప్రతి కేంద్రానికి సమీప మిల్లులను కేటాయించి,అధికారిక ఆదేశాల ప్రకారం వాట్సాప్ గ్రూపుల ద్వారా ఉన్నతాధికారులకు తెలియజేసి పరిష్కారం పొందాలని సూచించారు.వర్షం పడే అవకాశాల నేపథ్యంలో కేంద్రాల్లో ఆరబెట్టిన ధాన్యం తడవకుండా సాయంత్రం టార్పాలిన్లతో కప్పాలని





గద్వాల మండలంలోని చెనుగోనుపల్లి, అనంతపురం-1,బసల్ చెరువు ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి పరిస్థితులను పరిశీలించారు.కేంద్రాల్లో ధాన్యం నిల్వలు అధికంగా ఉండగా, లారీలు తక్కువగా ఉండటంతో కొనుగోలు ప్రక్రియ ఆలస్యమవుతూ రైతులు రోజులు తరబడి వేచి ఉండాల్సి వస్తోందని గమనించారు.వెంటనే అదనపు లారీలు ఏర్పాటు చేసి ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు.ప్రతి కేంద్రానికి రోజుకు కనీసం నాలుగు లారీలు పంపించి రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యాన్ని తక్షణమే తరలించాలన్నారు.రైతులు ఎండలో ఎక్కువసేపు వేచి ఉండకుండా చర్యలు తీసుకోవాలని మాత్రమే ధాన్యాన్ని రవాణా చేయాలని పేర్కొన్నారు.గన్నీ సంచుల కొరతపై స్పందిస్తూ పాత,దెబ్బతిన్న సంచులను వినియోగించకుండా కొత్త గన్నీలను
వెంటనే సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు.కేంద్రాల వారీగా అవసరాన్ని అంచనా వేసి సరిపడా గన్నీ సంచులను పంపిణీ చేయాలని తెలిపారు.కేంద్రాల్లో నిర్వహించే రిజిస్టర్లలో రైతుల వివరాలు, కొనుగోలు పరిమాణం,మిల్లులకు రవాణా చేసిన వివరాలు,ఫోన్ నంబర్లు తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు.ప్రతి రోజూ ధాన్యం నిల్వలు,తేమ శాతం,పంపిన లోడ్ల వివరాలను నమోదు చేసి నవీకరించాలని ఆదేశించారు.ఏవైనా సమస్యలు తలెత్తిన వెంటనే ఆదేశించారు.కొనుగోలు కేంద్రాల పనితీరును అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని తెలిపారు.విధుల్లో నిర్లక్ష్యం వహించినా,అవకతవకలకు పాల్పడినా సంబంధిత ఇన్‌చార్జీలు,అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అనంతపురం కొనుగోలు కేంద్రం సమీపంలోని రైతు వేదికలో నిల్వ ఉంచిన గన్నీసంచులు,టార్పాలిన్లు తదితరాలను కలెక్టర్ పరిశీలించారు.అలాగే కేంద్రాల్లో ఆరబెట్టిన ధాన్యం,లారీల్లో మిల్లులకు తరలిస్తున్న బస్తాలను తనిఖీ చేసి రైతులతో మాట్లాడారు.ఈ తనిఖీలో డీఆర్‌డీఏ ఏపీడి శ్రీనివాస్,డిపిఎం అరుణ,ఏఈఓలు ఉషశ్రీ,రవి,ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## కవిత కొత్త పార్టీపై అనిరుధ్ రెడ్డి ఘాటు విమర్శలు

"తెలంగాణ రక్షణ సేన కాదు... రాక్షస సేన" అంటూ తీవ్ర వ్యాఖ్యలు

జడ్చర్ల, మే 5 (ప్రజా జ్యోతి ):
కేసీఆర్ కుమార్తె కల్వకుంట్ల కవిత ఏర్పాటు చేసిన కొత్త రాజకీయ పార్టీపై జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. "తెలంగాణ రక్షణ సేన" పేరుతో ఏర్పాటైన ఈ పార్టీ నిజానికి "తెలంగాణ రాక్షస సేన" అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. రాజాపూర్ మండలం కుచ్చర్కల్ గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు మంగళవారం ఆయన సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ, కల్వకుంట్ల కుటుంబం ఇప్పుడు రెండు పార్టీలుగా విడిపోయిందని, ఒకవైపు బీఆర్‌ఎస్, మరోవైపు కొత్త పార్టీగా రూపుదిద్దుకుందని అన్నారు. "పదేళ్ల పాటు అధికారం లో ఉన్నప్పుడు ఎందుకు మాట్లాడలేదు? కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో అవినీతి జరిగిందని అప్పుడే ఎందుకు చెప్పలేదు?" అంటూ కవితను ప్రశ్నించారు. అధికారంలో ఉన్నప్పుడు మౌనం పాటించి, ఇప్పుడు అధికారం కోల్పోయిన తర్వాత కొత్త పార్టీ ఏర్పాటు చేయడం వెనుక ఉద్దేశ్యం ఏమిటని ఆయన నిలదీశారు. ఈ పార్టీ ప్రజలకు సేవ చేయడానికే కాదని, దోపిడీకి వేదికగా మారుతుందని ఆరోపించారు. అదే



సమయంలో, ఈ పార్టీలో చేరిన వారందరూ ప్రజలను దోచుకునే వారేనని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కుటుంబ విభేదాలను ప్రజల ముందు తెచ్చిన నాయకత్వం ప్రజలకు న్యాయం చేయలేదని విమర్శించారు. బీఆర్‌ఎస్, టీఆర్‌ఎస్ పార్టీలు పేదల సంక్షేమం కోసం కాకుండా, దోపిడీ కోసం పుట్టినవేనని అనిరుధ్ రెడ్డి ఆరోపించారు.

## మొబైల్‌కు దూరంగా లక్ష్యంపై దృష్టి - విద్యార్థులకు ఎస్పీ జానకి పిలుపు

- వేసవి శిబిరం ముగింపు వేడుకలో ప్రేరణాత్మక సందేశం

మహబూబ్‌నగర్, మే 5 (ప్రజా జ్యోతి బ్యూరో):
విద్యార్థులు మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండి తమ లక్ష్య సాధనపై దృష్టి పెట్టాలని జిల్లా ఎస్పీ దరావత్ జానకి సూచించారు. డ్రీమ్ ఫోర్స్ ఫౌండేషన్, ఏపీజే అబ్దుల్ కలాం సైన్స్ ల్యాబ్ ఆధ్వర్యంలో వాగ్దేవి జూనియర్ కళాశాలలో నిర్వహించిన వేసవి శిక్షణా శిబిరం ముగింపు కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, మొబైల్ ఫోన్లకు బానిసలైతే సృజనాత్మకత దెబ్బతింటుందని హెచ్చరించారు. తాను బీటెక్ పూర్తయ్యాకే ప్రముఖ సంస్థలను



సందర్శించే అవకాశం లభించిందని, కానీ ఇప్పుడు కలాం ల్యాబ్ వంటి వేదికల ద్వారా చిన్న వయసులోనే విద్యార్థులకు డిఆర్డీఓ వంటి సంస్థలను చూసే అవకాశం కలగడం గొప్ప విషయమన్నారు. విద్యార్థులు సానుకూల దృక్పథంతో కొత్త విషయాలను నేర్చుకోవాలని, మంచి అలవాట్లను అలవరచుకోవాలని సూచించారు. మానసిక ఒత్తిడిని తగ్గించుకోవడానికి ప్రతిరోజూ యోగా చేయాలని సూచించారు. ఈ సందర్భంగా వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులతో పాటు పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఎస్పీ బహుమతులు అందజేశారు. తెలంగాణలోని ఆదిలాబాద్, రాజన్న సిరిసిల్ల, సిద్దిపేట్, వికారాబాద్ జిల్లాలతో పాటు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాల నుంచి మొత్తం 110 మంది విద్యార్థులు పాల్గొన్న ఈ శిబిరం 12 రోజుల పాటు విజయవంతంగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో ల్యాబ్ కమిటీ అధ్యక్షులు జనార్ధన్, కోశాధికారి నర్సప్ప, డ్రీమ్ ఫోర్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు టి.ఎన్. వెంకటేశ్వర్లు, టి.ఎన్. శ్రీధర్, వాగ్దేవి జూనియర్ కళాశాల కరస్పాండెంట్ వెంకట్ రెడ్డి, కలాం ల్యాబ్ సభ్యులు మల్లప్ప, గుముడాల చక్రవర్తి గౌడ్, ఆంజనేయులు, అనురాధ, శ్రావణి, శోభారాణి, సురేఖ తదితరులు పాల్గొన్నారు.

## నర్సింగ్ విద్యార్థులు సేవాభావంతో రోగులకు సేవలందించాలి:జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

గద్వాల మే 05(ప్రజా జ్యోతి ప్రతినిధి):
నాలుగేళ్ల పాటు బీఎస్సీ నర్సింగ్ కోర్సును పూర్తిచేసిన విద్యార్థులు ఉద్యోగాల్లో చేరిన తరువాత సేవాభావం,సహానుభూతి, మానవత్వంతో రోగులకు సేవలందించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సూచించారు.మంగళవారం గద్వాలలోని అనంత ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ప్రభుత్వ నర్సింగ్ కళాశాల విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డితో కలిసి కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.కార్యక్రమం ప్రారంభంలో జ్యోతి ప్రజ్వలన చేసి,ఈ నెల 12న జరుపుకునే అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని పురస్కరించుకుని తొలి నర్స్ ఫ్లోరెన్స్ నైటింగేల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,జిల్లాలో మొదటి బ్యాచ్‌గా నర్సింగ్ విద్యార్థులు చదువు





పూర్తిచేసి బయటకు రావడం ఆనందంగా ఉందన్నారు.మొత్తం 87 మంది విద్యార్థులు కోర్సును పూర్తిచేస్తుండటంతో వారికి తోడ్పడిన తల్లిదండ్రులు,అధ్యాపకులకు కృతజ్ఞతలు తెలిపారు.విద్యార్థులు తమ కృషితో మంచి స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.ఆసుపత్రుల్లో మాత్రమే కాకుండా దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారు,వృద్ధులు,చిన్నారులకు వారి ఇళ్ల వద్ద కూడా సేవలందించేందుకు నర్సులకు విస్తృత అవకాశాలు ఉన్నాయని చెప్పారు. కమ్యూనికేషన్ నైపుణ్యాలను మెరుగుపరుచుకుని,రోగుల మానసిక పరిస్థితిని అర్థం చేసుకుని సేవలందిస్తే మంచి గుర్తింపు పొందవచ్చన్నారు.ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అభివృద్ధి చెందుతున్నప్పటికీ నర్సింగ్ రంగానికి ఎలాంటి లోటు ఉండదని,దేశ విదేశాల్లో విస్తృత ఉపాధి అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు.ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ,గద్వాలలో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ నర్సింగ్ కళాశాల భవన సముదాయాన్ని త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు.జోగులాంబ గద్వాల జిల్లాలో చదివిన విద్యార్థులు కేరళ నర్సులను మించిన సేవలు అందించాలని పిలుపునిచ్చారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఉద్యోగావకాశాలు కల్పించేందుకు తాను యాజమాన్యాలను కోరినట్లు చెప్పారు.ప్రభుత్వ,ప్రైవేట్ రంగాల్లో వచ్చిన అవకాశాలను వినియోగించుకుని జిల్లాకు పేరు తీసుకురావాలని సూచించారు.కార్యక్రమం అనంతరం విద్యార్థులకు బహుమతులు,జ్ఞాపికలను అందజేశారు.విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ హనుమంతమ్మ,వైస్ ప్రిన్సిపల్ లక్ష్మీదేవి,ఏవో శ్రీధర్ రెడ్డి,అధ్యాపకులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## త్రాగునీటి సరఫరా తాత్కాలిక నిలిపివేత:ప్రజలకు ముందస్తు సమాచారం

గద్వాల మే 05(ప్రజా జ్యోతి):
గద్వాల జిల్లా ప్రజలకు తెలియజేయునది ఏమనగా, రేవులపల్లి ధరూర్ మండలంలోని నీటి శుద్ధి కర్మాగారంలో మరమ్మతులు,శుద్ధి పనులు నిర్వహించబడనున్నాయి.ఈ పనులు 05-05-2026 నుండి 06-05-2026 రాత్రి వరకు కొనసాగనున్నాయి.ఈ కారణంగా సూచించిన కాలంలో శుద్ధి చేసిన తాగునీటి సరఫరా నిలిపివేయబడుతుంది.కావున ప్రజలు ముందస్తుగా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులు సూచించారు.ఈ విషయాన్ని ప్రజలు గమనించి సహకరించాలని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.రవి చంద్ర కుమార్ రెడ్డి కోరారు.

## vకేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకుపోవాలి. BJP రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.రతంగ పాండు రెడ్డి

17వ వార్డులో కొత్త పైపులైన్ పనులు ప్రారంభం

నారాయణపేట ప్రతినిధి మే 05 ప్రజా జ్యోతి
కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న అమృత్ పథకం ద్వారా మంచినీటి సరఫరా కోసం నారాయణపేట మున్సిపాలిటీకి 27కోట్ల 66లక్షల రూపాయలు మంజూరు కావడం జరిగింది.పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మున్సిపాలిటీ పరిధిలో మంచినీటి పైపులైన్లు వేయడంతో పాటు కొత్త వాటర్ ట్యాంక్ ల నిర్మాణం పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా ఈరోజు 17వ వార్డు పరిధిలో చెర్మెన్,వైస్ చెర్మెన్,వార్డు కౌన్సిలర్ లతో కలసి పూజలు నిర్వహించి కొత్త పైపులైన్ పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా మున్సిపాలిటీకి ఇంత



పెద్దయెత్తున నిధులు మంజూరు చేసినందుకు ప్రియతమ ప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోదీ గారికి పట్టణ ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు.నరేంద్రమోదీ గారి సుపరిపాలనల వల్ల దేశంలో అభివృద్ధి పరుగులు పెడుతోంది అన్నారు.తాజాగా వచ్చిన 5రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు నరేంద్రమోదీ గారి సబకా సాత్,సబకా వికాస్,సబకా విస్వాస్,అనే నినాదాన్ని నిజం చేశాయని దేశంలో కుటుంబ పాలనకు కాలం చెల్లింది అన్నారు.కేంద్ర నాయకత్వం తెలంగాణపై ప్రత్యేక దృష్టి పెట్టింది అని తెలిపారు.తెలంగాణలో అధికారమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని ఈనెల 10న తెలంగాణ పర్యటనకు వస్తున్న నరేంద్రమోదీ గారి బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ చెర్ పర్సన్ శ్రీమతి కొండా శ్వేతా,వైస్ చెర్ పర్సన్ శ్రీమతి మంజుల, జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్,వార్డు కౌన్సిలర్ శ్రీమతి కల్పన,మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి రఘురామయ్య గౌడ్,మాజీ మున్సిపల్ వైస్ చెర్మెన్ నందు నామాజి,పట్టణ అధ్యక్షుడు పోషల్ వినోద్, జి ఆ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా విద్యా శాఖలో అసిస్టెంట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

**– జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



**జనగామ జిల్లా ప్రతినిధి, మే 05 (ప్రజాజ్యోతి) :** జిల్లా విద్యా శాఖ కార్యాలయంలో అసిస్టెంట్ ప్రోగ్రామ్ ఆఫీసర్‌గా పనిచేయడానికి ఆసక్తి, అర్హతలు కలిగిన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను కోరుతున్నట్లు జిల్లా కలెక్టర్, జిల్లా విద్యా శాఖ అధికారి సందీప్ కుమార్ ఝా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ, లోకల్ బాడీ పాఠశాలల్లో పనిచేస్తున్న సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. అభ్యర్థులు కంప్యూటర్ పరిజ్ఞానం కలిగి ఉండటం తప్పనిసరి అన్నారు. ముఖ్యంగా ఎంఎస్ ఆఫీసు, ఎం ఎస్ ఎక్సెల్, పవర్ పాయింట్ వంటి అప్లికేషన్లలో నైపుణ్యం కలిగి ఉండాలన్నారు. అదనంగా డేటా సైన్స్ అంశాలపై అవగాహనతో పాటు కంప్యూటర్ సైన్స్‌లో విద్యార్హతలు ఉండాలని స్పష్టం చేశారు.

ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తులను ఈ నెల 7వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు జిల్లా కలెక్టర్ కార్యాలయం గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉన్న విద్యా శాఖ ఇన్వార్డ్ విభాగంలో సమర్పించవలసిందిగా కోరారు. అభ్యర్థులు తమ అర్హతలకు సంబంధించిన పత్రాలను సమర్పణ సమయంలో జతపరచాలని, పూర్తి వివరాలతో దరఖాస్తు ఇవ్వాలన్నారు. ఈ అవకాశాన్ని అర్హతలు కలిగిన ఉపాధ్యాయులు వినియోగించుకొని, విద్యా వ్యవస్థ బలోపేతానికి తమ వంతు పాత్ర పోషించాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

# అక్రమ పశువుల రవాణా ముఠా అరెస్ట్

**– గోవులు, వాహనాలు స్వాధీనం**






**హసన్ పర్తి, మే 5(ప్రజాజ్యోతి) :** అక్రమంగా పశువులను రవాణా చేస్తున్న ముఠాను కెయుసి పోలీసులు అరెస్ట్ చేశారు. సుమారు ఇరవై లక్షల రూపాయల విలువ గల ఎనభై తొమ్మిది గోవులను స్వాధీనం చేసుకొని గోశాలకు తరలించారు. అదేవిధంగా పది లక్షల రూపాయల విలువ గల కారు సహా మరో రెండు కార్లు, పశువుల రవాణాకు వినియోగించిన లారీ ని కూడా స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... అరెస్టు చేసిన నిందితులు మహమ్మద్ ఇబ్రాహీం కూరేషీ, మహమ్మద్ ఇర్ఫాన్, మహమ్మద్ ముకిద్, షేక్ అబ్దుల్ అర్షద్‌లు. పరారీలో ఉన్న కంటైనర్ డ్రైవర్ దేవేందర్ సింగ్ కోసం గాలిస్తున్నారు. వీరు కొంతకాలంగా పశువులను అక్రమంగా రవాణా చేస్తూ డబ్బులు సంపాదిస్తున్నట్లు సమాచారం. బక్రీద్ పండుగ నేపథ్యంలో చింతూరు ప్రాంతం నుంచి పశువులను కొనుగోలు చేసి జహీరాబాద్‌లో అమ్మేందుకు యత్నించారు. రెండు ఆవులు, ఎనభైఏడు ఎద్దులను కొనుగోలు చేసి కంటైనర్‌లో ఎక్కించి కార్లతో ఎస్కార్ట్ చేస్తూ తరలిస్తున్నారు. ఈ క్రమంలో జనగాం సమీపంలో అనుమానాస్పదంగా కనిపించిన వాహనాలను కొందరు వెంబడించగా, నిందితులు వారిపై దాడికి ప్రయత్నించారు. అనంతరం హసన్ పర్తి చింతగట్టు సమీపంలో వాహనాన్ని ఢీకొట్టి ఇద్దరిపై దాడి చేసి గాయపరిచినట్లు పోలీసులు తెలిపారు. వారి కారును దోచుకొని పశువులతో పరారయ్యారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, పోలీసులు వేగంగా చర్యలు చేపట్టి నలుగురు నిందితులను గిర్నిబావి వద్ద పట్టుకున్నారు. స్వాధీనం చేసిన పశువులను ధర్మసాగర్ గోశాలకు తరలించారు. ఇట్టి కేసును కేవలం కొన్ని గంటల్లో ఛేదించిన హనుమకొండ ఎసిపి నరసింహ రావు, కెయు సీఐ .రవి కుమార్, ఎస్సై లు కె.నవీన్ కుమార్, బి.విజయ్ కుమార్, ఎ.కళ్యాణ్, ఖానాపూర్ ఎస్సై.రామ్మోహన్, కెయు పోలీస్ సిబ్బంది అయిన రతన్ కుమార్, రాజు,రాజశేఖర్ మరియు ఎఎఓ మహమ్మద్ .సల్మాన్ పాషా లను ప్రత్యేకంగా సెంట్రల్ జోన్ డిసిపీ దార కవిత అభినందించారు.

# దుర్గమ్మ తల్లి దీవెనలతో ప్రజలు సుఖశాంతులతో వెలసిల్లాలి

**– తండా ప్రజలతో కలిసి ప్రత్యేక పూజలు**

**– టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రెడ్డి**



**రాయపర్తి మే 5 ప్రజా జ్యోతి :**

వరంగల్ జిల్లా రాయపర్తి మండలం పాన్య నాయక్ తండ గ్రామంలో మంగళవారం నిర్వహించిన దుర్గమ్మ తల్లి పండుగలో టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ ప్రజలతో కలిసి పండుగ ఉత్సవాల్లో భాగస్వామ్యమై, వారి ఆనందాన్ని పంచుకున్నారు.అనంతరం వారు మాట్లాడుతూ, ప్రజల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తామని తెలిపారు. గ్రామంలో ఐక్యత, సాంప్రదాయాల పరిరక్షణ చాలా ముఖ్యమని పేర్కొ న్నారు. పండుగ వేడుకలు భక్తి, శ్రద్ధలతో ఆనందంతో ఘనంగా కొనసాగాయి. కార్యక్రమంలో తండావాసులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హామ్యా నాయక్ గ్రామపంచాయతీ పాలకవర్గం మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.



# భూ భారతి పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

**– సాదాబైనామా పరిష్కారంలో జాగ్రత్తగా వ్యవహరించాలి**

**– జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



**జనగామ జిల్లా ప్రతినిధి, మే 05 (ప్రజాజ్యోతి) :** భూ భారతి పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని, సాదాబైనామా పరిష్కారంలో జాగ్రత్తగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సంబంధిత అధికారులకు సూచించారు. జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో మంగళవారం భూ భారతి, సాదాబైనామా పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంపై అదనపు కలెక్టర్ రెవెన్యూ బెన్షాలోమ్ తో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా మండలాల వారీగా పెండింగ్ దరఖాస్తుల ప్రక్రియపై క్షుణ్ణంగా సమీక్షించి, పలు సూచనలు చేశారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ భారతిలో గల వివిధ మాడ్యూల్స్ లోని సక్సెషన్, మ్యుటేషన్, ఖాతా సమీకరణ, డేటా కరెక్షన్, అర్బన్ ల్యాండ్, కోర్టు కేసులు, జీపీపీ, పీపీబీ, నాలా తదితరాల పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంలో వేగం పెంచాలని,ఎప్పటికప్పుడు వస్తున్న దరఖాస్తులను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. అదే విధంగా జిల్లాలో పెండింగ్‌లో ఉన్న సాదాబైనామా సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచనలు జారీ చేశారు. సాదాబైనామా కేసులను ప్రత్యేక దృష్టితో పరిశీలించి, ప్రతి దరఖాస్తును సమగ్రంగా ధృవీకరించాలన్నారు. భూ సంబంధిత పత్రాలు, పాత రికార్డులు, ఆదాయ పత్రాలు, తదితర వివరాలను ఖచ్చితంగా పరిశీలించాలన్నారు. దరఖాస్తుదారులకు పారదర్శకంగా సమాచారం అందించి, ఎటువంటి పొరపాట్లు చోటు చేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఫీల్డ్ స్థాయిలో తహసీల్దార్లు స్వయంగా పర్యవేక్షణలు నిర్వహించి, నివేదికలు సమర్పించాలన్నారు. రెవెన్యూ డివిజనల్ అధికారులు సమస్యాత్మక కేసులను జిల్లా స్థాయికి పంపించి, తక్షణ పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో ఆర్డీఓలు గోపీరాం, వెంకన్న, అన్ని మండలాల తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

# రఘునాథపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా





**జనగామ జిల్లా ప్రతినిధి మే 05 (ప్రజాజ్యోతి) :** జిల్లాలోని రఘునాథపల్లి మండలంలో మంగళవారం జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. మండల కేంద్ర పరిధిలో గల ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రం, మండలంలోని కంచనపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో గల పీఏసీఎస్ ధ్యానం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సందర్శించి, ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. కాంటాలు త్వరగా పూర్తి చేసి, ధాన్యం బస్తాలను లారీల ద్వారా సకాలంలో మిల్లులకు తరలించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కొనుగోలు కేంద్ర నిర్వాహకులను ఆదేశించారు. ఈ సందర్భంగా ధాన్యం బస్తాల కాంటా ఎంత వేస్తున్నారు, కేంద్రాలకు లారీలు సకాలంలో వస్తున్నాయా తాడిపత్రిలు సరిపడా నిల్వలు ఉన్నాయా? అని కేంద్ర నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎటువంటి అవాంతరాలు లేకుండా రైతులకు అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన గన్నీ బ్యాగులు సమృద్ధిగా అందుబాటులో ఉండాలని, రవాణా ఏర్పాట్లు సక్రమంగా చేయాలని సూచించారు. రైతులు కేంద్రాలకు తీసుకొచ్చే ధాన్యాన్ని వెంటనే తూకం వేసి, ఆలస్యం లేకుండా, రైతులు వేచి చూసే పరిస్థితి రాకుండా కొనుగోలు చేయాలని ఆదేశించారు. తేమ శాతం నిర్ధారణ ప్రకారం ధాన్యం స్వీకరించాలని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని తక్షణమే మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. కేంద్రాల్లో ఎటువంటి ఆలస్యం జరగకుండా పర్యవేక్షణ బలోపేతం చేయాలని ఆదేశించారు. కేంద్రాల నిర్వహణలో పారదర్శకత ఉండాలని, రికార్డులు సరైన విధంగా నిర్వహించాలని సూచించారు. ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని, అదే విధంగా కేంద్రాల్లో గల రైతులతో మాట్లాడి, వారి సమస్యలపై ఆరా తీశారు. అనంతరం రఘునాథపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి, ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఈ నేపథ్యంలో ఆరోగ్య కేంద్రంలో అందుతున్న వైద్య సేవలు, సిబ్బంది హాజరు, మందుల లభ్యత, పరిశుభ్రత, రోగులకు అందిస్తున్న సౌకర్యాలపై సమగ్రంగా పరిశీలించారు. కేంద్రంలో చికిత్స కోసం వచ్చిన రోగులతో కలెక్టర్ నేరుగా మాట్లాడి, వారి ఆరోగ్య సమస్యలను, క్షేమ సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. వైద్య సిబ్బంది సమయానికి హాజరు కావడం, రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం అత్యంత ముఖ్యమని సూచించారు. అవసరమైన మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆరోగ్య కేంద్రం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. వైద్యులు, నర్సులు ప్రజలకు సకాలంలో అందుబాటులో ఉంటూ ప్రభుత్వ వైద్య సేవలను మరింత మెరుగుపరచాలని తెలిపారు. ఈ తనిఖీలో సంబంధిత అధికారులు, వైద్యులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సంక్షోభంలో సహాయం.. అభివృద్ధిలో ముందడుగు

**– పదవీకాలం ముగిసినా సేవలు ఆగవు, ప్రజలతోనే నా ప్రయాణం**

**– 28వ డివిజన్ కార్పొరేటర్ గందే కల్పన నవీన్**



**వరంగల్ సిటీ, మే 05(ప్రజాజ్యోతి) :** గ్రేటర్ వరంగల్ 28వ డివిజన్ కార్పొరేటర్ గందే కల్పన నవీన్ పదవీకాలం ముగియనున్న నేపథ్యంలో మంగళవారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. గత ఐదు సంవత్సరాల కాలంలో డివిజన్ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులు, సేవా కార్యక్రమాల వివరాలను కార్పొరేటర్ సమగ్రంగా వెల్లడించారు. ఈ సందర్భంగా తమకు నిరంతరం సహకరించిన డివిజన్ ప్రజలు, మున్సిపల్ అధికారులు, ఎమ్మెల్యేలు, మంత్రులు, పార్టీ కార్యకర్తలు, శ్రేయోభిలాషులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా డివిజన్‌లో ప్రజలకు అత్యవసర సేవలు అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్న శానిటేషన్, డ్రైనేజీ, రోడ్లు, వీధి దీపాల నిర్వహణలో పనిచేస్తున్న సిబ్బందికి కార్పొరేటర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎండ, వర్షం, రాత్రి పగలు తేడా లేకుండా పని చేస్తూ ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించడంలో ఈ సిబ్బంది చూపుతున్న అంకితభావం అభినందనీయమని పేర్కొన్నారు. నగర పరిశుభ్రత, మౌలిక వసతుల నిర్వహణలో వారి సేవలు ఎంతో ముఖ్యమని ఆయన అన్నారు. డివిజన్ అభివృద్ధి కోసం మొత్తం రూ.23 కోట్ల 90 లక్షల విలువైన పనులు మంజూరు కాగా అందులో రూ.6 కోట్ల 30 లక్షల పనులు పూర్తయ్యాయని, మిగిలిన పనులు వివిధ దశల్లో కొనసాగుతున్నాయని వెల్లడించారు. అభివృద్ధి పనులతో పాటు ప్రజల సమస్యలను తక్షణం పరిష్కరించడంలో తాము ఎప్పుడూ ముందున్నామని తెలిపారు. కరోనా మహమ్మారి సమయంలో డివిజన్ ప్రజలకు అండగా నిలబడి, కరోనా బారిన పడిన వారికి నిత్యావసర సరుకులు, మందులు అందించి సహాయం చేసినట్లు పేర్కొన్నారు. అలాగే 2023లో నగరంలో సంభవించిన భారీ వరదల సమయంలో డివిజన్ లోని ఎన్టీఆర్ నగర్, భద్రకాళి కాలనీ, సాయి నగర్, ఎస్సీ కాలనీ, బృందావన్ కాలనీ తదితర ప్రాంతాలు దాదాపు 10 అడుగుల ఎత్తు వరకు నీటమునిగినప్పుడు, అర్ధరాత్రి సమయంలో పోలీసు, మున్సిపల్ అధికారులతో కలిసి అప్పటికప్పుడు జెసిబిలు, ట్రాక్టర్ల సహాయంతో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు వివరించారు. ఈ సహాయక చర్యలకు సుమారు రూ.17 లక్షలు స్వంత ఖర్చుతో వెచ్చించినట్లు తెలిపారు. అదేవిధంగా మున్సిపల్ అనుమతులు లేకపోవడంతో చిన్న చిన్న రోడ్డు ప్యాచ్ వర్కులు ఆగిపోకుండా స్వంతంగా రూ.2 లక్షల 30 వేలతో రోడ్ల మరమ్మతులు చేపట్టినట్లు చెప్పారు. జేపీఎల్ రోడ్డులో ఒక మైనారిటీ కాలనీలో తాగునీటి సదుపాయం లేకపోవడంతో, స్వంత ఖర్చులతో నల్ల కనెక్షన్ ఏర్పాటు చేసి ప్రజలకు నీటి సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. ఇప్పటివరకు సుమారు వెయ్యి కుటుంబాలకు నిత్యావసర సరుకులు అందించినట్లు వెల్లడించిన కార్పొరేటర్, లయన్స్ క్లబ్ మరియు పలు స్వచ్ఛంద సంస్థల సహకారంతో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. భవిష్యత్తులో కూడా ప్రజాసేవకు కట్టుబడి ఉంటానని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# పౌష్టికాహారం పంపిణీ



**నల్లబెల్లి, మే 05(ప్రజా జ్యోతి) :** మండలం లోని రంగాపురం గ్రామంలో అంగన్వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారం పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం గ్రామ సర్పంచ్ ఓరుగంటి మాధురి రాజు గారి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలు, బాలింతలు మరియు చిన్నారులకు అవసరమైన పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. పిల్లల ఆరోగ్య అభివృద్ధికి పౌష్టికాహారం ఎంతో ముఖ్యమని అధికారులు, ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. అంగన్వాడీ సిబ్బంది, గ్రామ మహిళలు, లబ్ధిదారులు కార్యక్రమంలో పాల్గొని పౌష్టికాహారం వినియోగంపై అవగాహన పొందారు. గ్రామంలో ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి ఇలాంటి కార్యక్రమాలు కీలకమని సర్పంచ్ మాధురి రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కస్తూరి రామ్మూర్తి, పంచాయతీ కార్యదర్శి రామారావు, పాలకవర్గ సభ్యులు, గ్రామ మహిళలు, యువకులు, నాయకులు, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# వడ దెబ్బ తగలకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలి

**– ప్రయాణికులకు రాగి జావా, మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేసిన పంచాయతీ వార్డు సభ్యులు గారె కళ్యాణి – డాక్టర్ ఉషారాణి**



**రాయపర్తి మే 5 ప్రజా జ్యోతి :** వేసవి తాపం రోజురోజుకీ పెరిగి అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నందున ప్రజలు వడదెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్ గజవెల్లి ఉషారాణి అన్నారు. మంగళవారం రాయపర్తి మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్లో గ్రామపంచాయతీ 9 వ వార్డు సభ్యులు గారె కళ్యాణి విష్ణు ప్రయాణికులకు గ్రామ ప్రజలకు రాగి అంబలి, మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆమె పాల్గొని వేసవి కాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఉదయం 11 గంటల లోపు కార్యక్రమాలను పూర్తి చేసుకోవాలని తిరిగి నాలుగు గంటల తర్వాత ప్రయాణాలు చేయాలని ఉష్ణోగ్రతలు అత్య అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నందున జాగ్రత్తలు తీసుకోవాలని నీటిని ఎక్కువగా తీసుకోవాలని చల్లటి మజ్జిగ జావాలు పండ్ల రసాలు తీసుకోవాలని కోరారు.

# శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామిని దర్శించుకున్న టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మే 04 (ప్రజా జ్యోతి) :** శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారిని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు. ముందుగా వారికి రాజగోపురం వద్ద నుండి ఆలయ సాంప్రదాయాలతో మర్యాదపూర్వక స్వాగతం పలికి అనంతరం స్వామివారికి అభిషేకం అమ్మవారి ఆలయంలో దర్శనం అనంతరం ఆలయ చైర్మన్ మోహన్ శర్మ స్వామివారి శేష వస్త్రాలతో సన్మానించిన అనంతరం అర్చకులు ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందించరు .ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిల శీను బాబు.భూపాలపల్లి జిల్లా డిసిసి ప్రెసిడెంట్ కరుణాకర్, ఆలయ ఈవో ఎస్ మహేష్, గ్రామ సర్పంచ్ మోహన్ రెడ్డి, ఆలయ ధర్మకర్తలు పాల్గొన్నారు.

# పదవ తరగతి ఉత్తీర్ణులకు సన్మానం



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మే 04 (ప్రజా జ్యోతి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో బాలికల ఉన్నత పాఠశాలలో పదవ తరగతి ఫలితాల్లో స్కూల్ టాపర్స్ గా నిలిచిన విద్యార్థులను జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాబు, సర్పంచ్ హసీనాబాను, అక్బర్ ఖాన్ సన్మానించారు. ఈ సందర్భంగా మొదటి బహుమతిగా 1000 రూపాయలు, ద్వితీయ బహుమతి 500, తృతీయ బహుమతి 500 అందజేసారు. వారు మాట్లాడుతూ మహదేవపూర్ బాలికల పాఠశాల విద్యార్థులు మంచి మార్కులు సాధించినందుకు అభినందనలు తెలియజేశారు. ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయడం వల్లనే మంచి ఫలితాలు సాధించడం జరిగిందని అన్నారు. మంచి మార్కులు పొందిన విద్యార్థులు భవిష్యత్తులో కూడా కష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సరిత, మడక మధు, హోలీ పాష వీరేశం, లీలారాణి, ప్రసూన ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# కిట్స్ వరంగల్ అధ్యాపకుడికి డాక్టరేట్ ప్రదానం



**హసన్‌పర్తి, మే 5(ప్రజాజ్యోతి):** కాకతీయ సాంకేతిక విద్యాసంస్థలో విద్యుత్–ఎలక్ట్రానిక్స్ విభాగానికి చెందిన సీనియర్ అధ్యాపకుడు వీర్లపాటి రామయ్యకు డాక్టరేట్ పట్టా లభించింది. ఈ విషయాన్ని సంస్థ ప్రిన్సిపాల్ కె.అశోకరెడ్డి తెలిపారు. చెన్నైలోని ప్రముఖ ఉన్నత విద్యాసంస్థలో ఆయన పరిశోధన పూర్తి చేసి ఈ పట్టా పొందారు. విద్యుత్ పంపిణీ సంస్థల పనితీరు అంచనా అంశంపై ఆయన పరిశోధన సాగింది. దేశవ్యాప్తంగా విద్యుత్ పంపిణీ సంస్థలు పూర్తి సామర్థ్యంతో పనిచేయకపోవడం, అధిక నష్టాలు ఎదుర్కొంటున్నట్లు పరిశోధనలో వెల్లడైంది. కొంత మెరుగుదల ఉన్నప్పటికీ సాంకేతిక పురోగతి తగ్గుముఖం పట్టినట్లు పేర్కొన్నారు. ఈ సమస్యల పరిష్కారానికి దశలవారీగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం అవసరమని సూచించారు. విద్యుత్ రంగంలో నష్టాలను తగ్గించి, సేవా నాణ్యత పెంపుకు ఇది దోహదపడుతుందని వివరించారు. రామయ్య సాధించిన ఈ ఘనతపై సంస్థ ప్రతినిధులు, అధ్యాపకులు అభినందనలు తెలిపారు.

# మినీ డైరీ యూనిట్లకు దరఖాస్తుల ఆహ్వానం

**– అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి**

**– ఎంపీడీవో ఎన్. విజయ్ కుమార్**



**ఎల్కతుర్తి మే 05 (ప్రజాజ్యోతి) :** గ్రామీణ ప్రాంతాల్లో స్వయం ఉపాధి అవకాశాలను ప్రోత్సహించేందుకు బీసీ మరియు ఎస్సీ కార్పొరేషన్ల ఆధ్వర్యంలో మినీ డైరీ యూనిట్ల (రెండు బర్రెలు) ఏర్పాటు కోసం అర్హులైన మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఎల్కతుర్తి మండల ఎంపీడీవో ఎన్.విజయ్ కుమార్ తెలిపారు. బీసీ కార్పొరేషన్ పరిధిలో యూనిట్ ఏర్పాటు చేసుకోవాలనుకునే అభ్యర్థులు మే 10/ 2026 వరకు తమ దరఖాస్తులను సం బంధిత గ్రామపంచాయతీలలో ఆఫ్ లైన్ ద్వారా సమర్పిం చాలని సూచించారు. ఈ పథకం కింద యూనిట్ మొత్తం ఖర్చు రూ.2,00,000 కాగా అందులో 70 శాతం సబ్సిడీగా మిగతా 30% బ్యాంకు రుణంగా అందించబడుతుందని ఇదేవిధంగా ఎస్సీ కార్పొరేషన్ ద్వారా కూడా మినీ డైరీ యూనిట్లకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామని. అర్హులైన లబ్ధిదా రులను గుర్తించి నిర్ణీత గడువులోగా దరఖాస్తులు సమర్పించాలని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

**అర్హతలు:** దరఖాస్తుదారుడు కనీసం 0.10 ఎకరాల సొంత వ్యవసాయ భూమి కలిగి ఉండాలి వయసు 21 నుండి 60 సంవత్సరాల మధ్య ఉండాలి. వార్షిక ఆదాయం రూ.1.50 లక్షల లోపు ఉండాలి. పాడి పరిశ్రమలో అనుభవం ఉండాలి.

**జత పరచవలసిన పత్రాలు:** పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు ఆధార్ కార్డు రేషన్ కార్డు కుల దృవీకరణ పత్రం ఆదాయ ధ్రువీకరణ పత్రం ప్రస్తుత సంవత్సరానికి సంబంధించినవి ఉండాలని తెలిపారు.

## ఆయిల్ ఫామ్ సాగుతో అధిక లాభాలు: గడ్డిపల్లి కేవీకే శాస్త్రవేత్త కిరణ్

తుంగతుర్తి, మే 5,(ప్రజా జ్యోతి): ఆయిల్ ఫామ్ సాగుతో రైతులు అధిక లాభాలు పొందవచ్చని గడ్డిపల్లి కేవీకే శాస్త్రవేత్త శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని డీఆర్ ఫంక్షన్ హాల్ లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా



నిర్వహించిన ఆయిల్ ఫామ్ సాగు విస్తీర్ణంపై అవగాహన కల్పించారు. రైతుల ఆర్థికాభివృద్ధికి ఆయిల్‌ఫామ్ సాగు ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఆయిల్ ఫామ్ సాగుతో నీటిని ఆదా చేయడంతోపాటు అంతర పంటల సాగు ద్వారా మరింత ఆదాయం వస్తుందన్నారు. రైతుల తప్పనిసరిగా పంట మార్పిడి విధానాన్ని పాటించాలన్నారు. ప్రభుత్వం ఆయిల్ ఫామ్ సాగు కోసం సబ్సిడీతో పాటు ప్రోత్సాహం అందిస్తుందన్నారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ సైదులు, ఏడీఏ రమేష్, ఆర్టికల్చర్ ఆఫీసర్ ప్రమిద, ఏవోలు గణేష్, అమీషాబేగం, బాలకృష్ణ, నాగేశ్వర రావు, రైతులు పాల్గొన్నారు.

## సీఐ నుంచి డీఎస్పీగా పదోన్నతీ

### ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన నూతన డీఎస్పీ నరసింహారావు

తుంగతుర్తి, మే 5,(ప్రజా జ్యోతి): తుంగతుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తూ తన సేవలతో ప్రత్యేక గుర్తింపు పొందిన ఆడపు నరసింహారావు తాజాగా డీఎస్పీగా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా నూతన డీఎస్పీ గా బాధ్యతలు



స్వీకరించిన అనంతరం జిల్లా ఎస్పీ నరసింహ, డీఎస్పీ ప్రసన్నకుమార్ ను మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ, డి.ఎస్.పి నూతన డీఎస్పీ కి శుభాకాంక్షలు తెలియజేసి, కొత్త బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తూ శాఖ ప్రతిష్టను పెంచాలని ఆకాంక్షించారు. డీఎస్పీగా పదోన్నతి పొందిన నరసింహారావు మాట్లాడుతూ...తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ కర్తవ్య నిష్ఠతో పనిచేస్తానని తెలిపారు. విధి నిర్వహణలో సహకరించిన పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

## కాంగ్రెస్ బలోపేతానికి అంకిత భావంతో కృషి చేస్తా

### జిల్లా జనరల్ సెక్రెటరీ గా మాన్సింగ్ నాయక్ నియామకం

### పార్టీ అభివృద్ధి, కార్యకర్తల సమన్వయం నా లక్ష్యం

తుంగతుర్తి, మే 5,(ప్రజా జ్యోతి): కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని తాజాగా నియమితులైన కాంగ్రెస్ పార్టీ జిల్లా కమిటీ జనరల్ సెక్రెటరీ మద్దిరాల మండల



పరిధిలోని లాక్య తండా కు చెందిన బానోతు మాన్సింగ్ నాయక్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. పార్టీ పట్ల నమ్మకం ఉంచి ఈ బాధ్యత అప్పగించిన ఉన్నత నాయకత్వానికి, జిల్లా మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి,ఎమ్మెల్యే మందుల సామెల్,తెలంగాణ రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్, జిల్లా అధ్యక్షుడు గుడిపాటి నరసయ్య, ఏఐసీసీ సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి కి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేయడానికి, గ్రామస్థాయి నుండి పట్టణ స్థాయి వరకు కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతానన్నారు. పార్టీ సిద్ధాంతాలను, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం, ప్రభుత్వ విధానాలపై అవగాహన కల్పించడం, యువతను కాంగ్రెస్ వైపు ఆకర్షించడం తన ప్రధాన లక్ష్యాలని పేర్కొన్నారు. అలాగే పార్టీకి కష్టకాలంలో అండగా నిలిచిన కార్యకర్తలకు గుర్తింపు కల్పించే దిశగా కూడా కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, చెవిటి వెంకన్న యాదవ్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలపడాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

## చేనేత కార్మికుల నుండి అక్రమ వసూళ్లు చేసిన వారిపై చర్యలు చేపట్టాలి !

- అర్హులైన ప్రతి కార్మికుడికి సభ్యత్వం అందించాలి
- సభ్యత్వం పొందిన కార్మికులకు ఓటు హక్కు కల్పించాలి
- సభ్యత్వాలు పూర్తయిన తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలి
- మరణించిన కార్మికుల స్థానంలో కుటుంబ సభ్యులకు సభ్యత్వం ఇవ్వాలి
- మోత్కూరు పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు పోచం బిక్షపతి



మోత్కూరు, మే 5 (ప్రజా జ్యోతి): చేనేత కార్మికుల నుండి అక్రమ వసూళ్లు చేసిన మోత్కూరు మండల చేనేత సహకార సంఘం మేనేజర్ వేముల నరసయ్యతో పాటు సంఘంలోని నాయకులపై చర్యలు చేపట్టాలని మోత్కూరు పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు పోచం బిక్షపతి డిమాండ్ చేశారు. మంగళవారం మోత్కూరు పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొని పద్మశాలి నేత కార్మికుల సమస్యల గురించి మాట్లాడారు. చేనేత కార్మికులకు ప్రభుత్వము నుండి మంజూరి అయిన రుణమాఫీ విషయంలో సంఘంలో పనిచేసే కొందరు వ్యక్తులు ఈ మధ్య కాలంలో చనిపోయిన నేత కార్మికునికి నేతన్న బీమా కింద మంజూరైన ఐదు లక్షల రూపాయల విషయంలో సంఘంలో పనిచేసే వ్యక్తులు 40 వేల రూపాయలు అక్రమంగా వసూలు చేశారని ఆరోపించారు. లక్ష రూపాయలు రుణమాఫీ అయిన లబ్దిదారుల నుంచి రూ.6000, రూ.50,000 రుణమాఫీ అయినటువంటి లబ్దిదారుల నుంచి 3000 రూపాయలు, అదే విధంగా త్రిఫ్ట్ పథకం కింద ప్రతి కార్మికుల నుండి 50 రూపాయల నుండి 100 రూపాయలు ప్రతినెల అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నారని తెలిపారు. ఇవ్వని కార్మికులను అసభ్య పదజాలంతో దూషించడం, బెదిరించడం చేస్తున్నారని చెప్పారు. ఈ ముడుపుల విషయంలో జిల్లా కలెక్టర్ చొరవ చూపి విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరినారు. మోత్కూరు చేనేత సహకార సంఘంలో అనేక మంది అర్హులైన చేనేత కార్మికులకు ఇప్పటికీ సభ్యత్వం కల్పించబడలేదనీ , దీని వలన వారు సంఘం కార్యకలాపాలలో పాల్గొనే అవకాశాన్ని కోల్పోయి, ముఖ్యంగా ఎన్నికలలో ఓటు హక్కును వినియోగించుకోలేక పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొంతమంది కార్మికులు 30–40 సంవత్సరాలుగా సభ్యత్వం కోసం ఎదురుచూస్తూ వృద్ధాప్యంలోకి వెళ్లిపోయారని, మరికొందరు సభ్యత్వం పొందకుండానే మరణించారని వాపోయారు. ఇది చేనేత కార్మికులకు జరుగుతున్న తీవ్రమైన సామాజిక అన్యాయం అని అన్నారు. కొందరు వ్యక్తులు తమ ఆధిపత్యాన్ని కొనసాగించేందుకు తమ కుటుంబ సభ్యులు, బంధువులు, పరిచయ వర్గానికే సభ్యత్వాలు కేటాయిస్తున్నారని ఆరోపించారు. దీని వలన ఎన్నికలలో తమ వర్గం వారు మాత్రమే గెలుస్తూ సంఘాన్ని తమ ఆధీనంలో ఉంచుకుంటున్నారని అన్నారు. ప్రభుత్వం అందించే పథకాలు, సబ్సిడీలు, ఇతర ప్రయోజనాలు కూడా కొద్దిమంది చేతుల్లోనే కేంద్రీకృతమవుతూ అర్హులైన కార్మికులకు అందకుండా పోతున్నాయన్నారు. ఈ పథకాల గురించి సరైన సమాచారం ఇవ్వకుండా గోప్యంగా నిర్వహిస్తున్నారనే అనుమానాలు కూడా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. అర్హత కలిగిన ప్రతి కార్మికునికి సభ్యత్వం కల్పిస్తే ప్రశ్నలు ఎదురవుతాయనే ఉద్దేశంతో సభ్యత్వ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించడం లేదని ఆరోపించారు. అర్హులైన ప్రతి చేనేత కార్మికునికి సభ్యత్వం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంతే కాకుండా సభ్యత్వం పొందిన వారందరికీ ఓటు హక్కు కల్పించాలని, సభ్యత్వ ప్రక్రియ పూర్తయిన తరువాతనే సంఘ ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరారు. మరణించిన సభ్యుల స్థానంలో వారి కుటుంబంలోని అర్హులైన వ్యక్తికి వారసత్వ సభ్యత్వం ఇవ్వాలని, చేనేత కార్మికులందరికీ గుర్తింపు కార్డులు జారీ చేయాలనీ, చేనేత కుటుంబాలందరికీ ఫ్యామిలీ కార్డులు జారీ చేసి ఖచ్చితమైన గణాంకాలు నమోదు చేయాలనీ, చేనేత కార్మికులందరికీ ఆరోగ్య భీమా కార్డులు, మరణించిన ప్రతి చేనేత కార్మికునికి రూ.5 లక్షల భీమా పరిహారం, అర్హులైన వృద్ధ చేనేత కార్మికులకు తక్షణమే పెన్షన్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. సమావేశంలో పట్టణ పద్మశాలి సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ వేముల నారాయణ , ప్రధాన కార్యదర్శి జిల్లా రవీందర్ , కోశాధికారి గుర్రం అంబదాసు, సహాయ కార్యదర్శి , పోచం శ్రీను , ప్రచార కార్యదర్శులు పగడాల లక్ష్మి నర్సు , మహేశ్వరం శ్రీను, డైరెక్టర్లు చిట్టిప్రోలు శంభు లింగం , మహేశ్వరం హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## కుంభం ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేలాను నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలి

### సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి

భువనగిరి,మే 5(ప్రజాజ్యోతి): భువనగిరి నియోజకవర్గ నిరుద్యోగ యువతకు,ఒక అద్భుతమైన శుభవార్త.యువత భవిష్యత్తుకు బలమైన పునాది వేయడమే లక్ష్యంగా, కుంభం ఫౌండేషన్ ఆధ్వ ర్యంలో,భువనగిరి లోఅతిపెద్ద "మెగా జాబ్ మేళా"నిర్వహించబోతున్నారు.ఇట్టి జాబ్ మేళా,మే 8,9,10వ తేదీలలో కుంభం ఫౌండేషన్ ఆధ్వ ర్యంలో పట్టణంలోని న్యూ డైమెన్షన్ హైస్కూల్ ప్రాంగణంలో నిర్వహి స్తున్నారు.ఇట్టి జాబ్ మేళా ను భువనగిరి నియోజకవర్గం తొ పాటు ఇతర వాళ్ళు కూడ వినియోగించుకోవాలని తిమ్మాపురం సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి కోరారు.అదే విధంగా కుంభం



ఫౌండేషన్ చైర్మన్,ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి,కూతురు కుంభం కీర్తిరెడ్డి చొరవతో (వన్ మిలియన్,వన్ బిలియన్) సంస్థ ఆధ్వర్యంలో జరిగే ఈ జాబ్ మేళాలో,10వ తరగతి నుంచి ఇంటర్,డిగ్రీ, డిప్లొమా ఐటీఐ,ఇంజనీరింగ్ చదివిన అభ్యర్థులందరికీ అవకాశం ఉందని,సుమారు 20కి పైగా సంస్థలు పాల్గొని,3500కి పైగా ఖాళీలను భర్తీ చేయనున్నట్లు తెలిపారు.ఎంపికైన వారికి వారి నైపుణ్యాన్ని బట్టి నెలకు 12 వేల నుండి 40 వేల రూపాయల వరకు జీతం లభించనుందని తెలిపారు కావున నిరుద్యోగ యువత ఆలస్యం చేయకుండా వెంటనే దరఖాస్తు చేసుకోవాలని పిలుపునిచ్చారు..

## బలగం పెద్దది... గళం చిన్నది..సంకల్పం గొప్పది

### కాంగ్రెస్ జిల్లా నూతన కార్యదర్శిగా కొండగడుపుల శ్రీకాంత్ ఎన్నిక

తుంగతుర్తి, మే 5,(ప్రజా జ్యోతి): జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీ కార్యదర్శిగా కొండగడుపుల శ్రీకాంత్ ఎంపిక కావడం మద్దిరాల మండల కాంగ్రెస్ పార్టీ పార్టీ శ్రేణుల్లో ఆనందాన్ని నింపింది. ఇటీవల ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా కమిటీలో మద్దిరాల మండల పరిధిలోని గుమ్మడవెల్లి గ్రామానికి చెందిన కొండగడుపుల శ్రీకాంత్ జిల్లా సెక్రటరీగా నియామకమయ్యారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ... చిన్న గళం ఉన్నప్పటికీ, పెద్ద బలగంతో, తెలంగాణ రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్ ఆశీస్సులతో ప్రజాసేవలో ముందుంటానని ఆయన స్పష్టం చేశారు.తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు



అప్పగించిన మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, ఎంపీ చామల, ఎమ్మెల్యే సామెల్, తెలంగాణ రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు గుడిపాటి నరసయ్యలకు శ్రీకాంత్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధి కోసం కట్టుబడి పనిచేస్తానని, నాయకత్వం సూచనల మేరకు ముందుకు సాగుతానని పేర్కొన్నారు.
జిల్లా కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసి, మద్దిరాల మండల ప్రజలకు దగ్గరయ్యే విధంగా కార్యాచరణ చేపడతానని శ్రీకాంత్ వెల్లడించారు.

## రాష్ట్ర సహాయ కార్యదర్శిగాఎండీ ఆబెద్ అలీ నియామకం

భువనగిరి,మే 5 (ప్రజాజ్యోతి) తెలంగాణ,మలిదశ ఉద్య మంలో చాలా చురుకైనా పాత్ర పోషించి,యాదాద్రి భువనగిరి,జిల్లా భువనగిరి పట్టణ యువతను ఉద్యమం వైపు మలిపి,తెలంగాణ రాష్ట్ర సాధనకై నడుం బిగించి,ఎన్నో పోరాటాలతో పాటు నిరాహార దీక్షలు,చేసి తెలంగాణ రాష్ట్ర సాధనలో భాగస్వామ్యం అయి తెలంగాణ సిద్ధించే వరకు అహర్నిశలు కృషి చేసి ఆంధ్ర పాలకులను తరిమి కొట్టి జైళ్ల పాలైన తెలంగాణ ఉద్యమ,నాయకులు ఎండీ ఆబెద్ అలీ ని తెలంగాణ ఉద్యమ కారుల రాష్ట్ర సహాయ కార్యదర్శిగా నియమించిన రాష్ట్ర



అధ్యక్షులు పూస శ్రీనివాస్ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ఆబెద్ అలీ మాట్లాడుతు తెలంగాణ ఉద్యమం లో కీలక పాత్ర పోషించిన వారిని ప్రభుత్వం గుర్తించి 250గజాల ప్లాట్ మరియు పెన్షన్ కల్పించాలని కోరారు.అలాగే అప్పటి తెలంగాణ ఉద్యమం లో జేఏసీ చైర్మన్ గా కొనసాగిన ప్రొఫెసర్,,ప్రస్తుత ఎమ్మెల్సి ఉద్యమకారులను గుర్తించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఉద్యమకారులను ఆదుకో వాలని అన్నారు.

## తూకంలో మిలర్ల మోసాన్ని అరికట్టాలి

మోత్కూరు, మే 5 (ప్రజా జ్యోతి): కొనుగోలు కేంద్రాల్లో ఉన్న దాన్యాన్ని యుద్ధ ప్రతిపాదికన కొనుగోలు చెసి, లారీలు గన్ని బ్యాగుల కొరత లేకుండా చూడాలని, తూకంలో మిలర్ల మోసాన్ని అరికట్టాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఎం టౌన్ కమిటీ ఆధ్వర్యంలో మోత్కూర్ మార్కెట్ లో ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మ్యాచర్ వచ్చిన దాన్యాన్ని పంపడానికి లారీలు లేవనే సాకుతో రోజుల తరబడి కొనుగోలు కేంద్రాలలో రైతులు పడిగాపులు పడుతున్న పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. క్వింటాలుకు మూడు నుండి నాలుగు కేజీల తరుగుతీస్తున్న మిల్లు యజమానులపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతులు ప్రశ్నిస్తే తాలుందని, నూక అవుతున్నాయని రకరకాల కారణాలతో రైతులను మోసం చేస్తున్నారని తెలిపారు. దాన్యం కొనుగోలు కేంద్రాలలో దాన్యం పట్టే యంత్రాలు కూడ సరిగా లేవని, రైతులకు మజ్జిగ, ఓవరసిస్ ప్యాకెట్లు ఇవ్వడం లేదని తెలిపారు. ఇప్పటికైనా ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని, రైతులకు కనీస వసతులు కల్పించాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో టౌన్ కార్యదర్శి రాచకొండ రాములమ్మ, టౌన్ కమిటీ సభ్యులు మెతుకు అంజయ్య, కందుకూరి నర్సింహా, టీ రమేష్, అవిశెట్టి రేణుక, జ్యోతి, దేవసరి రవి, కొణతం నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీని నమ్మించి మోసం చేసిన పాలడుగు సర్పంచ్ అంతటి భగవంత్ గౌడ్

మోత్కూరు, మే 5 (ప్రజా జ్యోతి): బిఆర్ఎస్ పార్టీని పాలడుగు సర్పంచ్ అంతటి భగవంతు గౌడ్ నమ్మించి మోసం చేశాడని బి ఆర్ ఎస్ పార్టీ పాలడుగు గ్రామ శాఖ అధ్యక్షులు మర్రిపల్లి చంద్రయ్య ఆరోపించారు. మంగళవారం ఆయన పాలడుగులో విలేకరులతో మాట్లాడుతూ గత



స్థానిక సంస్థల ఎన్నికల్లో పాలడుగు గ్రామ సర్పంచ్ భగవంతు తను నమ్మిన కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇవ్వనప్పుడు బిఆర్ఎస్ పార్టీ అక్కున చేర్చుకొని తన కొడుకు మరిపెల్లి శేఖర్ కి వచ్చిన టికెట్ కూడా వదులుకొని మరి 168 ఓట్ల మెజార్టీతో గెలిపించామని అన్నారు. గెలిచిన తర్వాత బిఆర్ఎస్ పార్టీని మోసం చేసి కాంగ్రెస్ పార్టీలో చేరడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు. ఇలాంటి మోసపూరిత రాజకీయ వ్యక్తులను ప్రజలు గమనిస్తున్నారనీ , వచ్చే ఎంపిటిసి ఎన్నికల్లో తగిన బుద్ధి కాంగ్రెస్ పార్టీకి పాలడుగు బిఆర్ఎస్ పార్టీ చెబుతుందని హెచ్చరించారు. ఆయన వెంట బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి కొంపెల్లి అంజయ్య, బోడిగ మల్లేష్, కొంపల్లి మల్లేష్ ఉన్నారు.

## సామాన్యులకు టికెట్లు కేటాయించడం వల్లనే టీవీకే గెలుపు !

మోత్కూరు, మే 5 (ప్రజా జ్యోతి): సామాన్యులకు టీవీ కే పార్టీ అధినేత



విజయ్ టికెట్లు కేటాయించడం వల్లనే తమిళనాడులో ఆ పార్టీ ప్రభంజనం సృష్టించి విజయ్ ముఖ్యమంత్రి అయ్యే అవకాశాలు దక్కాయని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దామరోజు వీరాచారి అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జయలలిత శకం, స్టాలిన్ , బిజేపీ అన్ని పార్టీలు విజయ్ స్థాపించిన పార్టీని ఏమి చేయలేకపోయాయని అన్నారు. తమిలనాట ప్రజలు తిరుగులేని నాయకుడిని ఎన్నుకున్నారని హర్షం వ్యక్తం చేశారు. ప్రజలు కొత్తదనం కోరుకున్నారని, అప్పట్లో ఎన్.టీ.రామారావు, ఇప్పుడు విజయ్ పార్టీ దేశంలోనే అతిపెద్ద గెలుపు అన్నారు. ప్రజాస్వామ్యంలో ఇది మరుపురాని ఘట్టం అన్నారు. మార్పు అనేది ఓటుతోనే సాధ్యమని తమిళనాడు ప్రజలు నిరూపించారని అన్నారు. ప్రజాస్వామ్యంలో ఎప్పుడు ఎమి జరుగుతుందో ఎవరు ఊహించలేరు అని, ఇందుకు టీవీకే పార్టీ గెలుపే నిదర్శనం అని ఆయన పేర్కొన్నారు.

## కష్టపడిన వారిని కాంగ్రెస్ గుర్తిస్తుంది: చెవిటి వెంకన్న యాదవ్

తుంగతుర్తి, మే 5,(ప్రజా జ్యోతి): కాంగ్రెస్ పార్టీలో కష్టపడే వారికి గుర్తింపు ఉంటుందనడానికి ఇటీవల ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా కమిటీల నియామకమే ఒక నిదర్శనమని



తెలంగాణ రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్ అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీలో ప్రజాస్వామిక వాతావరణం ప్రజల కోసం పనిచేసే పార్టీ నాయకులు ఎవరికైనా ఉన్నత పదవులను అందేలా చేస్తుందన్నారు.జిల్లా కమిటీలో నియామకమైన ప్రతి కార్యకర్త గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయికి ఎదగడం అభినందనీయమన్నారు. ప్రతి ఒక్కరూ వారి వారి పరిధిలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. జిల్లా కమిటీలో నియామకమైన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు.

# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

– పంట పై రసాయానాలను విచక్షణాయుతంగా వినియోగించాలి




**మెండోరా( ప్రజా జ్యోతి )మే 5** మెండోరా మండల కేంద్రంలో ప్రాంతీయ చెరుకు మరియు వరి పరిశోధన స్థానం రుద్రూర్ శాస్త్రవేత్తలు వ్యవసాయ శాఖ సమన్వయంతో మెండోరా (గ్రామం & మండలం) లోని రైతు వేదిక యందు రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఎం సాయి చరణ్, కీటక శాస్త్రవేత్త, రైతులు పురుగు-తెగుళ్ల మందులను విచక్షణయుతంగా పిచికారీ చేయాలని సూచించారు. వేపనూనె, అజాడిరక్తిన్ మందులను పంటలపై పురుగుల గుడ్ల సమూహాలను, తొలి దశ లార్వలను నివారణకు ఉపయోగించాలని, లింగాకార్షక బుట్టలను ఉపయోగించి పురుగుల ఉధృతిని గుర్తించి, సమగ్ర సస్య రక్షణ చర్యలను చేపట్టాలని తెలిపారు. పురుగులు ఆర్థిక పరిమిత స్థాయిని దాటినప్పుడు ఆఖరి అస్త్రం గా మాత్రమే రసాయన మందులు వినియోగించాలని సూచించారు. యూరియా సిఫారసు చేసిన మోతాదులోనే వినియోగించాలని, నానో యూరియా వాడకం పెంచాలని సూచించారు. ఎస్. వైష్ణవ్, మండల వ్యవసాయ అధికారి, రైతులు ప్రభుత్వం సూచించిన, మార్కెట్ లో గిరాకి ఉన్న రకాలను సాగు చేయాలని, సేంద్రియ వ్యవసాయం గురించి చర్చించారు. కే. ముత్యం రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్, వేల్పూర్, రైతులు నాణ్యమైన విత్తనాలను ఉపయోగించి, అందుబాటులో ఉన్న ఆధునిక విధానాలను ఉపయోగిస్తూ అధిక దిగుబడి మరియు నికర ఆదాయం సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో మెండోరా వ్యవసాయ విస్తరణ అధికారి – టి. సంధ్య రేఖ, గ్రామ సర్పంచ్ – బి. ప్రమోద్, ఉపసర్పంచ్ – ఎమ్. రాజేశ్వర్, కోడిచర్ల గ్రామ సర్పంచ్ -వి. శ్రీనివాస్, శివ కేశవ ఎఫ్. పి. ఓ చైర్మన్ -ఎన్. సాయి రెడ్డి, రైతులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

### పశ్చిమ బెంగాల్లో దీది దరిద్రమైన పాలనకు టాటా బాయ్ బాయ్

# చెప్పి బిజెపికి అమోఘమైన విజయాన్ని అందించిన బెంగా ప్రజలు

– బాన్సువాడ నియోజకవర్గ నాయకులు కోనేరు శశాంక్



**కోటగిరి, మే 5, ప్రజాజ్యోతి.** భారతదేశమంత ఎదురుచూస్తున్న నరేంద్ర మోడీ, అమిత్షాలపై నమ్మకంతో ప్రజలు మరో మూడు రాష్ట్రాల్లో బిజెపికి అధికారం అందించారని అన్నారు. బిజెపి నెక్స్ట్ టార్గెట్ తెలంగాణ రాష్ట్రం అని అందుకోసమే ఈనెల 10వ తారీఖున హైదరాబాదులో ప్రధాని నరేంద్ర మోడీ ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నారని ఈ కార్యక్రమానికి బిజెపి శ్రేణులు పెద్ద ఎత్తున తరలిరావాలని కోనేరు శశాంక్ కోరారు. పశ్చిమబెంగాల్, అస్సాం, పుదుచ్చేరి లో బిజెపి పార్టీ సాధించిన అఖండ విజయానికి వర్షం వ్యక్తం చేస్తూ కోటగిరి మండల కేంద్రంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు ఏముల నవీన్ ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ నియోజకవర్గ బిజెపి నాయకులు కోనేరు విశ్వశాంతి ముఖ్య అతిగా పాల్గొన్నారు. కోనేరు శశాంక్ ఆధ్వర్యంలో కార్యకర్తలకు, ప్రజలకు మిఠాయిలు పంచిపెట్టారు. బాణ సంచాలు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బిజెపి బాన్సువాడ నియోజకవర్గ నాయకులు కోనేరు శశాంక్ మాట్లాడుతూ.... పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో దిది దరిద్రమైన పాలన కు బై బై చెప్పి ప్రజలు స్పష్టి పలికారని కేంద్రంలో అద్భుతమైన పరిపాలన చేస్తున్న నరేంద్ర మోడీ, అమిత్ షాలపై నమ్మకంతో బిజెపికి అమోఘమైన విజయాన్ని అందించారని అన్నారు. బిజెపి నెక్స్ట్ టార్గెట్ తెలంగాణ రాష్ట్రమే అని అందుకోసమే ఈనెల 10వ తారీఖున హైదరాబాదులో భారీ సభ ఏర్పాటు చేయనున్నట్లు ఈ సభకు ప్రధాని నరేంద్ర మోడీ రానున్నట్లు తెలిపారు. బిజెపి కార్యకర్తలు ఈ సభలో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు ఏముల నవీన్ మాట్లాడుతూ... పశ్చిమ బెంగాల్లో మమతా బెనర్జీ అరాచక పాలనకు ప్రజలు బుద్ధి చెప్పారని అక్కడి ప్రజలపై బిజెపి కార్యకర్తలపై జరుగుతున్న దాడులను చూసి ప్రజలు మమత బెనర్జీకి ఓటుతో బుద్ధి చెప్పారని అన్నారు. భారతీయ జనతా పార్టీ సిద్ధాంతకర్త పార్టీ వ్యవస్థాపకుడు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ సొంత రాష్ట్రంలో బిజెపి జెండా ఎగరటం దేశవ్యాప్తంగా పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపిందని అన్నారు. అస్సాం లో హిమంత బిశ్వ శర్మ ఆధ్వర్యంలో బీజేపీ పార్టీ మూడవసారి విజయ దుందుభి మోగించిందని హర్షం వ్యక్తం చేశారు. అస్సాం,పుదుచ్చేరి, పశ్చిమ బెంగాల్ లో బిజెపికి విజయం అందించిన ప్రతి ఒక్క కార్యకర్తకు ఓటర్లకు కోటగిరి మండలం బిజెపి పార్టీ తరఫున ధన్యవాదాలు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో సైతం బిజెపి పార్టీ జెండాను ఎగరవేసేందుకు ప్రతి కార్యకర్త సిద్ధంగా ఉన్నామని నరేంద్ర మోడీ అమిత్ షా లు తెలంగాణ రాష్ట్రంపై ప్రత్యేక దృష్టి సారించి భారతీయ జనతా పార్టీ జెండాను ఎగరవేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో బిజెపిని బలపరిచేందుకు ఈనెల 10వ తారీఖున హైదరాబాదులో నిర్వహించే సభకు నరేంద్ర మోడీ వస్తున్నారని కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు కోనేరు శశాంక్,మండల అధ్యక్షులు ఏముల నవీన్ సీనియర్ నాయకులు మోహన్ రావు హొగీర్ రావు దేశాయ్ జనరల్ సెక్రటరీ సాయి కుమార్ గౌడ్,వడ్ల శ్యామ్ మండల ఉపాధ్యకులు బోనిగే శ్యామ్ ,బూత్ అధ్యక్షులు కోయిగుర్ సాయిలు , మామిడి శ్రీనివాస్ ,నాగరాజు, మామిడి సాయిలు బీజేవైఎం మండల అధ్యక్షులు గుంజరి జగదీష్, రుద్రూర్ మండల అధ్యక్షులు ఆలపాటి హరి కృష్ణ సోషల్ మీడియా ఇంచార్జి దుబాస్ మహేష్ కార్యకర్తలు కర్నె రాజు నరేష్,ప్రశాంత్,సంఘని వినోద్ ,మదరి శివ ,రుద్ర గజేందర్ తదితరులు పాల్గొన్నారు.

### ఉపాధి హామీ చట్టాన్ని

# నిర్వీర్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం

– సీపీఐ (ఎం-ఎల్) మాస్ లైన్ (ప్రజా పంథా) బోధన్ డివిజన్ సహాయ కార్యదర్శి మల్లేష్



**రుద్రూర్, మే 5 (ప్రజా జ్యోతి) :** ఉపాధిహామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని సీపీఐ (ఎం-ఎల్) మాస్ లైన్ (ప్రజా పంథా) బోధన్ డివిజన్ సహాయ కార్యదర్శి బి.మల్లేష్ పేర్కొన్నారు. రుద్రూర్ మండలంలోని రాణంపల్లి గ్రామంలో ఉపాధి హామీ పనులు జరుగుతున్నటువంటి ప్రదేశాన్ని సీపీఐ (ఎం-ఎల్) మాస్ లైన్ ప్రజాపంత పార్టీ, ఏఐపీకేఎంఎస్ ల ఆధ్వర్యంలో మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ.. ఉపాధిహామీ పనులు చేస్తున్నటువంటి కార్మికులకు కనీసం మంచినీటి సౌకర్యం కూడా లేదని, మండుతున్న ఎండల నుండి రక్షణ కోసం టెంట్ లాంటి ఏర్పాట్లు లేవుని, ఏవైనా దెబ్బలు తగిలితే గాయాలయితే ఫస్ట్ ఎయిడ్ కోసం ఎలాంటి ఏర్పాట్లు లేవని అన్నారు. పనిచేసే కార్మికులకు పనిముట్లు కూడా ఇవ్వడం లేదని పేర్కొన్నారు. వీటిని చూసి పరిశీలించిన తర్వాత పనిచేస్తున్న కార్మికులకు వారం వారం బట్వాడాలు రాక తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని, వారి కూలీలను ప్రతి వారం ఒకసారి చెల్లించాలని, అదేవిధంగా టెంట్లు మంచినీరు ఫస్ట్ ఎయిడ్ బాక్స్ పనిముట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ ఉపాధి హామీ పనులకు అయ్యే ఖర్చులను గతంలో కేంద్ర ప్రభుత్వము 90% ఇచ్చేదని కానీ దాన్ని 60 శాతానికి తగ్గించిందని రాష్ట్ర ప్రభుత్వాలు గతంలో 10 శాతం మాత్రమే చెల్లించేవని కానీ దాన్ని 40 శాతానికి పెంచిందని దీని మూలంగా రాష్ట్రాల వద్ద నిధుల కొరతతో పనులు జరగక ఈ ఉపాధి హామీ పనులను నిర్వీర్యం చేయాలని చూస్తుందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో అశోక్, నాగేష్, గంగాధర్, మీరా తదితరులు పాల్గొన్నారు.

# పోరాటానికి మారుపేరు నూర్జహాన్

– సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి నన్నేసాబ్



**రుద్రూర్, మే 5 (ప్రజా జ్యోతి) :** సీఐటీయూ నిజామాబాద్ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ నూర్జహాన్ అకాల మృతి కార్మిక వర్గానికి తీరని లోటు అని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి నన్నేసాబ్ అన్నారు. మంగళవారం రుద్రూర్ పీహెచ్ సీలో నూర్జహాన్ సంతాప సభను సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తలు నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి నన్నేసాబ్, ఆశా యూనియన్ రుద్రూర్ మండల కార్యదర్శి వాణి మాట్లాడుతూ.. పోరాటానికి మారుపేరు నూర్జహాన్ అని, ఆశా కార్యకర్తల సమస్యలపై అలుపెరగని పోరాటం చేసిన పోరాట వనితని కొనియాడారు. నూర్జహాన్ ఆశయ సాధన కోసం ఆమె చూపిన పోరు బాటలో నడుస్తామని తెలిపారు. ఈ సంతాప సభలో వైద్య సిబ్బంది, ఆశా యూనియన్ రుద్రూర్ మండలాధ్యక్షురాలు భూలక్ష్మి, నాయకులు నిర్మల, నాగమణి, రంజన, రాధ, బాలమణి, ఉదయలక్ష్మి, ప్రవళిక, పుష్ప, గంగామణి, మాధవి తదితరులు పాల్గొన్నారు.

# బాధిత వ్యాపారులకు అండగా షబ్బీర్ అలీ!






**కామారెడ్డి ప్రతినిధి మే 05. (ప్రజాజ్యోతి)** కామారెడ్డి ఇందిరా చౌక్ అగ్నిప్రమాద బాధితులకు తెలంగాణ ప్రభుత్వ సలహాదారులు మహ్మద్ అలీ షబ్బీర్ తక్షణ సాయం అందించి తన ఉదారతను చాటుకున్నారు. ముఖ్య అంశాలు:క్షేత్రస్థాయి పరిశీలన: ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని సందర్శించి, 21 మంది బాధితులను వ్యక్తిగతంగా పరామర్శించారు. తక్షణ ఆర్థిక సాయం: ప్రభుత్వ సాయం కంటే ముందే, మానవత్వంతో తన సొంత నిధుల నుండి ఒక్కో బాధితునికి 8,000 చొప్పున మొత్తం 1.70 లక్షల నగదు పంపిణీ చేశారు. భరోసా: "ప్రభుత్వం మీకు తోడుగా ఉంటుంది" అని ధైర్యం చెబుతూ, పరిహారం త్వరగా అందేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఆపదలో ఉన్నవారికి అండగా నిలిచిన షబ్బీర్ అలీ పై స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

### జక్రాన్‌పల్లి సబ్ స్టేషన్‌లో 0.8 మెగావాట్ల

# సోలార్ ప్లాంట్‌ను ప్రారంభించిన సీఎండి





**జక్రాన్‌పల్లి , మే 5 (ప్రజా జ్యోతి)** నిజామాబాద్ సర్కిల్ లో టీజీ ఎన్పీడీసీఎల్ ద్వారా స్థాపించబడిన తొలి సౌర విద్యుత్ ప్లాంటు సేవలను సీఎం డి కర్నాటి వరుణ్ రెడ్డి ప్రారంభించారు. మంగళవారం నిజామాబాద్ సర్కిల్ డిచ్పల్లి డివిజన్ పరిధిలోని 33/11 కెవి జక్రాన్ పల్లి సబ్ స్టేషన్ లో 0.8 మెగావాట్ సౌర విద్యుత్ ప్లాంటును మంగళవారం టీజీ ఎన్పీడీసీఎల్ సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డి ప్రారంభించారు . ఈ సందర్భంగా సిఎండి మాట్లాడుతూ..0.8 మెగావాట్ (ఏసి) సామర్థ్యం గల గ్రౌండ్ మౌంటెడ్ సౌర ఫోటో వోల్టాయిక్ విద్యుత్ ప్లాంటు ఏప్రిల్ 11న సాంకేతికంగా చార్జ్ చేసి విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించామని చెప్పారు నిరంతర విద్యుత్ ఉత్పత్తి కొనసాగేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు అత్యవసర పరిస్థితుల్లో పట్టణ పిడర్లకు విద్యుత్ సరఫరా చేయగల సామర్థ్యం ఉంటుందని కాలుష్య రహిత గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి అవుతుందని చెప్పారు . విద్యుత్ గ్రిడుకు సుమారు 43 అంపియర్లు లోడ్ ఇంజెక్ట్ చేస్తున్నామని చెప్పారు . పునరుత్పాదక శక్తి వినియోగాన్ని పెంచుతూ పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి టిజిఎన్పిడిసిఎల్ ముందడుగు వేస్తుందని వివరించారు . ఈ కార్యక్రమంలో ఎస్ ఈ / కన్స్ట్రక్షన్ / నిజామాబాద్ డి వెంకటరమణ , డి ఈ / ఆపరేషన్స్ / డిచ్ పల్లి హరిచంద్ , ఏడీఈలు తోట రాజశేఖర్ , ఆర్ బాలేష్ కుమార్ , కె నటరాజ్ , బాలచందర్ , ఏఈలు డి ప్రవీణ్ కుమార్ , ఏ కాశీనాథ్ , సాయిలు , భవిత , ఎం ఆర్ టి ఆపరేషన్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# పాల్వంచ పీపీసీని సందర్శించిన జిల్లా కలెక్టర్



**కామారెడ్డి ప్రతినిధి మే 05. (ప్రజాజ్యోతి)** మంగళవారం జిల్లా కలెక్టర్ పాల్వంచ మండలంలోని పీఏసీఎస్ మాచారెడ్డి పరిధిలో కొనసాగుతున్న పాల్వంచ పీపీసీ వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రంలో వరి కొనుగోలు ప్రక్రియ కొనసాగుతుండగా, ఒక లారీ లోడింగ్ పూర్తయినట్లు పరిశీలించారు. జిల్లా కలెక్టర్ డీసీవో, డీఎంసీఎస్, డీసీఎస్ఓ అధికారులకు తూకం ప్రక్రియను వేగవంతం చేయాలని, రైతుల ధాన్యం త్వరితగతిన కొనుగోలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే సరిపడా రవాణా సౌకర్యాలు కల్పించి, రైస్ మిల్లుల వద్ద వాహనాల అన్‌లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పీపీసీల వద్ద అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించాలని, వరి కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించాలని సూచించారు. వరి కొనుగోలు పూర్తిగా ఎఫ్ఏక్యూ నిబంధనల ప్రకారం చేపట్టాలని, ధాన్యసేతు యాప్‌లో కొనుగోలు వివరాలను నమోదు చేయాలని, రిజిస్టర్లను ఎప్పటికప్పుడు నవీకరించాలని తెలిపారు. అలాగే కేటాయించిన రైస్ మిల్లులకు మాత్రమే ధాన్యాన్ని తరలించాలని, అన్‌లోడింగ్ అనంతరం వెంటనే ట్రక్ చిట్స్ తీసుకురావాలని, ట్యాబ్ ఎంట్రీలను ఆలస్యం చేయకుండా పూర్తి చేయాలని ఆదేశించారు. తూకం వేసిన ధాన్యం, ధాన్య కుప్పలను వర్షాల నుండి రక్షించేందుకు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ), డీసీవో, డీసీఎస్ఓ, డీఎంసీఎస్, ఎంఎస్ఓ, ఫీల్డ్ ఆఫీసర్, తహసీల్దార్, డీటీసీఎస్, ఏఈఓ, సర్పంచ్, కార్యదర్శి, పీపీసీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

### ఉపాధి హామీ

# కూలీలకు అల్పాహారం పంపిణీ



**రుద్రూర్, మే 5 (ప్రజా జ్యోతి) :** రుద్రూర్ మండల కేంద్రంలోని చెరువులో ఉపాధి హామీ పనులు నిర్వహిస్తున్న కూలీలకు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇందూరు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో మంగళవారం అల్పాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఇందూరు సునీత చంద్రశేఖర్, ఉప సర్పంచ్ షేక్ నిస్సార్, కర్క అశోక్, వార్డు మెంబర్లు ఆమంద్ వెంకటేష్ , శివ, నాయకులు బర్ల చిట్టి, వడ్ల నరేష్, ఇందూర్ కార్తీక్, సాయి లక్ష్మణ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### అయ్యప్ప ఆలయంలో

# మాసపూజ అన్నదాన సత్రం

– అన్నదాన కార్యక్రమం నిర్వహించిన అయ్యప్ప ఆలయ కమిటీ



**ప్రజా జ్యోతి, బాల్కొండ** బాల్కొండ గ్రామానికి చెందిన పల్లికొండ సునంద శ్రీవర్ధన్ లు అన్నదాతలు గా వ్యవహరించారు. ఆలయ పూజారి గణేష్ జోషి ఆధ్వర్యంలో పూజాకార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు అన్నిసౌకర్యాలు కల్పించారు. ఆలయాకమిటి అధ్యక్షులు మల్లెపూల శ్రీనివాస్ గౌడ్, మాజీ ఆలయ చైర్మన్ సి హెచ్ కిషన్, ఉపాధ్యక్షులు జనార్దన్, కోశాధికారి అంబటి నవీన్, కార్యదర్శి రవీన్ ప్రసాద్, కమిటి సభ్యులు మెడికల్ నరేందర్, లింగాగౌడ్,తౌట్ గంగాధర్, బూసం సత్యనారాయణ, సాయినాథ్, కోటగిరి రమేష్,శ్రీకర్, కుందారపు శ్రీనివాస్,శ్యామ్ నర్సయ్య, అర్జున్, శ్రీపాదసంతోష్, శ్రీతేజ్, నితిన్,తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసిన షబ్బీర్ అలీ




**కామారెడ్డి ప్రతినిధి మే 05. (ప్రజాజ్యోతి)** కామారెడ్డి పట్టణంలో ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో భాగంగా, షబ్బీర్ అలీ నివాసం వద్ద ఉన్న చౌక ధరల దుకాణంలో "ఇంద్రమ్మ చీరల పంపిణీ కార్యక్రమం" ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అలీ లబ్ధిదారులకు స్వయంగా చీరలు అందజేశారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ,కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తోంది. ప్రతి కుటుంబానికి అండగా నిలబడి, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడం మా ప్రభుత్వ ధ్యేయం. ఇంద్రమ్మ చీరల వంటి పథకాలు కేవలం వస్త్రాలు ఇవ్వడం మాత్రమే కాదు, ప్రతి మహిళకు గౌరవాన్ని అందించడమే లక్ష్యం, అని తెలిపారు. అదేవిధంగా రాష్ట్రంలో అమలవుతున్న వివిధ అభివృద్ధి మరియు సంక్షేమ పథకాల గురించి ప్రస్తావిస్తూ, ఇంద్రమ్మ ఇండ్లు, 2బిహెచ్‌కే గృహాలు, పెన్షన్ పథకాలు, రైతులకు మద్దతు -- ఇలా ప్రతి వర్గానికి ఉపయోగపడే విధంగా ప్రభుత్వం పనిచేస్తోంది. కామారెడ్డి జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేస్తాం," అని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్, మాజీ డీసీసీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు సందీప్, మాజీ పట్టణ అధ్యక్షులు పండ్ల రాజు, కౌన్సిలర్లు షేరు, అన్వార్, వాజీద్, సిద్దిక్, గంప ప్రసాద్ తదితరులతో పాటు ఆర్డిఓ, ఎమ్మార్వో, మున్సిపల్ కమిషనర్ సహా పలువురు అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

### నిజాంపేట్‌లో భక్తి

## ఉత్సాహంతో వైభవంగా ఎల్లమ్మ బోనాలు

### – బోనమెత్తిన మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మ దేవేందర్ రెడ్డి



**మెదక్ (ప్రజాజ్యోతి ) 05 మే :** మెదక్ జిల్లా నిజాంపేట్ మండల కేంద్రంలో రేణుక ఎల్లమ్మ ఆలయ ఉత్సవాలు గౌడ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహిస్తు న్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఎల్లమ్మ తల్లి బోనాల కార్యక్రమంలో మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మ దేవేందర్ రెడ్డి పాల్గొని మహిళలతో కలిసి బోనం ఎత్తుకుని ఎల్లమ్మ తల్లికి సమర్పించారు. ఈ సందర్భంగా పద్మదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.రాష్ట్రంలో వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని, రైతులు సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు.ఈ ఈ కార్యక్రమంలో నిజాంపేట్ బీఆర్ఎస్ మండల, పార్టీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షులు నాగరాజు, పీఏసీఎస్ చైర్మన్ బాపురెడ్డి, మాజీ ఎంపీపీ సంపత్, మాజీ ఎంపీటీసీ వెంకటస్వామి మండల కో-ఆప్షన్ మాజీ సభ్యుడు అబ్దుల్ ఆజీజ్, నాయకులు స్వామిగౌడ్, దయాకర్, రాములు, వెల్దుర్తి శ్రీకాంత్ గౌడ్,నాయిని లక్ష్మణ్, సదా శివలింగం,బండారి తిరుమల్, నాయిని వెంకటేశం, పంపరి శివ, బన్నీగౌడ్, బీఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షుడు రంజిత్ గౌడ్, గౌడ సంఘం సభ్యులు, భక్తులు తదితరులు ఉన్నారు.

## పంటల సమస్యలకు శాస్త్రీయ పరిష్కారాలు

### – రైతుల ముంగిటకే శాస్త్ర విజ్ఞానం







**వెల్దుర్తి (ప్రజాజ్యోతి) మే 05:** వెల్దుర్తి మండలం హస్తలాపూర్ గ్రామంలో "రైతు ముంగిట శాస్త్రవేత్తలు" కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు మహాదేవప్ప మరియు పుష్పవల్లి పాల్గొని రైతులకు పంటల సాగు, ఆధునిక వ్యవసాయ పద్ధతులు, ఎరువుల వినియోగం, నీటి నిర్వహణ వంటి కీలక అంశాలపై విలువైన సూచనలు, సలహాలు అందజేశారు.రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆత్మీయంగా తెలుసుకుని, వాటికి శాస్త్రీయ పరిష్కారాలను వివరించారు. ఈ సందర్భంగా రైతులు తమ సందేహాలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నరసింహారెడ్డి, వ్యవసాయ అధికారి ఝాన్సీ, ఏఈఓ సాయి కిరణ్, అలాగే గ్రామానికి చెందిన రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బాల్యానికి భరోసా.. హక్కులకు రక్షణ!

### – సంరక్షణ కేంద్రాల తీరు మెరుగుపడాలి – కమిషన్ చైర్‌పర్సన్ సీతాదయాకర్ రెడ్డి





**నర్సాపూర్, మే 05 (ప్రజాజ్యోతి)** రాష్ట్రంలో బాలల హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోంది.. సంరక్షణ కేంద్రాల పనితీరు మరింత మెరుగుపడాలని తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఛైర్‌పర్సన్ సీతా దయాకర్ రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం కమిషన్ సభ్యులతో కలిసి ఆమె నర్సాపూర్, శివంపేట ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించారు. ముందుగా వీరికి అదనపు కలెక్టర్ నగేష్ స్వాగతం పలికారు. పట్టణంలోని 'వికాసం' వికలాంగుల పునరావాస కేంద్రాన్ని సందర్శించగా, ఓ వికలాంగ చిన్నారి పరిస్థితిని చూసి ఆమె చలించిపోయారు. చిన్నారికి శస్త్రచికిత్స చేయించి వైకల్యాన్ని సరిచేయాలని, పౌష్టికాహారంతో పాటు మెరుగైన విద్యనందించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం 'భవిత' కేంద్రాన్ని సందర్శించి, చిన్నారులకు ఆటపాటలతో నైపుణ్యాలు నేర్పడంపై హర్షం వ్యక్తం చేశారు. శివంపేటలోని బేతని ఆశ్రమాన్ని కమిషన్ బృందం తనిఖీ చేసింది. చైర్‌పర్సన్ సీతా దయాకర్ మాట్లాడుతూ.. బాలల హక్కుల ఉల్లంఘనలు, దాడులపై కమిషన్ ఉక్కుపాదం మోపుతుందని స్పష్టంగా చెప్పారు. ప్రతి ఆరు నెలలకోసారి సంరక్షణ కేంద్రాల పనితీరును సమీక్షిస్తామని అన్నారు. పర్యటనలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని హేమ భార్గవి, తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్, స్థానిక సీఐ జాన్ రెడ్డి, ఎస్ఐ రంజిత్ రెడ్డి, రామయంపేట్ సిడిపిఓ స్వరూప, డిసిపిఓ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

### యుక్త వయస్సులో

## గుండెపోటు నివారణ పై అవగాహన







**ములుగు, మే 5 (ప్రజా జ్యోతి)** ప్రస్తుత పరిస్థితులలో యువకుల్లో ఎక్కువగా గుండెపోటు రావడం తో యువకుల తల్లిదండ్రులకు ఆందోళన కలిగిస్తోంది, గుండె పోటు నివారణపై సిద్దిపేట జిల్లా ములుగు మండల కేంద్రంలోని అటవీ కళాశాల మరియు పరిశోధనా సంస్థలో మంగళవారం యువ వయస్సులో గుండెపోటు నివారణ అనే అంశంపై ఆరోగ్య అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగ వెల్లూరు సీఎంసీకి చెందిన ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ మురళీధర్ బాబి హాజరై విద్యార్థులకు గుండె సంబంధిత వ్యాధులపై మంచి సమాచారాన్ని, సూచనలను అందజేశారు. భారతదేశంలో గుండె సంబంధిత వ్యాధుల వల్ల పెరుగుతున్న మరణాల రేటు యువతలో గుండెపోటు పెరుగుతున్న ధోరణి వంటి అంశాలను ప్రస్తావిస్తూ కొలెస్ట్రాల్ ప్రభావం, దీనితోపాటు మధుమేహం మానసిక ఒత్తిడి శారీరక సామర్థ్య లోపం గుండె ఆరోగ్యం పై ప్రభావాన్ని చూపుతోందని, ఏపీ జెనెటిక్స్ పాత్రను సులభంగా అర్థమయ్యే విధంగా వివరించారు. గుండెపోటు నివారణ కోసం తీసుకోవలసిన జాగ్రత్తలు వివరిస్తూ ఆరోగ్యకరమైన జీవనశైలి,నియమిత వ్యాయామము, ఒత్తిడి నియంత్రణ వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగపడే హార్ట్ ఎటాక్ కిట్టును విద్యార్థులకు అందజేసి ఎలా వినియోగించాలో చూపించారు. అటవీ కళాశాల డీన్ (×ఖీూ) ప్రవీణ మాట్లాడుతూ డాక్టర్ బాబి సూచించిన విధంగా ఆరోగ్య పరిరక్షణ చర్యలు విద్యార్థులు తమ జీవితంలో అమలు చేస్తూ సమాజానికి అవసరపడేలా అవగాహనను కల్పించాలని సూచించారు. అనంతరం డాక్టర్ మురళీధర్ బాబీని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పేదల పిల్లలకు పెద్ద కలలు నిజం చేసే ప్రభుత్వ విద్యాలయలు

### – జూనియర్ కళాశాలలో ఇంటర్ ఫస్ట్ ఇయర్ అడ్మిషన్లు ప్రారంభం: ప్రిన్సిపాల్ శ్రీనివాసులు






**వెల్దుర్తి (ప్రజాజ్యోతి) మే 05:** ప్రభుత్వ జూనియర్ కళాశాలలు విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తున్న విద్యాలయాలు. నాణ్యమైన విద్యను అందిస్తూ, సాధారణ కుటుంబాల విద్యార్థులకు ఉన్నత చదువుల దిశగా మార్గదర్శకంగా నిలుస్తున్నాయి. అనుభవజ్ఞులైన అధ్యాపక బృందం, పద్ధతిగా నిర్వహించే తరగతులు, ప్రభుత్వ పర్యవేక్షణలో సాగుతున్న విద్యా విధానం విద్యార్థుల్లో క్రమశిక్షణతో పాటు ప్రతిభను పెంపొందిస్తుంది.వెల్దుర్తి మండల కేంద్రంలోని శ్రీమతి రాయరావు సరస్వతి మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2025-26 విద్యాసంవత్సరానికి ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర అడ్మిషన్లు మే 8 నుంచి ప్రారంభం కానున్నట్లు ప్రిన్సిపాల్ బి. శ్రీనివాసులు తెలిపారు. కళాశాలలో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ గ్రూపుల్లో తెలుగు మరియు ఇంగ్లీష్ మీడియంలో ప్రవేశాలు కల్పించబడతాయని ఆయన వెల్లడించారు.మే 31 వరకు దరఖాస్తులు స్వీకరించబడతాయని, జూన్ 1 నుంచి తరగతులు ప్రారంభమవుతాయని, జూన్ 30తో మొదటి విడత ప్రవేశాలు ముగుస్తాయని తెలిపారు. ఇంటర్మీడియట్ మార్కుల మెమో ఆధారంగా తాత్కాలికంగా అడ్మిషన్ పొందవచ్చని, అయితే ఒరిజినల్ ఎస్ఎస్సీ సర్టిఫికెట్ మరియు ట్రాన్స్‌ఫర్ సర్టిఫికెట్ సమర్పించిన తర్వాతే ప్రవేశం ఖరారు అవుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరే విద్యార్థులు తప్పనిసరిగా ఆధార్ సంఖ్యను సమర్పించాల్సి ఉంటుందని, అలాగే మత్తు పదార్థాల వినియోగాన్ని నిరాకరిస్తూ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కలిసి యాంటీ డ్రగ్స్ అఫిడవిట్ ఇవ్వాల్సి ఉంటుందని అన్నారు. అడ్మిషన్లకు సంబంధించి మరింత సమాచారం కోసం కళాశాల అధ్యాపకులు మరియు నాన్-టీచింగ్ సిబ్బందిని సంప్రదించాలని సూచించారు.

## పొద్దుదీరుగుడు విత్తనాలు వెంటనే కొనుగోలు చేయాలి

### – సిపిఎం పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య

**గజ్వేల్ మే 05 (ప్రజా జ్యోతి):** పొద్దు దీరుగుడు విత్తనాలు వెంటనే కొనుగోలు చేసి రైతు కుటుంబాలను ఆదుకోవాలని సిపిఎం పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం గజ్వేల్ పట్టణంలోని మార్కెట్ యార్డ్ మూడు షెడ్లలో నెల రోజుల క్రితం పోసిన పొద్దు తిరుగుడు విత్తనాలను వెంటనే కొనుగోలు చేయాలన్నారు.సిపిఎం పార్టీ గజ్వేల్ మండల కమిటీ ఆధ్వర్యంలో మార్కెట్ యార్డ్ ను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గజ్వేల్ మార్కెట్ యార్డ్ లో నెల రోజుల క్రితం పోసిన పొద్దుదీరుడు విత్తనాలను కొనుగోలు చేయడం లేదని జిల్లాస్థాయి అధికారులకు మాట్లాడిన మా చేతుల్లో ఏమి లేదంటూ ప్రభుత్వంతోటి మాట్లాడుకుండంటూ సమాధానాలు ఇస్తున్నారు.రైతుల పట్ల చిన్నతనంగా వ్యవహరిస్తుందని రైతులు అప్పులు చేసి వ్యవసాయం చేసి, పంట పండించిన తర్వాత మార్కెట్కు తీసుకొని వస్తే కనీసం ధాన్యం కొనే పరిస్థితి లేదని రైతుల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యాన్ని విడాలని డిమాండ్ చేశారు.ఎకరాకు పొద్దుదీరుగుడు పంట ఎనిమిది నుంచి పది క్వింటాలు పండిన, కేవలం 6 క్వింటాళ్లు 60 కిలోలు మాత్రమే కొనుగోలు చేయాలని నిబంధనలు పెట్టడం రైతులను మోసానికి గురి చేయడమేనని అన్నారు. నెల రోజులుగా కొనుగోలు చేయకపోవడంతో గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న రైతులు మధ్య దళారులకు అమ్మి క్వింటాలకు మూడు నుంచి ఐదువేల రూపాయల నష్టానికి గురవుతున్నారు.రైతుల పట్ల ప్రభుత్వానికి ఉన్న ప్రేమ ఇంతేనా అని ప్రశ్నించారు.మద్దతు ధర పెట్టి పొద్దుదీరుడు విత్తనాలు వెంటనే కొనుగోలు చేయాలని మార్కెట్ యార్డ్ ను ఖాళీ చేయించాలని అన్నారు. ఇప్పటికే గ్రామాల్లో వరి ధాన్యం రెడీగా ఉందని మార్కెట్లో ఖాళీ ప్రదేశం లేక తీసుకురావడం లేదని ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని పొద్దుదూరు విత్తనాలను వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిచో రైతులను సమీకరించి ఆందోళన పోరాటాలు రూపొందిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి రంగారెడ్డి, నాయకులు ప్రవీణ్ పొట్టేల స్వామి వెంకట రాములు నర్సింలు ఆంజనేయులు భాస్కరు రాములు శ్రీనివాస్ యాదగిరి కనకయ్య తదితరులు పాల్గొన్నారు.



## నెల గడుస్తున్న కల్లాల్లోనే ధాన్యం

- వానొస్తే ధాన్యం నీటిలోకేనా?
- కొనుగోలు కేంద్రాలలో ఏర్పాటు కానీ మౌలిక వసతులు
- లారీలు రాక రైతుల ఎదురుచూపులు
- రైతులంటే ఇంత చిన్నచూపా అంటున్న రైతులు
- అధికారుల అలసత్వం పై రైతుల ఆగ్రహం



**కొండపాక మే 5( ప్రజా జ్యోతి):-** ధాన్యం కుప్పలుగా పేరుకుపోయినా కొనుగోలు మాత్రం ముందుకు కదలట్లేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. "నెల రోజులు దాటిపోయింది గానీ ఒక్క గింజ కూడా ఎత్తుకెళ్లలేదు... ఇదేనా రైతు పట్ల ప్రభుత్వ శ్రద్ధ?" అంటూ మండిపడుతున్నారు. కొనుగోలు కేంద్రాల్లో మౌలిక వసతుల పరిస్థితి మరీ దారుణంగా ఉందని రైతులు చెబుతున్నారు. తగిన గోదాములు లేవు, కప్పేందుకు తార్పులు సరిపోవడం లేదు, తాగునీరు, కూర్చోడానికి సౌకర్యాలు కూడా లేవని వాపోతున్నారు, రాత్రిళ్లు చలిలో రైతులే తమ ధాన్యానికి కాపలా కాస్తూ గడుపుతున్నారు.ఇంకా పెద్ద సమస్య వర్షం. ఏ క్షణంలోనైనా వాన పడితే పొలాల్లో నుంచి తెచ్చిన ధాన్యం మొత్తం నీటిపాలవుతుందనే భయం రైతులను వెంటాడుతోంది. "ఒక వాన పడితే మా శ్రమ అంతా పోతుంది... ఎవరూ పట్టించుకోవట్లేదు" అని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా కొనుగోలు కేంద్రాలకు లారీలు కూడా సమయానికి రావడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. ధాన్యం సిద్ధంగా ఉన్నా రవాణా సదుపాయం లేక రోజులు తరబడి అక్కడే నిల్వ ఉండిపోతోందని చెబుతున్నారు. దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారుల నిర్లక్ష్య వైఖరిపై అన్నదాతలు తీవ్రంగా మండిపడుతున్నారు. "అన్నదాతలు అంటే ఇంత అలుసా? మేము కష్టపడి పండిస్తే ఇలానే వదిలేస్తారా?" అంటూ ప్రశ్నిస్తున్నారు. వెంటనే కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేసి, అవసరమైన సౌకర్యాలు కల్పించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## వరి కొనుగోలు చేయకపోతే రాజీవ్ రహదారి దిగ్బంధం

### – వంటేరు ప్రతాప్ రెడ్డి హెచ్చరిక



**కొండపాక మే 5 (ప్రజా జ్యోతి):-** కొండపాక మండలం దుద్దెడ గ్రామంలోని వరి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. వరి ధాన్యం కొనుగోలు ఆలస్యం అవుతుండడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రైతు వారోత్సవాల పేరుతో పంటలు కొనుగోలు చేయకుండా పండుగలు చేయడం దారుణమని, కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సమస్యలను పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. కొనుగోలు కేంద్రాల్లో గన్ని బ్యాగులు లేకపోవడం, లారీలు రాకపోవడం, తేమశాతం పేరుతో కోతలు విధించడం వల్ల రైతులు నష్టపోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణం వరి ధాన్యాన్ని ఎలాంటి ఆంక్షలు లేకుండా కొనుగోలు చేయాలని, లేకపోతే వరి ధాన్యంతో రాజీవ్ రహదారిని దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు.

### కన్నుల పండుగగా

## జాతర బండ్ల ఊరేగింపు





**టేక్మాల్ (ప్రజాజ్యోతి) మే 5:** భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఉత్సవాలు మూడు రోజులుగా అంగరంగ వైభవంగా ఆలయ కమిటీ చైర్మన్ ఉప్పు బస్వరాజ్, వైస్ చైర్మన్ ఘటంగారి ఈశ్వరప్ప ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్నాయి. ఇందులో భాగంగా మంగళవారం రోజున జాతర బండ్లు ఊరేగింపు అత్యంత ప్రధానమైన భక్తి భరితమైన ఘట్టం, బండ్ల ఊరేగింపు కార్యక్రమాన్ని చూడటానికి పరిసర ప్రాంతాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సన్నాయి డప్పులు, బ్యాండ్ మేళాలకు యువకులు, నృత్యం చేశారు. చూపరులకు కనులవిందుగా ఆనందాన్ని కలిగించాయి.

## పట్టణాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దాలి

### – పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక దృష్టి
### – పుర'కమిషనర్ సాయికుమార్...!



**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)** పట్టణాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా మున్సిపల్ సిబ్బంది పనిచేయాలని కమిషనర్ చెరుకు సాయికుమార్ ఆదేశించారు. మంగళవారం ఆయన మున్సిపల్ కార్యాలయంలో స్వచ్ఛ కార్మికులతో సమావేశమై, పారిశుద్ధ్య నిర్వహణపై కీలక సూచనలు చేశారు. అనంతరం మున్సిపల్ చైర్‌పర్సన్ మచునూరి లక్ష్మితో కలిసి పట్టణంలోని 4, 5వ వార్డుల్లో పర్యటించారు. వీధి వీధినా తిరుగుతూ పారిశుద్ధ్య పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఎప్పటికప్పుడు చెత్తను తొలగించాలని, డ్రైనేజీల నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు పకడ్బందీగా నిర్వహించాలి

### - కలెక్టర్ దీపక్ తివారి



**వికారాబాద్ ప్రతినిధి మే 05(ప్రజా జ్యోతి) :** జిల్లాలో వరిధాన్యం కొనుగోలు ప్రక్రియను నిబంధనల ప్రకారం పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అధికారులకు ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కొనుగోలు కేంద్రాలను త్వరితగతిన ప్రారంభించి రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సేవలు అందించాలని సూచించారు. రైతులు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ధాన్యాన్ని తీసుకురావాలని, కేంద్రాలలో త్రాగునీరు, నీడ, తూకం యంత్రాలు, ప్యాడి క్లీనర్లు, గొనె సంచులు వంటి సౌకర్యాలు అందుబాటులో ఉంచాలని తెలిపారు. ధాన్యాన్ని వెంటనే తూకం వేసి ఆలస్యం లేకుండా కొనుగోలు చేయాలని, తద్వారా రైతులు వేచి ఉండే పరిస్థితి రాకుండా చూడాలని పేర్కొన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని తక్షణమే మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని కూడా ఆయన ఆదేశించారు. సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా రాజ్ కుమార్ నియామకం

### - తనపై నమ్మకంతోనే ఈ బాధ్యతలు అప్పగించారు
### - ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు చెప్పిన సర్పంచ్ రాజ్ కుమార్



**తాండూరు మే 5 ప్రజా జ్యోతి :** కాంగ్రెస్ పార్టీ తాండూరు మండల అధ్యక్షుడుగా కరణ్ కోట్ సర్పంచ్ రాజ్ కుమార్ కు మరోసారి అవకాశం దక్కింది. తాండూరు మండలం కరన్ కోట్ గ్రామ సర్పంచ్ రాజ్ కుమార్ కు మండల పార్టీ అధ్యక్ష పదవి దక్కడంతో పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్తేజం నెలకొంది. మంగళవారం రోజు తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఆదేశాలమేరకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ద్వారా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్ష నియామకాలను అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు లోబడి పార్టీ కోసం నిరంతరం పని చేస్తున్న తనపై నమ్మకంతో మరోసారి కాంగ్రెస్ పార్టీ తాండూరు మండల అధ్యక్ష పదవిని తనకు అప్పగించడంలో తాండూరు ఎమ్మెల్యే కృషి ఫలితమే అని చెప్పారు. పార్టీ సిద్ధాంతాలకు లోబడి కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడంలో అందరి సహకారం తీసుకుంటాన్నారు. అదేవిధంగా పార్టీ అధిష్టానం సూచనల మేరకు గ్రామీణ స్థాయి నుండి మండల స్థాయి వరకు పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని గుర్తు చేశారు. రానున్న స్థానిక సంస్థల( ఎంపీటీసీ,జెడ్పీటీసీ ) ఎన్నికలతో పాటు సార్వత్రిక ఎన్నికల నాటికి కాంగ్రెస్ పార్టీని శక్తివంతమైన పార్టీగా తీర్చిదిద్దుతానని చెప్పారు. ఇందుకోసం పార్టీ సీనియర్ల సూచనలను సైతం తీసుకుంటానని అన్నారు.

## వర్ధ నగర్ నూతన అసోసియేషన్ కమిటీ



**రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి :** మన్సూరాబాద్ డివిజన్‌లో వర్ధ నగర్ నూతన కమిటీ అసోసియేషన్ ఏర్పడిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. కాలనీ అభివృద్ధికి నూతన కమిటీ సభ్యులు ఐక్యంగా పనిచేయాలని కోరుతూ, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి సహకారంతో కాలనీ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మనసురాబాద్ డివిజన్ పోచబోయిన జగదీష్ యాదవ్ బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు కాలనీ నూతన అధ్యక్షులు భీమ్ సింగ్ అంజయ్య గౌడ్ జక్కుల నరసింహ శ్రీశైలం యాదవ్ నరేష్ యాదవ్ నగేష్ లక్ష్మారెడ్డి కాలనీ వాసులు నాయకులు మరియు సభ్యులు పాల్గొన్నారు.

## మహిళల ఆర్థిక సాధికారతకు తోడ్పాటు ఇందిరా మహిళా శక్తి క్యాంటిన్ ప్రారంభం

### - మోండా డివిజన్ వెస్ట్ మారేడ్‌పల్లిలో ఎమ్మెల్యే శ్రీగణేష్ ప్రారంభం





**బోయిన్ పల్లి, మే5.(ప్రజా జ్యోతి) :** కంటోన్మెంట్ నియోజకవర్గంలోని మోండా డివిజన్ వెస్ట్ మారేడ్‌పల్లిలో సాయి సాత్విక్ మహిళా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి క్యాంటిన్ను కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ మంగళవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. మహిళా సంఘాల ద్వారా ఉపాధి అవకాశాలు పెంచుతూ, వారిని వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మార్చడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. క్యాంటిన్‌ను ఏర్పాటు చేసిన మహిళా సంఘ సభ్యులను ఎమ్మెల్యే అభినందిస్తూ, వారి ప్రయత్నాలు ఇతర మహిళలకు ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బోయిన్‌పల్లి సర్కిల్ డీసీ డాకూనాయక్, మెప్మా కోఆర్డినేటర్ యాదయ్య, అర్బన్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ సుధాకర్ రావు, కాంగ్రెస్ నాయకులు సంతోష్ యాదవ్, బద్రీనాథ్ యాదవ్, వైష్ణవి యాదవ్, ధనలక్ష్మి, శేఖర్ ముదిరాజ్, శ్రీనాథ్, రషీద్ తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యాన పంటలతో రైతులకు అధిక లాభాలు





### - కలెక్టర్ దీపక్ తివారీ

**వికారాబాద్ ప్రతినిధి, మే 5 (ప్రజా జ్యోతి) :** ఉద్యాన పంటల సాగుతో రైతులు అధిక లాభాలు సాధించేలా ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ సూచించారు. కలెక్టరేట్‌లో నిర్వహించిన రైతు వారోత్సవాల సందర్భంగా ఆయిల్ ఫామ్ సాగు ప్రభుత్వ పథకాలపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యాన పంటలను ప్రోత్సహిస్తోందని, జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగు విస్తరణకు అధికారులు కృషి చేస్తున్నారని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. పండ్లు, పూలు, కూరగాయల సాగుపై దృష్టి పెట్టి ఆదాయం పెంచుకోవాలని సూచించారు. అలాగే భూసార పరీక్షలు చేసి పంటలు వేయాలని, నానో యూరియా, డీఏపీ వాడకంపై అవగాహన పెంచుకోవాలని చెప్పారు. వరి కొనుగోలు కేంద్రాలు వారం రోజుల్లో ప్రారంభమవుతాయని, జూన్‌లో జొన్నల కొనుగోలు కేంద్రాలు కూడా ఏర్పాటు చేస్తామని తెలిపారు. అవగాహన సదస్సులో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వెంకటాచారి, జిల్లా వ్యవసాయ అధికారి రాజా రత్నం, ఉద్యానవన, పట్టు పరిశ్రమల జిల్లా అధికారి సత్తార్, మార్కెట్ కమిటీ చైర్మన్ లు చాపల శ్రీనివాస్, మహేందర్ రెడ్డిలతో పాటు వ్యవసాయ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# తాండూరులో డబుల్ ఇండ్లపై స్వచ్ఛంద సంస్థ పెత్తనం!

### - ఇండ్ల కేటాయింపులో అవకతవకలు
### - జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేసిన బిజెపి నాయకులు

**తాండూరు మే 5 ప్రజా జ్యోతి :** తాండూరు పట్టణ పేద ప్రజలకు మంజూరు చేయనున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ బాధ్యతలు ఓ స్వచ్ఛంద సంస్థకు అప్పగించడంతో బిజెపి నాయకులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీలో పారదర్శకత లేదని ఆ సంస్థ నిర్ణయాలు సరైనవిగా కావని అట్టి బాధ్యతల నుంచి స్వచ్ఛంద సంస్థలు వెంటనే తప్పించాలని తాండూరు బిజెపి నాయకులు వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారిని కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బిజెపి సీనియర్ నాయకుడు మాజీ ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా, పలువురు బిజెపి నాయకులు మాట్లాడుతూ ఎన్నో ఎండ్లుగా ఎదురు చూస్తున్న పట్టణ పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ బాధ్యతలు ఒక ప్రైవేట్ సంస్థ మైనార్టీ వర్గానికి ఇవ్వడం చట్ట రిత్యా నేరమని గుర్తు చేశారు. దీని కోసం తాండూరు పట్టణ ప్రజలందరూ కూడ అయోమయానికి గురి అవుతున్నారని గుర్తు చేశారు.

డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ఎంపిక ప్రక్రియను పూర్తిగా రద్దుచేసి అధికారుల సమక్షంలో ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. ఇట్టి విషయాన్ని జిల్లా కలెక్టర్కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు గుర్తించారు.




ఇట్టి కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ ముదిరాజ్,రాష్ట్ర మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి సాహూ శ్రీలత, జిల్లా దిశా సభ్యులు అంతారం లలిత, తాండూరు బిజెపి పట్టణ అధ్యక్షుడు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ నాగారం మల్లేశం, జిల్లా కార్యదర్శి బంటారం భద్రేశ్వర్, కౌన్సిలర్ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షుడు బండారు శ్రీకాంత్,పట్టణ ఉపాధ్యక్షుడు దోమ కృష్ణ తదితరులు ఉన్నారు.

# కొత్తూరు మున్సిపాలిటీని సుందరంగా తీర్చిదిద్దుతాం

- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ - రూ.కోటి 30 లక్షలతో ఐమాక్స్ లైట్లు, పార్కు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే శంకర్







**కొత్తూర్ మే 05 (ప్రజా జ్యోతి) :** కొత్తూరు మున్సిపాలిటీని సుందరంగా తీర్చిదిద్దుతానని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు.మంగళవారం కొత్తూరు మున్సిపాలిటీలో చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్ ఆధ్వర్యంలో నగరాభివృద్ధి నిధుల నుండి రూ.80 లక్షలతో పార్క్ అభివృద్ధి పనులకు,రూ.50 లక్షలతో కొత్తూరు మునిసిపాలిటీలో ఐమాక్స్ లైట్ల పనులకు చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్ తో కలిసి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు.అనంతరం ఎమ్మెల్యే మునిసిపాలిటీ సాధారణ సమావేశంలో పాల్గొని పలు అభివృద్ధి పనులపై,మరియు వేసవి దృష్ట్యా త్రాగునీటి సమస్యలపై చర్చించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ఎన్ బాలాజీ,వైస్ చైర్మన్ డోలి రవీందర్,కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జండగూడెం సుదర్శన్ గౌడ్, మున్సిపల్ ఏఈ నరేష్,టౌన్ ప్లానింగ్ అధికారి హబీబున్నిసా,కౌన్సిలర్స్ పి మాధవి గోపాల్,సి చంద్రకళ రాజేందర్ గౌడ్,కోస్గి శ్రీనివాస్,పి సోమ్లా నాయక్,జె అనిత శ్రీనివాస్,వి హేమ దేవేందర్ ముదిరాజ్, కమ్మరి జయమ్మ జనార్ధన్ చారి, మాదారం నర్సింహా,బి ప్రసన్నలత యాదయ్య, సర్పంచ్ల సంఘం జిల్లా అధ్యక్షుడు కొమ్ము కృష్ణ,మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్,నందిగామ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కుమారస్వామి గౌడ్,మాజీ మండల అధ్యక్షులు హరినాథ్ రెడ్డి,జంగ నరసింహ,కర్రోళ్ల సురేందర్,ఎమ్మె సత్తయ్య, ఆంజనేయులు గౌడ్,చిల్కమర్రి నరసింహ,తిగాపూర్ ఆంజనేయులు,అంజి నాయక్,నరసింహ గౌడ్,సుమన్,మునిసిపల్ మేనేజర్లు,సీనియర్ అసిస్టెంట్ లు,జూనియర్ అసిస్టెంట్ లు,మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ ఉత్తర బ్రహ్మ అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం



**అబ్దుల్లాపూర్ మెట్టు మే 05(ప్రజాజ్యోతి) :** హయత్ నగర్ లోని ఆర్టీసీ సూపర్వైజర్స్ కాలనీలో శ్రీశ్రీశ్రీ ఉత్తర బ్రహ్మ అభయాంజనేయ స్వామి విగ్రహవాహన ధ్వజస్తంభ ప్రతిష్ట మహాకుంభాభిషేక మహోత్సవ కార్యక్రమాలు ఈనెల 4వ తేదీ నుండి నేటి వరకు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ అధ్యక్షులు బేతన బొట్ల కృష్ణ శర్మ తెలిపారు. ఈ క్రమంలో నేడు అభయాంజనేయ స్వామి వారి విగ్రహ ప్రతిష్టాపన, అభిషేక కార్యక్రమాలు, ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవం ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పుణ్య మహోత్సవ కార్యక్రమానికి భక్తులు దాతలు తమ వంతు విరాళంగా 10 రూపాయల నుండి లక్ష రూపాయల వరకు అందించడం జరిగిందన్నారు. ఈ పుణ్య కార్యక్రమానికి విరాళాలు అందించిన భక్తులందరిపై ఉత్తర బ్రహ్మ అభయాంజనేయ స్వామి వారి చల్లని ఆశీస్సులు ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

ఈ పుణ్య మహోత్సవ కార్యక్రమంలో ఆర్టీసీ సూపర్వైజర్స్ కాలనీ భక్తులే కాకుండా పరిసర ప్రాంతాల భక్తులు కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు కావాలన్నారు. శ్రీశ్రీశ్రీ జగద్గురు ఆదిశంకరాచార్య హంపి విరూపాక్ష పీఠాధీశ్వరులు శ్రీశ్రీశ్రీ విద్యారణ్య భారతి మహాస్వామి వారు కార్యక్రమానికి విచ్చేసి నారాయణ స్మరణ పూర్వక ఆశీర్వచనములను ప్రసాద వితరణ చేస్తారని, నేడు ఉదయం 3 గంటలకు బ్రహ్మీ ముహూర్తమున గురువుగారి కర కమలములతో ఆంజనేయస్వామి యంత్ర స్థాన, ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ కార్యదర్శి తుర్కపల్లి సూర్య ప్రకాష్ చారి, ఉపాధ్యక్షురాలు నూకల శాంత కుమారి, సహాయ కార్యదర్శి తుర్కపల్లి సదానంద చారి, కోశాధికారి జాటోత్ విజయ, కార్యవర్గ సభ్యులు తుర్కపల్లి మాధవి, అనిత కుమారి, ఆర్టీసీ సూపర్వైజర్స్ కాలనీ అధ్యక్షులు శంబాల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# మియాపూర్‌లో బీజేపీ నాయకుల సంబరాలు

- గుండె గణేష్ ముదిరాజ్
- రానున్న రోజుల్లో తెలంగాణలోనూ పాగా వేస్తాం

**శేరిలింగంపల్లి, మే 05 (ప్రజాజ్యోతి) :** బెంగాల్ లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ విజయ దుందుభి మోగించి, అధికారం లోకి రావడం పట్ల శేరిలింగంపల్లి నియోజకవర్గంలోనీ ఉమ్మడి మియాపూర్ డివిజన్ కు చెందిన బిజెపి నాయకులు టపాసులు కాల్చి, మిఠాయిలు పంచుకుని సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షుడు ఆకుల లక్ష్మణ్, గుండె గణేష్ ముదిరాజ్ లు మాట్లాడుతూ... దేశంలో మోడీ పాలనను చూసి జనం బీజేపీ పార్టీ కి పట్టం కట్టారని, ఇక ముందు ఏ రాష్ట్రంలో ఎన్నికలు జరిగినా ఇవే ఫలితాలు వాటాయని తెలిపారు. బెంగాల్ లో అరాచక పాలనకు చరమ గీతం పాడి, కమలానికి పట్టం కట్టిన అక్కడి ప్రజలకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామని, అక్కడి ప్రజలకు విముక్తి కలిగిందన్నారు. అవినీతి పాలకులకు ఇక నుండి రాజకీయ జీవితం ఉండదని, తెలంగాణలోనూ రాబోయే ఎన్నికల్లో బీజేపీ అధికారం లోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## ఎమ్మెల్యే టీఆర్ఆర్‌ని కలిసిన సిఐ కొండల్ రెడ్డి



**పరిగి, మే 05 (ప్రజాజ్యోతి):** పరిగికి బదిలీ పై వచ్చిన నూతన సిఐ కొండల్ రెడ్డి మంగళవారం ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి వారి హైదరాబాద్‌లోని నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కొండల్ రెడ్డి కి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా పరిగి నియోజకవర్గంలో శాంతి భద్రతలు పరిరక్షణలో పోలీస్ శాఖ కీలక పాత్ర పోషించాలని సూచించారు.

## బషీరాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పట్లోళ్ల రాజవర్ధన్ రెడ్డి



**బషీరాబాద్ మే 05 ప్రజా జ్యోతి :** బషీరాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడుగా తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అధికారికంగా మంగళవారం రోజు నియమకాలను నియమిస్తూ ప్రకటించారు జీవన్గి గ్రామానికి చెందిన పట్లోళ్ల రాజవర్ధన్ రెడ్డి బషీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నియమించారు. ఈ సందర్భంగా రాజా వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ నా మీద నమ్మకంతో మండల అధ్యక్ష పదవి అప్పజెప్పినందుకు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డికి వికారాబాద్ డిస్ట్రిక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులకు, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులకు యువ నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మండలంలో సీనియర్ జూనియర్ అని తేడా లేకుండా ప్రతి ఒక్కరిని కలుపుకొని ముందుకు వెళ్తానని పార్టీ బలోపేతానికి కృషిచేసి మండలంలో కాంగ్రెస్ పార్టీని మరింత ముందుకు తీసుకువెళ్తానని రాజవర్ధన్ రెడ్డి తెలిపారు.

## జనాభా గణన-2027 శిక్షణ ముగింపు...

### - 11 నుంచి హౌస్ లిస్టింగ్ ప్రక్రియ ప్రారంభం



**పరిగి, మే 05 (ప్రజా జ్యోతి) :** పరిగి పురపాలక సంఘం ఆధ్వర్యంలో జనాభా గణన-2027 కార్యక్రమానికి సంబంధించి ఎన్యూమరేటర్లు సూపర్వైజర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమం మూడో రోజు విజయవంతంగా ముగిసింది. ఈ శిక్షణ కార్యక్రమం పరిగి జెడ్పీహెచ్ఎస్ నంబర్-1 పాఠశాలలో మే 2 నుండి 5 వరకు (ఆదివారం సెలవు మినహా) నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చార్జ్ ఆఫీసర్‌గా మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య, అదనపు చార్జ్ ఆఫీసర్ నరేష్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ దశరథం, టెక్నికల్ అసిస్టెంట్ అలాగే ఫీల్డ్ ట్రైనర్లు రాజేష్ రాథోడ్, శ్రీనివాస్ పాల్గొని శిక్షణ అందించారు. కార్యక్రమంలో సూపర్వైజర్లు, ఎన్యూమరేటర్లు కూడా హాజరయ్యారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, జనగణన-2027లో భాగంగా పరిగి పురపాలక పరిధిలో 54 హౌస్ లిస్టింగ్ బ్లాకులు (హెచ్ఎల్బి) లు) ఏర్పాటు చేయగా, 59 మంది ఎన్యూమరేటర్లు, 10 మంది సూపర్వైజర్లు విధులు నిర్వర్తించనున్నారు. హౌస్ లిస్టింగ్ ప్రక్రియ మే 11 నుండి జూన్ 9 వరకు కొనసాగనున్నట్లు తెలిపారు. జనాభా గణనను విజయవంతంగా నిర్వహించేందుకు ప్రతి సిబ్బంది సమన్వయంతో పని చేయాలని అధికారులు సూచించారు.

## ఈ నెల 10న ప్రధాని నరేంద్ర మోడీ సభను విజయవంతం చేయండి

### మహిళా మోర్చా అధ్యక్షురాలు వైజయంతి



**రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి:** సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో ఈనెల 10న ప్రధాని నరేంద్ర మోడీ పర్యటన సందర్భంగా, అలాగే బీజేపీ మూడు రాష్ట్రాల్లో సాధించిన విజయాన్ని పురస్కరించుకుని కొత్తపేట డివిజన్‌లో మహిళా మోర్చా ఆధ్వర్యంలో రంగోలి, చాయ్ పే చర్చ కార్యక్రమం నిర్వహించారు. మహిళా మోర్చా అధ్యక్షురాలు వైజయంతి నాయకత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, మహిళా కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా సామ రంగారెడ్డి, నాయకోటి పవన్ కుమార్ తదితరులు హాజరై, మోదీ నాయకత్వంపై ప్రజల విశ్వాసమే విజయానికి కారణమని తెలిపారు. మహిళా సాధికారతకు ప్రభుత్వం చేస్తున్న కృషిని ప్రశంసిస్తూ, 10వ తేదీ బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు మహిళా మోర్చా అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# ప్రతి మూడు నెలలకు ఒకసారి జాబ్ మేళా నిర్వహిస్తాం..

నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం..
జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా.

కరీంనగర్ బ్యూరో, మే 5( ప్రజాజ్యోతి ) కరీంనగర్ జిల్లాలో ప్రతి మూడు నెలలకు ఒకసారి జాబ్ మేళా నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా పేర్కొన్నారు. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తామన్నారు. జిల్లా కేంద్రంతో పాటు ఇతర ప్రాంతాల్లో మూడు నెలలకో సారి జాబ్ మేళాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా కరీంనగర్ కలెక్టరేట్ కాంప్లెక్స్‌లో మంగళవారం నిర్వహించిన మెగా జాబ్ మేళాను జిల్లా కలెక్టర్ పర్యవేక్షించారు. జాబ్ మేళా నిర్వహణ తీరుపై అధికారులను వివరాల లను తెలుసు కున్నారు. ఎంతమంది యువతీ యువకులు వచ్చారు.. ఏ కంపెనీ అవకాశం కల్పించారు అని ఆరా తీశారు.. వసతుల కల్పన పై వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు అందరూ సమన్వయంతో జాబ్ మేళాను విజయవంతంగా నిర్వహించారని ప్రశంసించారు. రాబోయే రోజుల్లోనూ ఇదే స్ఫూర్తితో మరిన్ని జాబ్ మేళాలను ఏర్పాటు చేద్దామని పేర్కొన్నారు. కరీంనగర్ జిల్లాలో ఉద్యోగులకు వివిధ కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని వారి ఆర్థిక అభ్యున్నతికి తోడ్పడుతామని జిల్లా తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మెగా జాబ్ మేళాకు అనూహ్య స్పందన..

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల





కార్యక్రమంలో భాగంగా కరీంనగర్ కలెక్టరేట్ కాంప్లెక్స్‌లో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన మెగా జాబ్ మేళాకు అనూహ్య స్పందన లభించింది. కరీంనగర్, రాజన్న సిరిసిల్ల జిల్లాలకు చెందిన నిరుద్యోగ యువతీ యువకులు భారీ సంఖ్యలో తరలివచ్చి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారు. జిల్లా కలెక్టర్ నేతృత్వంలో వివిధ శాఖల అధికారుల సమన్వయంతో జాబ్ మేళాను అత్యంత పకడ్బందీగా నిర్వహించారు. హాజరైన అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని కూలర్లు, తాగునీటి వసతి కల్పించగా, టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేపట్టి అభ్యర్థులకు ఉపశమనం కల్పించారు. ఈ జాబ్ మేళాలో హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ కంపెనీలతో పాటు కరీంనగర్‌కు చెందిన స్థానిక కంపెనీలు కూడా పాల్గొన్నాయి. ఐటీ, నాన్-ఐటీ, హెల్త్‌కేర్, ఆర్గానిక్, డైరీ, అగ్రికల్చర్ తదితర రంగాలకు చెందిన సుమారు 90 కంపెనీలు నియామక ప్రక్రియను నిర్వహించాయి. కరీంనగర్, రాజన్న సిరిసిల్ల జిల్లాల నుంచి దాదాపు 3,000 మంది యువతీ యువకులు హాజరుకాగా, వారిలో 997 మంది వివిధ ఉద్యోగాలకు ప్రాథమికంగా ఎంపికయ్యారు. మరో 478 మందిని వివిధ కంపెనీలు తక్షణమే ఉద్యోగాలకు ఎంపిక చేయగా, త్వరలో వారికి నియామక పత్రాలు అందజేయనున్నారు. అభ్యర్థుల సౌకర్యార్థం మొత్తం 95 స్టాల్స్ ఏర్పాటు చేయడమే కాకుండా, సందేహాలు నివృత్తి చేసేందుకు ప్రత్యేక హెల్ప్‌డెస్క్‌ను ఏర్పాటు చేశారు. అధికారులు, సిబ్బంది సమన్వయంతో ప్రశాంత వాతావరణంలో మెగా జాబ్ మేళా విజయవంతంగా ముగిసింది.

ఈ కార్యక్రమంలో ఆర్డీవో కే. మహేశ్వర్, జిల్లా ఉపాధి కల్పన అధికారి తిరుపతిరావు, డివైఎస్ఓ శ్రీనివాస్ గౌడ్, పరిశ్రమల శాఖ జీఎం సాల్మన్ రాజు, పీడీ మెప్మా స్వరూపరాణి, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి తదితర అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఫిట్ ఇండియా స్ఫూర్తితో ప్రజల ఆరోగ్యానికి ప్రాధాన్యత:

కేంద్ర మంత్రి బండి సంజయ్

కరీంనగర్ బ్యూరో,మే 5 ( ప్రజాజ్యోతి ) నగర ప్రజల ఆరోగ్యం, శారీరక దృఢత్వానికి ప్రాధాన్యత ఇస్తూ కరీంనగర్ నగరంలో మరిన్ని ఓపెన్ జిమ్ములను ఏర్పాటు చేస్తున్నామని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు.

అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన వ్యాయామ పరికరాలను పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోది i పిలుపునిచ్చిన ఫిట్ ఇండియా మూవ్‌మెంట్ స్ఫూర్తితో ప్రజల ఆరోగ్య రక్షణ కోసం ఓపెన్ జిమ్ములను ఏర్పాటు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ సదుపాయాలను సద్వినియోగం చేసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకో వాలని కోరారు.

నగర వ్యాప్తంగా మరో 30 ఓపెన్ జిమ్ములను ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. ప్రస్తుతం వాటి అభివృద్ధి పనులు కొనసాగుతు





కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలోని 4వ మరియు 53వ డివిజన్లలో మంత్రి బండి సంజయ్ పర్యటించారు. 53వ డివిజన్ ఖార్కనగడ్డ, 4వ డివిజన్ దుర్షేడ్ ప్రాంతాల్లో నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ , డిప్యూటీ మేయర్ సునీల్ రావు స్థానిక కార్పొరేటర్లు కొంపెల్లి స్వేతా రమన్, రవీందర్‌లతో కలిసి కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ నాల్కో కు చెందిన సీఎస్ఆర్ నిధులతో ఏర్పాటు చేసిన రెండు ఆధునిక ఓపెన్ జిమ్ములను ప్రారంభించారు. చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు తమ దైనందిన జీవనశైలిలో వ్యాయామాన్ని భాగం చేసుకోవా లని, ముఖ్యంగా యువత ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలని సూచించారు.వ్యాయామాన్ని అలవాటుగా మార్చుకోవడం ద్వారా శారీరక ధారుఢ్యం పెరుగుతుందని పేర్కొన్నారు. ప్రజలకు ఉచితంగా ఆరోగ్య సదుపాయాలు అందించాలనే లక్ష్యంతో నగరంలో ఓపెన్ జిమ్ములను అందుబాటులోకి తెచ్చినట్లు న్నాయని, త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని చెప్పారు. నగర అభివృద్ధిలో భాగంగా ప్రజలకు మరిన్ని మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు కొనసా గుతున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బోయినపల్లి ప్రవీణ్ రావు, సోమిడి వేణు, మేకల వెంకటేష్, గాజ రమ శివరాం, ఎన్నం లక్ష్మి ప్రకాష్, బీజేపీ నాయకులు సంగప్పతో పాటు కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ధాన్యం లోడింగ్, అన్‌లోడింగ్ పనులు వేగవంతంగా నిర్వహించేలా చర్యలు: జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

- పంట కొనుగోళ్లు, నిల్వలు, రవాణాపై సమగ్ర సమీక్ష
- వేడిగాలుల నేపథ్యంలో కేంద్రంలో అవసరమైన సదుపాయాలు కల్పించాలి
- ఎలిగేడు మండలంలోని నర్సాపూర్ ఐకేపీ కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్

పెద్దపల్లి ప్రతినిధి, మే 05 ప్రజా జ్యోతి; ధాన్యం లోడింగ్, అన్‌లోడింగ్ పనులు వేగవంతంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవా లని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. మంగళవారం ఎలిగేడు మండలంలోని నర్సాపూర్ ఐకేపీ , మంథనిలోని గంగపురి ఐకెపి కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పరిశీలించారు. ఈ పరిశీలనలో భాగంగా కేంద్రానికి వచ్చిన పంట పరిమాణం, ఇప్పటివరకు కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, తేమ ఉన్న పంటను వెంటనే కొనుగోలు చేసి మిల్లర్లకు త్వరితగతిన తరలించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కేంద్రంలో అవసరమైన ఉదయం, సాయంత్రం వేళల్లో లోడింగ్, అన్‌లోడింగ్ పనులు వేగవంతంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు.రవాణా వాహనాలు, హమాలీల విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా



తార్పాలిన్‌లు సిద్ధంగా ఉంచాలని, గన్నీ బ్యాగుల సరఫరాను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు.వేడిగాలుల పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని కేంద్రంలో అవస రమైన సదుపాయాలు కల్పించాలని తెలిపారు. ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ యాకన్న, మంథని మున్సిపల్ కమిషనర్ మనోహర్, ఏ డి ఏ అంజని, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# బ్యాంకులు, ఏటీఎంలలో భద్రత కట్టుదిట్టం

- అనుమానితులపై ప్రత్యేక నిఘా గోదావరిఖని ఏసీపీ మడత రమేష్

మంథని, మే 05 (ప్రజాజ్యోతి): ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయడానికి గోదావరిఖని సబ్‌డివిజన్ పరిధిలోని బ్యాంకులు, ఏటీఎం కేంద్రాల్లో విస్తృత తనిఖీలు నిర్వహించి నట్లు గోదావరిఖని ఏసీపీ మడత రమేష్ తెలిపారు. మంగళవారం ఏసీపీ రమేష్ పర్యవేక్ష ణలో మంథని సర్కిల్ పోలీస్ స్టేషన్స్, గోదావరి ఖని 1టౌన్, 2 టౌన్, రామగుండం సర్కిల్ పరిధిలోని ప్రభుత్వ ప్రైవేట్ బ్యాంకులు, ఏటీఎం కేంద్రాల్లో పోలీస్ అధికారులు తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో మంథని సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజు, గోదావరిఖని 1 టౌన్ ఇన్‌స్పెక్టర్లు ఇంద్రసేనారెడ్డి, అఫ్జలోద్దీన్, 2 టౌన్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్ రావు, రామగుండం సీఐ కృష్ణకుమార్‌లు, ఎస్ఐలు పాల్గొన్నారు. తనిఖీల సందర్భంగా అనుమానాస్పద వ్యక్తులను గుర్తించి వారి వివరాలను సేకరించారు. నేర నియంత్రణలో భాగంగా బ్యాంకులు ఏటీఎం కేంద్రాల్లో అలారం వ్యవస్థలు సక్రమంగా పనిచే స్తున్నాయో లేదో పరిశీలించాలని, హై రిజల్యూషన్ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి అవి నిరంతరం పనిచేసేలా చూసుకోవాలని సూచించారు. సీసీ కెమెరాల్లో నమోదైన దృశ్యాలను కూడా పరిశీలించారు.

ఏదైనా నేరం జరిగినప్పుడు సీసీ కెమెరాల ద్వారా నిందితులను సులభంగా గుర్తించ వచ్చని, అలాగే అనుమానాస్పద వ్యక్తుల కదలికలను గుర్తించడానికి వీటి ఉపయోగం ఎంతో ఉంటుందని పోలీస్ అధికారులు బ్యాంకు నిర్వాహకు లకు తెలిపారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ బ్యాంకుల భద్రత కోసం సీసీ కెమెరాలు, అలారం వ్యవస్థలు, సరిపడా లైటింగ్, సెక్యూరిటీ గార్డుల ఏర్పాటు వంటి భద్రతా చర్యలను పటిష్టంగా అమలు చేయాలని సూచించారు. బ్యాంకు ఆవరణ మొత్తం కవరయ్యేలా కెమెరాలు ఏర్పాటు చేయాలని, స్ట్రాంగ్ రూమ్ భద్రతను కచ్చితంగా పాటించాలని తెలిపారు.





అలాగే బ్యాంకులకు వచ్చే కస్టమర్లలో ఎవరైనా అనుమానాస్పదంగా ఎక్కువసేపు ఉన్నట్లు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. బ్యాంకు నుండి నగదు ఉపసంహరించుకుని వెళ్లే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కూడా కస్టమర్లకు అవగాహన కల్పించాలని బ్యాంకు అధికారులకు సూచించారు.

# అంతర్జాతీయ మంత్ర సానుల దినోత్సవం.

వేములవాడ,మే,5:ప్రజాజ్యోతి. అంతర్జాతీయ మంత్రసానుల దినోత్సవం మే 5వ తారీఖున ప్రపంచవ్యా ప్తంగా 50 దేశాలు జరుపుకొనుచున్నవి ఈ సందర్భంగా వారి సేవలకు కృతజ్ఞతలు మంత్రసానులు ప్రస్తుత కాలంలో మిడ్ వైఫ్ లేదా నర్సులు అంటాం వీరు గర్భవతు లను నవజాత శిశువులను పరిరక్షణ చేయుటలో ఆరితెరినవారు అంతర్జాతీ యంగా 1992 నుండి వాల సేవలు గుర్తింపుగా అంతర్జాతీయ మంత్రస్థానుల దినోత్సవం 50 దేశాల్లో జరుపుకుంటు న్నారు ముఖ్య ఉద్దేశ్యము వారు గర్భవతుల మరియు శిశువుల ఆరోగ్య విషయంలో శ్రద్ధ వహించి సంరక్షించి కాపాడుటే ముఖ్య ఉద్దేశం ప్రపంచవ్యాప్తంగా వైద్యం బాగా ప్రాచుర్యం లేని కాలంలో గ్రామాల్లో ఒక్క అనుభవగ్యూ రాలైన మహిళ పురుడు పోసేది గర్భవతులకు నొప్పులు వచ్చేట ప్పుడు దగ్గర ఉండి ధైర్యం చె ప్పుచు పురుడు పోసేది ప్రస్తుత కాలంలో హాస్పిటల్ యందు నర్సులుగా (మిడ్వైఫ్) సేవలు అందిస్తున్నారు వారికి గుర్తింపు గా ప్రపంచవ్యాప్తంగా ఈ దినోత్స వం జరుపుకుంటున్నాం.




## నంది మేడారం సింగిల్ విండో పర్సన్ ఇన్‌చార్జిగా బలరాం రెడ్డి బాధ్యతల స్వీకరణ

ధర్మారం,మే 5(ప్రజాజ్యోతి న్యూస్): ధర్మారం మండలం నంది మేడారం సింగిల్ విండో కార్యాలయంలో మంగళవారం ప్యాక్స్ చైర్మన్ ముత్యాల బలరాం రెడ్డి పర్సన్ ఇన్‌చార్జిగా బాధ్యతలు స్వీకరించారు.ఈ కార్యక్రమం సింగిల్ విండో సీఈఓ మల్లేశం సమక్షంలో జరిగింది.ఇటీవల ప్యాక్స్ పాలకవర్గాల గడువు ముగియడంతో రాష్ట్ర ప్రభుత్వం రెండోసారి ఆరు నెలల పొడిగింపు



ఇచ్చినప్పటికీ,గడువు ముగియకముందే పాలకవర్గాలను రద్దు చేసింది.అనంతరం హైకోర్టు ఆదేశాలు మరియు రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు ప్యాక్స్ చైర్మన్లు పర్సన్ ఇన్‌చార్జీలుగా బాధ్యతలు స్వీకరించాలని ఆదేశాలు జారీ చేయడంతో,ఆ మేరకు బలరాంరెడ్డి బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా సీఈఓ మల్లేశం బలరాం రెడ్డిని శాలువాతో సత్కరించగా,అనంతరం సింగిల్ విండో డైరెక్టర్లు,స్థానిక నాయకులు కూడా ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో పలువురు రైతులు,సంఘ సభ్యులు పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరించిన అనంతరం బలరాం రెడ్డి మాట్లాడుతూ,హైకోర్టు ఆదేశాల మేరకు తాను బాధ్యతలు చేపట్టినట్లు తెలిపారు. పాలకవర్గం గడువు కొనసాగుతున్నంతవరకు రైతులకు అండగా నిలుస్తామని,ముఖ్యంగా కొనుగోలు కేంద్రాలలో వరి ధాన్యం కొనుగోళ్లు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సజావుగా జరిగేలా చర్యలు తీసుకుం టామని హామీ ఇచ్చారు.రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ సామంతుల రాయమల్లు, డైరెక్టర్లు మోర కొమురయ్య, దీటి శ్రీనివాస్,సాయిరి కుమార్,పాలమాకుల తిరుపతి రెడ్డి,ఈదుల శివకుమార్ రెడ్డి,ఇస్లావత్ రూపానాయక్ పాల్గొన్నారు.

## వడ్లు కొనుగోలు చేయాలని వినతిపత్రం

చొప్పదండి, మే 5 (ప్రజాజ్యోతి): చొప్పదండి మండల పరిధిలోని గుమ్లాపూర్ గ్రామ రైతులు తమ గ్రామంలోని కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలు చేయడం లేదని తాసిల్దార్ నవీన్ కుమార్ కు మంగళవారం వినతిపత్రం సమర్పించారు. వడ్ల కొనుగోలు కేంద్రాలైన ఐకెపి సహకార సంఘం, నాబార్డ్ నిర్వహిస్తున్న వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి 25 రోజులు గడుస్తున్న ఇంత వరకు కొనుగోలు చేసినటువంటి దాఖలు లేవని పేర్కొన్నారు. ఒక్క లారీ వడ్లు కూడా కొనుగోలు చేయలేదని, నిర్వాహకు లను అడిగితే రైస్ మిల్లులను దూరంగా అలాట్మెంట్ చేయడంతో రవాణా ఇబ్బంది ఏర్పడిందని చెబుతున్నారని అన్నారు. మండల కేంద్రం



నుండి ఇతర మండలాలు ఉన్న రైస్ మిల్లులకు కేటాయిం చడంతో దూరమవుతుందని, అందుకోసమే కొనుగోలు చేయడం ఆలస్యం అవుతుందని అంటున్నారని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఏ గ్రేడ్ తో ధాన్యం కొనకుండా, బి గ్రేడ్ పేరుతో రైతులను మోసం చేస్తున్నారని, తక్షణమే ధాన్యం కొనుగోలు చేయాలని, లేనిపక్షంలో ఆందోళన చేస్తామని రైతులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీటీసీ బత్తుల లక్ష్మి నారాయణ, రైతులు విలాసాగర్ అంజయ్య, సత్యనారాయణ రెడ్డి, కాసవేని శంకర్, లక్ష్మారెడ్డి , సాగర్ రెడ్డి, మల్లయ్య, అశోక్ రావు, అంజయ్య ,వెంకటేష్ , రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యాన పంటల సాగు పై రైతులకు అవగాహన

చొప్పదండి, మే 5 ( ప్రజా జ్యోతి): ప్రజా పాలన ప్రణాళిక లో భాగంగా "ఉద్యాన పంటల సాగు- ఆయిల్ పామ్ విస్తీర్ణ పెంపుదల- ప్రత్యామ్నాయ పంటల సాగు" పై చొప్పదండి డివిజన్ పరిధిలోని గంగాధర, రామడుగు,చొప్పదండి మండల రైతులకు మంగళవారం చొప్పదండిలో అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ మూడు మండలాల ఉద్యాన అభ్యుదయ రైతులకు సన్మానం చేశారు. రైతులు వారి స్వీయ అనుభవాలు, వారి పంటల విధానం , ప్రభుత్వ ప్రోత్సాహం మిగతా రైతులకు వివరించారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మెన్ మహేష్, ఆత్మ చైర్మెన్ రాజేందర్ రెడ్డి, ఏ డి ఏ ప్రియదర్శిని, ఆర్ వి కె సైంటిస్ట్ హరికృష్ణ, మండల వ్యవసాయ అధికారి మమతారెడ్డి, డివిజన్ ఉద్యాన అధికారి రోహిత్ ,మున్సిపల్ కౌన్సిలర్ లు, మూడు మండలాల గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.



## కన్నాలలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

- అధిక యూరియా వాడకం తగ్గించాలి

మంథని, మే 05 (ప్రజాజ్యోతి): ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ విశ్వా విద్యాలయం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో భాగంగా మంగళవారం మంథని మండలం కన్నాల గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ అరుణ్



కుమార్, డాక్టర్ రాకేష్, డాక్టర్ రవళి పాల్గొని రైతులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో అధిక యూరియా వాడకాన్ని తగ్గించాలని, అవసరానికి మించి పురుగుమందు వాడటం వల్ల జరిగే నష్టాలను రైతులకు క్షుణ్ణంగా వివరించారు. విశ్వవిద్యాలయం నుండి రూపొందించిన వివిధ రకాల వరి వంగడాల గురించి వివరించి వాటి యొక్క లాభాలను రైతులకు తెలిపారు. ఈ సమావేశంలో వ్యవసాయ విస్తరణ అధికారి స్రవంతి, గ్రామ సర్పంచ్ గుడిసె గట్టయ్య యాదవ్, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ ప్రశాంత్ రెడ్డి, పంచాయతీ సెక్రెటరీ మధుకర్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## నోబెల్ స్కూల్ 1వ ర్యాంకర్లకు ఎమ్మెల్యే సన్మానం

పెద్దపల్లి ప్రతినిధి, మే 5 ప్రజా జ్యోతి; 2026 సంవత్సరానికి సంబంధించిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో జిల్లా స్థాయిలో ప్రథమ ర్యాంకులు సాధించిన నోబెల్ హై స్కూల్ విద్యార్థులను పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణ రావు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కె. తేజస్విని (589), డి. వైష్ణవి (583)లకు శాలువాలు, పూల గుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు. విద్యార్థులు సాధించిన ఈ విజయం వారి కృషి, పట్టుదల, సమయపాలనకు నిదర్శనమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే ఉత్సాహంతో ముందుకు సాగి ఉన్నత



శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

పాఠశాల కరస్పాండెంట్ డా. ఈ. మోహన్ రాజా, ప్రిన్సిపల్ శ్రీమతి ప్రణీత ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు అందించిన నాణ్యమైన బోధన, క్రమశిక్షణ, నిరంతర పర్యవేక్షణ వల్లే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని ఎమ్మెల్యే కొనియాడారు. పాఠశాల నిర్వహణకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

ఈ సందర్భంగా డా. మోహన్ రాజా మాట్లాడుతూ, “విద్యార్థుల విజయమే మా లక్ష్యం. భవిష్యత్తులో కూడా ఉత్తమ ఫలితాల కోసం కృషి కొనసాగిస్తాం” అని తెలిపారు. ప్రిన్సిపల్ ప్రణీత విద్యార్థుల కృషిని ప్రశంసిస్తూ తల్లిదండ్రుల సహకారం కూడా కీలకమని పేర్కొన్నారు. విద్యార్థులు తమకు లభించిన గౌరవానికి ఎమ్మెల్యేకు, పాఠశాల యాజమా న్యానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, స్థానిక ప్రముఖులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## బస్సు ఢీ కొట్టిన ఘటనలో మృతి చెందిన వ్యక్తి కుటుంబానికి ఆర్థిక సాయం...

ఐదు వేల రూపాయలు అందజేత...

కొనరావుపేట,మే.05(ప్రజా జ్యోతి) బస్సు ఢీ కొట్టిన ఘటనలో మృతి చెందిన వ్యక్తి కుటుంబానికి ఎన్నారై అంబోజ వెంకటేష్, అండగా నిలిచాడు. ఇటీవల వేములవాడ నందికామాన్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో కోనరావుపేట మండలం పల్లిమక్త గ్రామానికి చెందిన నాయిని నరహరి, రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. దీంతో కుటుంబ పెద్దలు కోల్పోయిన ఆ కుటుంబానికి సుద్దాల గ్రామానికి చెందిన ప్రముఖ ఎన్నారై అంబోజ వెంకటేష్, రూ.ఐదు వేలు నగదును మృతుని భార్య రేణుక,కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేణుకకు ఎల్లవేళలా అండగా



నిలుస్తామని, అధైర్య పడకుండా ధైర్యంగా ఉండాలన్నారు. ఇక్కడ ఉప సర్పంచ్ వాసంపల్లి శ్రీనివాస్, నాయకులు ఎం. శ్రీనివాస్, మాసం సుమన్, మాసం బాబు, మాసం సందీప్, కారోబార్ వెంకటేష్ లు ఉన్నారు.

## ఘనంగా రాయల పుట్టినరోజు వేడుకలు





**నేలకొండపల్లి, మే 5 ప్రజా జ్యోతి :** రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు పుట్టినరోజు వేడుకల్ని కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు ఆధ్వర్యంలో మంగళవారం నేలకొండపల్లిలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో నాయకులు కేకు, మిఠాయిలు పంచారు. రాయల నాయకత్వంలో కాంగ్రెస్ మరింత వృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గిడ్డంగుల సంస్థ చైర్మన్ గా నూతన గోదాములు నిర్మిస్తూ సంస్థను పటిష్ట పరుస్తున్నారని నాయకులు కొనియాడారు. ప్రజానేత రాయల నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ప్రజలకు సేవ చేయాలని వారు ఆకాంక్షించారు. వేడుకల్లో భాగంగా స్థానిక మహిళలు నృత్యం చేస్తూ సంబురాల్లో పాల్గొన్నారు. రాయల నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమం లో, తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ, రేగురీ వాసవి, జెర్రిపోతుల సత్యనారాయణ, రాయగూడెం సర్పంచ్ బోయిన వేణు, గొలుసు పవన్, కడియాల నరేష్,సోమనబోయిన సాయి నవీన్ గట్టిగొండ్ల విజయ్, పసుపులేటి ఉపేందర్, వివిధ గ్రామ సర్పంచులు, వార్డు మెంబర్లు, అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఈవిఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ దివాకర





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** నెలవారి తనిఖీల్లో భాగంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ లో గల ఈ.వి.ఎం. గోడౌన్ ను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డి తో కలిసి మంగళవారం తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ గోడౌన్ రూం సీల్ ను పరిశీలించి, భద్రతా సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, భద్రతా సిబ్బంది షిఫ్టుల వారీగా డ్యూటీలో ఖచ్చితంగా సమయపాలన పాటించాలని ఆదేశించారు.అనంతరం తనిఖీ రిజిస్టర్ లో జిల్లా కలెక్టర్ సంతకం చేశారు.జిల్లా కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకులు రాజు,ఎన్నికల డిప్యూటీ తహసిల్దార్ అన్సారి, సంబంధిత అధికారులు,తదితరులు ఉన్నారు.

## ప్రజా దర్బార్‌ను రాజకీయం చేయటం సిగ్గుచేటు

– జిల్లా కాంగ్రెస్ నాయకులు కొడాలి గోవిందరావు



**నేలకొండపల్లి, మే 5 ప్రజా జ్యోతి:** రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రజల కోసం ప్రత్యేకంగా చేపట్టిన ప్రజా దర్బార్ను రాజకీయం చేయటం సిగ్గు చేటు అని జిల్లా కాంగ్రెస్ నాయకులు కొడాలి గోవిందరావు అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు...ప్రజా సమస్యల పరిష్కారం కోరకు మంత్రి, జిల్లా అధికార యంత్రాంగం వచ్చి వారి సమస్యలను విని పరిష్కారం కు కృషి చేస్తుంటే బీఆర్ఎస్ నాయకులు తట్టుకోలేకపోతున్నారని అన్నారు. ఇప్పటి వరకు జరిగిన ప్రజా దర్బార్ లో బీఆర్ఎస్ సర్పంచ్ లకు ఎక్కడైనా అవమానం జరిగిందా...అని ప్రశ్నించారు. మంత్రి రాజకీయాలకు అతీతంగా సర్పంచ్లను పక్కన కూర్చోబెట్టుకుని సమస్యలను అడిగి తెలుసుకుంటున్నారని పేర్కొన్నారు. ప్రజా దర్బార్ కు వస్తున్న ప్రజాదరణ చూసి విషం కక్కుతున్నారని అన్నారు. మండలంను మూడు క్లస్టర్స్ గా విభజించి.. ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అసత్య ప్రచారం మానుకుని...రాజకీయాలకు అతీతంగా ప్రజా దర్బార్ లో పాల్గొని సమస్యల ను పరిష్కరించుకునే విధంగా చూడాలని సూచించారు.

## నేడు కారేపల్లిలో అమిటి ఇండియా బ్రాంచ్ ప్రారంభోత్సవం

– బ్రాంచ్ మేనేజర్ హనుమకొండ రమేష్



**కారేపల్లి, మే5, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి లో అమిటి ఇండియా బ్రాంచ్ ప్రారంభోత్సవం కలదని కారేపల్లి బ్రాంచి మేనేజర్ హనుమకొండ రమేష్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ నేడు బుధవారం ఆరో తారీఖు నాడు ఉదయం పది గంటల 45 నిమిషాలకు అమిటి ఇండియా శ్రీ లక్ష్మీ వేద ఆర్యన్ ఎంటర్ప్రైజెస్ ప్రారంభోత్సవం వైరా ఎమ్మెల్యే మాలోత్ రామదాసు నాయక్ చేతుల మీదుగా నిర్వహించబడని అన్నారు. మా ఎంటర్ప్రైజెస్ లో ఆరోగ్య సంబంధమైన ఔషధాలు, సోలార్ ప్లేట్లు, ఎలక్ట్రికల్ స్కూటర్లు తదితర వస్తువులు లభించుననిపేర్కొన్నారు. ఈ కార్యక్రమ ప్రారంభోత్సవానికి మండల పరిధిలోని అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని ఆయన తెలిపారు.

## వేసవి కాలంలో త్రాగునీటి సరఫరా నిరంతరంగా ఉండేలా చర్యలు

- జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్
- ఫీల్డ్ స్థాయిలో సమన్వయం, అప్రమత్తతతో పనిచేయాలి
- త్రాగునీటి సమస్యలపై తక్షణ స్పందన అవసరం
- డ్రింకింగ్ వాటర్, సమ్మర్ యాక్షన్ ప్లాన్‌పై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** వేసవికాలంలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అధికారులను ఆదేశించారు.డ్రింకింగ్ వాటర్,సమ్మర్ యాక్షన్ ప్లాన్‌పై జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజతో కలిసి కలెక్టరేట్‌లో సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ త్రాగునీటి సరఫరాపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రత్యేక సమన్వయం ఉండాలని, ఫీల్డ్ స్థాయిలో అవసరమైన సమన్వయం చేసి సిబ్బంది అందుబాటులో ఉండేలా చూడాలని తెలిపారు. పీక్ సమ్మర్ సమయంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.అధికారులు కార్యాలయాలకు పరిమితం కాకుండా ఫీల్డ్‌లోనే ఉండి ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కరించాలని, ఎంపీడీఓలు, ఎంపీఓలు క్రమం తప్పకుండా ఫీల్డ్ విజిట్లు నిర్వహించాలని ఆదేశించారు. ప్రజాసేవలో స్పందన అత్యంత ముఖ్యమని స్పష్టం చేశారు.త్రాగునీటి సమస్యలు కేవలం ఆర్డబ్ల్యూఎస్ శాఖకు మాత్రమే సంబంధించినవి కావని, పంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీఓలు, ఎంపీఓలు కూడా బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. కొన్ని ప్రాంతాల్లో మే నెలలో త్రాగునీటి సమస్యలు తలెత్తే అవకాశముండటంతో ముందుగానే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.పైప్‌లైన్ లీకేజీలు,నష్టాలను వెంటనే పరిష్కరించాలని, ఏ సమస్య వచ్చినా వెంటనే తెలియజేయాలని సూచించారు. రోడ్డు పనుల సమయంలో పైప్‌లైన్ దెబ్బతిన్నట్లయితే సంబంధిత కాంట్రాక్టర్ ద్వారా ఖర్చు భరింపజేయాలని తెలిపారు.మండలాల వారీగా త్రాగునీటి పరిస్థితిని సమీక్షించిన కలెక్టర్, మొదట మిషన్ భగీరథ నీరు ప్రజలకు చేరేలా చూడాలని, తదుపరి స్థానిక వనరులను వినియోగించాలని, అవసరమైతే బోర్వెల్ ఏర్పాటు చేయాలని, చివరిగా ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాలని దశలవారీ చర్యలు సూచించారు.ఎత్తైన గ్రామాలకు అవసరమైతే ట్యాంకర్ల ద్వారా నీటినీ సరఫరా చేయాలని, సమస్య తలెత్తిన వెంటనే స్పందించాలని తెలిపారు.త్రాగునీటి సమస్యలపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు.అవసరమైన నిధులు అందుబాటులో ఉన్నాయని, వాటిని సమర్థవంతంగా వినియోగించాలని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన త్రాగునీటి నిధులను జెడ్పీ సీఈఓ సమన్వయంతో అవసరమైన చోట వినియోగించాలని సూచించారు. సరఫరా లేని ఇళ్లను గుర్తించి క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని ఆదేశించారు.వేసవి కాలంలో వీధి జంతువులు, చిన్న పక్షులు కూడా నీటి కొరతను ఎదుర్కొంటా యని,గ్రామాలు,మున్సిపాలిటీలలో స్థానిక సంస్థలు చిన్న, చిన్న నీటి గుంతలు (వాటర్ పిట్స్) ఏర్పాటు చేసి వాటికి తగినంత నీరు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.హీట్ వేవ్ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఒఆర్ఎస్ ప్యాకెట్లను పోలీస్ ఎస్‌హెచ్‌ఓలు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ కేంద్రాలు, ఆసుపత్రులు, కొనుగోలు కేంద్రాల్లో అందుబాటులో ఉంచాలని తెలిపారు. సన్‌స్ట్రోక్ బాధితుల వివరాలను సేకరించి అవసరమైన చర్యలు తీసుకోవాలని, తగిన ఓఆర్ఎస్ అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు.లేబర్ శాఖతో సమన్వయం చేసి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, కోచింగ్ సెంటర్లు కూడా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా వృద్ధులు బయట నిద్రించకుండా అవగాహన కల్పించాలని, మార్కెట్లు, బస్ స్టాండ్లు, రైల్వే స్టేషన్లు వంటి ప్రజా ప్రదేశాల్లో త్రాగునీరు, ఒఆర్ఎస్ అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.ఈ సమావేశంలో మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రామారావు, డిపిఓ రాంబాబు, సిపిఓ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు,మిషన్ భగీరథ ఎస్ఈ,ఈఈ,ఎస్ఈ పి.హెచ్.,గ్రౌండ్ వాటర్ అధికారులు, మున్సిపల్ కమీషనర్లు,ఏపిడిలు,ఎంపీడీఓలుఎంపీఓలు,ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## గువ్వలగూడెంలో రేపు మంత్రి పొంగులేటి 'ప్రజా దర్బార్'



**నేలకొండపల్లి, మే 5 ప్రజా జ్యోతి :** మండలం ప్రజల సమస్యల సత్వర పరిష్కారమే ధ్యేయంగా తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నిర్వహిస్తున్న 'ప్రజా దర్బార్' బుధవారం నేడు గువ్వలగూడెంలో జరగనుంది. నేలకొండపల్లి మండల పరిధిలోని గువ్వలగూడెం క్లస్టర్ గ్రామాల ప్రజల కోసం ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.వేదిక : గువ్వలగూడెంలోని రామాలయం ఎదురుగా ఉన్న మైదానంలో బుధవారం మధ్యాహ్నం 3 గంటల నుంచి మంత్రి స్వయంగా ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తారు. హాజరుకావాల్సిన గ్రామాలు : గువ్వలగూడెం క్లస్టర్ పరిధిలోని గువ్వలగూడెం, అనాసాగరం, సదాశివపురం, ముజ్జుగూడెం, నాచేపల్లి, ఆచార్లగూడెం, అరెగూడెం, కోనాయిగూడెం, అమ్మగూడెం, నేలకొండపల్లి గ్రామాలకు చెందిన ప్రజలు ఈ కార్యక్రమానికి హాజరు కావాలని సూచించారు. అధికారుల సమక్షంలో సమస్యల పరిష్కారం : ప్రధానంగా భూ సంబంధిత అంశాలు, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, పెన్షన్లు, గృహ జ్యోతి పథకం వంటి వివిధ ప్రజా సమస్యలపై వచ్చే దరఖాస్తులను మంత్రి క్షుణ్ణంగా పరిశీలించనున్నారు. జిల్లా కలెక్టర్‌తో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు వేదికపైనే అందుబాటులో ఉండి, అర్హత ఉన్న సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించేలా చర్యలు చేపట్టనున్నారు. ఈ అవకాశాన్ని క్లస్టర్ పరిధిలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

## ఆయిల్ పామ్ పంటలపై రైతులు దృష్టి సారించాలి



**ఇల్లందు, మే 5, ప్రజాజ్యోతి:** రైతులు ఆయిల్ పామ్ పంటలపై దృష్టి సారించాలని జిల్లా వ్యవసాయ అధికారి వి. బాబురావు సూచించారు. ప్రజా పాలన ప్రగతి నివేదిక 99 రోజుల ప్రత్యేక కార్యచరణ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని సుదిమళ్ల రైతు వేదికలో ఉద్యానవన పంటల సాగు, ఆయిల్ పామ్ పంట విస్తీర్ణం పెంపుదల, ప్రత్యామ్నాయ పంటల సాగు పై నియోజకవర్గస్థాయి రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యధికంగా వంట నూనె దిగుబడి నిచ్చే పంటల్లో ఆయిల్ ఫామ్ చాలా ప్రధానమైందని, ఒక ఎకరం వరి సాగుతూ అవసరమయ్యే నీటితో మూడు ఎకరాల ఆయిల్ ఫామ్ పంట చేపట్టవచ్చని పేర్కొన్నారు. ఇల్లందు మండలంలో ప్రధానంగా పండించే మొక్కజొన్న పంటకు బదులుగా ప్రతి ఒక్క రైతు ఆయిల్ ఫామ్ పంటను సాగు చేయాలని తెలిపారు. ఆయిల్ పామ్ పంటకు ఒక ఎకరాకు 57 మొక్కలు అవసరమవుతాయని, 60 సెంటి మీటర్ల పొడవు, 60 సెంటీమీటర్ల వెడల్పు, 60 సెంటీమీటర్ల లోతు పరిమాణంతో గుంతలు తీసి మొక్కలు నాటుకోవచ్చని సూచించారు. మొక్కల మెయింటినెన్స్, అంతర్ పంటలకు ఎకరానికి రూ. 4200 చొప్పున రైతు ఖాతాలో జమ చేయబడుతుందని పేర్కొన్నారు. ఎకరానికి సరాసరి 8-10 టన్నుల గెలల ఉత్పత్తిని దిగుబడి చేసుకోవచ్చని, ఒక టన్ను సుమారుగా రూ. 23,500 ఉంటుందని, నేరుగా ప్రభుత్వం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, ఇల్లందు మున్సిపల్ చైర్ పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్, సహాయ వ్యవసాయ సంచాలకుల జీ లాల్ చంద్, ఇల్లందు, టేకులపల్లి మండల వ్యవసాయ అధికారులు పీ సతీష్, ఎన్ అన్నపూర్ణ, ఎంపీడీఓ ధన్ సింగ్, హార్టికల్చర్ అధికారి స్రవంతి, ఆత్మ కమిటీ చైర్మన్ బోడా మంగీలాల్, ఇల్లందు, టేకులపల్లి వ్యవసాయ విస్తరణ అధికారులు, ఆత్మ సిబ్బంది, గోద్రెజ్, ఆయిల్ ఫీడ్ కంపెనీ బాధ్యులు, ఇల్లెందు, టేకులపల్లి మండలాల ఉత్తమ రైతులు, రైతులు పాల్గొన్నారు.

## సొసైటీ అధ్యక్షుడుగా బాలాజీ బాధ్యతల స్వీకరణ






**నేలకొండపల్లి, మే 5 ప్రజా జ్యోతి :** మండలం లోని చెరువు మాదారం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షుడిగా ధీరావత్ బాలాజీ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ..రైతులకు సేవ చేసేందుకు మరో అవకాశం ప్రభుత్వం కల్పించిందని పేర్కొన్నారు. సొసైటీ పరిధి లోని రైతులకు అన్ని వేళలో అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు. అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మంగాపురం తండా సర్పంచ్ ధీరావత్ అశోక రాణి, చెరువు మాదారం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఉపాధ్యక్షుడు ధీరావత్ రాధాకృష్ణమూర్తి తదితరులు ఘనంగా సన్మానించారు.

## టీవీకే చీఫ్ జోసెఫ్ విజయ్ చిత్రపటానికి ఘనంగా పాలాభిషేకం

– దశాబ్దాల చరిత్రను తిరగరాసిన జోసఫ్ విజయ్
– అంబేద్కర్ యువజన సంఘం నాయకులు



**అశ్వాపురం, మే 5, ప్రజా జ్యోతి పత్రిక** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల కేంద్రం అంబేద్కర్ సెంటర్ కూడలిలో మంగళవారం భారత రాజ్యాంగ నిర్మాత, డా. బాబా సాహెబ్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో సోమవారం వెలువడిన ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో తమిళనాడు టీ వి కే అధినేత జోసెఫ్ విజయ్ దళపతి ముఖ్యమంత్రి పీఠం దక్కించుకున్న సందర్భంగా మండలంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర అంబేద్కర్ సంఘం నాయుకులు విజయ్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు..అనంతరం స్వీట్స్ పంచి పెట్టారు..ఈ కార్యక్రమం లో పలువురు మాట్లాడుతూ....కులాలు, మతాలు,ప్రాంతాలు మరీ ముఖ్యంగా భాషా బేధాలా ఆధిపత్యంతో దీర్ఘకాలంగా అతలాకుతలం అవుతున్న తమిళనాడు రాజకీయాలపై జెన్ జెడ్ తరం తమ ముద్ర వేసింది...కొన్ని దశాబ్దాల తర్వాత సినీ నటుడు విజయ్ తమిళనాడు రాజకీయాల్లోని ద్రావిడ ఆధిపత్యాన్ని చేదించారన్నారు.... ఒక ఆటో డ్రైవర్, కార్ డ్రైవర్ కుమారుడుకి అసెంబ్లీ టిక్కెట్లు ఇచ్చి గొప్ప నిర్ణయం తీసుకోని వాళ్ళను అసెంబ్లీ కి ఘనత ఒక్క విజయ్ కి మాత్రమే దక్కుతుందని అని అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిగిరి దందాకు కళ్లెం పడేనా?

– అమాయకుల అవసరాలే వారికి ప్రయోజనమా? – పెచ్చు మీరుతున్న గిరిగిరి ఆగడాలు – అనుమతులు లేకున్నా దర్జాగా నిర్వహణ – అధికారులు దృష్టి సారించాలని వేడుకలు

**ఇల్లందు, మే 5, ప్రజాజ్యోతి:** గిరిగిరి ఫైనాన్స్ దందా జిల్లాతో పాటు ఇల్లందులో పెచ్చుమీరుతుందనేది స్పష్టమవుతుంది. అడిగే వారెవ్వరూ లేరనే ధీమాలో దర్జాగా ఈ గిరిగిరి ఫైనాన్స్ దందాను కొనసాగిస్తున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఇంతలా గిరిగిరి ఫైనాన్స్ దందా నిర్వహిస్తున్నప్పటికీ సంబందిత అధికారులకు కల్పించడం లేదా అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. వ్యాపారం చేసే పేద, మధ్యతరగతి వారి అవసరాలనే ఆసరాగా చేసుకోని నడుస్తున్న గిరిగిరి ఫైనాన్స్ దందా ఇల్లందులో మూడు పూవులు.. ఆరు కాయలుగా విరాజిల్లుతుందనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. అంతేకాకుండా అవసరాలను బట్టి రూ.10వేలు తీసుకుంటే 50, 100 రోజులలో చెల్లించే అవకాశం కల్పించారు. 50 రోజులలో చెల్లిస్తే రూ.10లకు రూ.1000, 100 రోజుల్లో చెల్లిస్తే రూ.1500 లను ముందుగానే కట్ చేసుకోని ఇస్తున్నట్లు సమాచారం. ఇబ్బందులు ఉండో... వ్యాపారం నడవకనో.. ఒక్కరోజు చెల్లించాల్సిన డబ్బులు ఆపితే సదరు గిరిగిరి ఫైనాన్స్ మాఫియా కన్నెర్ర చేస్తున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇల్లందులో సాధారణంగా రూ. లక్షల గిరిగిరి ఫైనాన్స్ నడిపిస్తుంటే ఓ వ్యక్తి మాత్రం ఏకంగా రూ. కోట్లలో దందా నిర్వహిస్తున్నట్లు సమాచారం. సదరు వ్యక్తి కనీసం రూ.లక్షకు తక్కువగా గిరిగిరి ఫైనాన్స్ ఇచ్చిన దాఖలాలు లేవనే చెప్పొచ్చు. దర్జాగా సాయంత్రం వేళలో వాహనంపై తిరుగుతూ గిరిగిరి ఫైనాన్స్ డబ్బులు వసూలు చేస్తున్నట్టు తెలుస్తుంది. ఇక మరి కొంతమంది మాత్రం రోజు వారు డబ్బులు ఇబ్బందుల వల్ల చెల్లించిన పక్షంలో తనకు అధికారులతో దగ్గర సంబంధాలు ఉన్నాయని బెదిరింపులకు సైతం పాల్పడుతున్నట్లు సమాచారం. ఫైనాన్స్ తీసుకోవడంతో బయటికి తెలిస్తే పరువు పోతుందని ఇబ్బందులు పడుతూ.. బ్రతిమిలాడుతూ చెల్లిస్తున్నట్లు సమాచారం. అంతేకాకుండా మరికొంతమంది ఇతర రాష్ట్రాల నుండి వచ్చి ఇక్కడే స్థిరపడి మరి రూ. కోట్లల్లో గిరిగిరి ఫైనాన్స్ దందా నిర్వహించడం విశేషం. వీరు మాత్రం రోజు వారిగా కాకుండా వారం, 15 రోజులకు ఒకసారి గ్రామాల్లో ప్రజల వద్దకు వెళ్లి డబ్బులు వసూలు చేస్తున్నట్టు తెలుస్తుంది. ప్రధానంగా ఆంధ్ర గిరిగిరి మాఫియా గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ పనులకు రైతులకు పెట్టుబడులు సైతం పెడుతున్నారు. వ్యవసాయానికి ఏమైనా మందులు, విత్తనాలు కావాలంటే సదురు షాపు దగ్గరికి వెళ్తే ఇస్తారని చెబుతూ ఇష్టానుసారంగా తప్పుడు లెక్కలు వేసి రైతులను నిలువునా దోచుకుంటున్నట్లు ఆరోపణలు లేకపోలేదు. రైతులు కష్టపడి పండించిన పంట చేతికి రాగానే పెట్టుబడి పెట్టిన ఫైనాన్స్ మాఫియా పంట అమ్మి దొంగ లెక్కలతో ముందుగా వారి పెట్టుబడి డబ్బులు తీసుకోవడం జరుగుతుందనే విమర్శలు ఉన్నాయి. ఎంతో కష్టపడి పండించిన రైతుకు కనీసం రోజువారి కూలీ సైతం మిగలడం లేదని అవేదన చెందుతున్నారు. ఇలా ఆమాయక ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకొని వారిని జలగల్లా పట్టి పీడిస్తున్న వారిపై సంబందిత అధికారులకు ఎందుకు అంత ప్రేమో అర్థం కాని పరిస్థితి. అసలు గిరిగిరి ఫైనాన్స్ దందాకు ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకపోవడం గమనార్హం. ఇప్పటికైనా సంబంధిత జిల్లా, స్థానిక అధికారులు చొరవ చూపి ప్రజలను దోచుకుంటున్న గిరిగిరి ఫైనాన్స్ దందా ఆగడాలకు కళ్లెం వేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు కోరుతున్నారు.

## హైదరాబాద్‌లో హైడ్రా భారీ కూల్చివేత

**ఆరుచోట్ల అక్రమ మైనింగ్ ప్లాంట్లపై చర్యలు**

హైదరాబాద్,మే5(ప్రజాజ్యోతి): హైదరాబాద్‌లో అక్రమ మైనింగ్, క్రషింగ్ యూనిట్లు, ప్లాంట్లపై హైడ్రా కఠిన చర్యలు చేపట్టింది. ఒక్క రోజులోనే 6 ప్రాంతాల్లో హైడ్రా ఆపరేషన్లు నిర్వహించి, అక్రమ యూనిట్లపై దాడులు చేసి కూల్చివేతలు చేపట్టింది. గండిపేట మండలం వట్టినాగులపల్లి, శేరిలింగంపల్లి మండలంలోని గౌలిదొడ్డి విలేజ్, శంషాబాద్ మండలం కొత్వాల్‌గూడలో హైడ్రా బృందాలు దాడులు నిర్వహించాయి. ఈ ఆపరేషన్లలో 6 క్రషింగ్ యూనిట్లను తొలగించగా, 12 ఆర్ఎంసి ప్లాంట్లను కూల్చివేశారు. పీసీబీ, మైనింగ్, రెవెన్యూ డిపార్ట్‌మెంట్ల ఫిర్యాదు మేరకు హైడ్రా ఈ చర్యలు చేపట్టింది. సంబంధిత శాఖల ఆధ్వర్యంలోనే కూల్చివేతలు జరిగాయి. అక్రమ మైనింగ్, క్రషింగ్, ఆర్ఎమ్‌సీ ఎ÷–లాంట్లతో వందల కోట్ల రూపాయల ప్రభుత్వ ఆదాయానికి అక్రమ యూనిట్లు గండికొడుతున్న పరిస్థితి. బడాబాబుల అండతో మైనింగ్, క్రషింగ్, ఆర్ఎంసి ప్లాంట్లు నడుస్తున్నట్లు సమాచారం. బడాబాబుల పైరవీలతో నడుస్తున్న యూనిట్లపై ఆయా శాఖల ఫిర్యాదులతో హైడ్రా కఠిన చర్యలు తీసుకుంటోంది.

## బెంగాల్, అసోం విజయాలపై ట్రంప్ అభినందనలు

**మోడీ సాధించిన విజయం చారిత్రకమంటూ వైట్ హౌజ్ ప్రకటన**

న్యూఢిల్లీ,మే5(ప్రజాజ్యోతి): భారత ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని బీజేపీ, ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో.. ముఖ్యంగా పశ్చిమ బెంగాల్, అస్సాంలలో సాధించిన ఘనవిజయంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హర్షం వ్యక్తం చేశారు. మోదీ సాధించిన ఈ విజయాన్ని 'చరిత్రాత్మకమైనది, నిర్ణయాత్మకమైనది' అని అభివర్ణిస్తూ వైట్ హౌస్ అధికార ప్రతినిధి ఒక ప్రకటన విడుదల చేశారు.

ప్రధాని మోదీకి పంపిన అభినందన సందేశంలో ట్రంప్.. తమ మధ్య ఉన్న బలమైన స్నేహాన్ని గుర్తుచేసుకున్నారు. 'నా స్నేహితుడు నరేంద్ర మోదీకి ఈ గొప్ప విజయం దక్కినందుకు అభినందనలు. భారత్ వంటి అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంలో ఇలాంటి తీర్పు రావడం ఆయన నాయకత్వానికి ప్రజలు ఇస్తున్న గౌరవం' అని పేర్కొన్నారు. గతంలో 'హౌడీ మోదీ', 'నమస్తే ట్రంప్' వంటి కార్యక్రమాల ద్వారా వీరిద్దరి మధ్య ఉన్న సాన్నిహిత్యం ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశమైన సంగతి తెలిసిందే.

ఈ విజయం కేవలం భారత్‌కే కాకుండా, ఇండో–పసిఫిక్ ప్రాంతంలో శాంతి, స్థిరత్వానికి కూడా కీలకమని వైట్ హౌస్ పేర్కొంది. మోదీ పటిష్ఠమైన నాయకత్వంలో భారత్–అమెరికా మధ్య ఉన్న 'సమగ్ర అంతర్జాతీయ వ్యూహాత్మక భాగస్వామ్యం' మరింత బలపడుతుందని ట్రంప్ ఆశాభావం వ్యక్తం చేశారు. రెండు దేశాల మధ్య వాణిజ్య, రక్షణ రంగాల్లో సహకారాన్ని మరింత వేగవంతం చేయాలని ఇప్పటికే ట్రంప్ నిర్ణయించుకున్నారు. ఇక, ఈ అభినందనల పట్ల ప్రధాని మోదీ కూడా స్పందించారు. అమెరికాతో కలిసి ప్రపంచ అభివృద్ధి, శాంతి కోసం మరింత సమర్థవంతంగా పనిచేస్తామని ఆయన పునరుద్ఘాటించారు. కాగా, బెంగాల్‌లో తొలిసారి, అస్సాంలో వరుసగా మూడవసారి బీజేపీ విజయం సాధించడంపై అంతర్జాతీయ సమాజం ఆసక్తి చూపుతోంది.

## కాళేశ్వరంపై సిబిఐ విచారణ ఎందుకు చేయరు

**బిఆర్ఎస్‌తో బిజెపి కుమ్మక్కు రాజకీయాలకు నిదర్శనం**
**కేంద్రమంత్రులు బండి, కిషన్ రెడ్డిలు సమాధానం చెప్పాలి**
**టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ డిమాండ్**

హైదరాబాద్,మే5(ప్రజాజ్యోతి): కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంలో అవినీతిపై సీబీఐ విచారణ ఎందుకు ఆలస్యం అవుతుందో సమాధానం చెప్పాలని తెలంగాణకు చెందిన కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డిలను టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈనెల 10వ తేదీన ప్రధాని మోదీ తెలంగాణలో పర్యటించనున్నారని.. ఆ లోపు దీనిపై స్పష్టత ఇవ్వాలని ఆయన పేర్కొన్నారు. మంగళవారం హైదరాబాద్ గాంధీ భవన్‌లో టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ విలేకర్లతో మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్టు విషయం లో సీబీఐ దర్యాప్తుపై ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదన్నారు. దీనిపై కేంద్ర మంత్రి బండి సంజయ్ సమాధానం చెప్పాలని పేర్కొన్నారు. బండి సంజయ్ కేంద్ర మంత్రి అనే ఫీలింగే రావటం లేదని చెప్పారు. గత ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో రూ. వేల కోట్ల అవినీతికి పాల్పడిందని విమర్శించారు. అలాగే రూ. వేల కోట్ల ప్రజాధనం దుర్వినియోగం అయిందని ఆరోపించారు. గతంలో బీఆర్ఎస్ అవినీతిపై కిషన్ రెడ్డి, బండి సంజయ్ పలుమార్లు ఆరోపణలు చేశారని.. అలాగే సీబీఐ విచారణను కోరారని గుర్తు చేశారు. ఈ అంశంపై అసెంబ్లీలో చర్చ పెట్టి 8 నెలల క్రితం ఈ కేసును సీబీఐకు బదిలీ చేశామని పేర్కొన్నారు. బండి సంజయ్.. చేతిలోని తుపాకీ కాల్చకుండా కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తే లాభం ఏమిటి? అంటూ టీపీసీసీ చీఫ్ సూటిగా ప్రశ్నించారు. బండి సంజయ్ లోపాయికారీ ఒప్పందంలో ఉండి ఈ దర్యాప్తునకు అడ్డుపడు తున్నారని మండిపడ్డారు.

# రైతు పక్షపాతిగా రాష్ట్ర ప్రభుత్వం

**రైతు సంక్షేమమమే లక్ష్యంగా కార్యక్రమాలు**

**రైతు డిక్లరేషన్ లో ఇచ్చిన హామీలన్నీ అమలు**

**రాష్ట్ర స్థాయి రైతు మేళాలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

హనుమకొండ జిల్లా ప్రతినిధి, మే 05, (ప్రజా జ్యోతి): రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుపక్షపాతిగా వ్యవహరిస్తూ రైతు సంక్షేమమే లక్ష్యంగా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నదని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం హనుమకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి మెగా రైతు మేళాను మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్కలతో కలసి ప్రారంభించారు. ఈ మేళాలో ఏర్పాటు చేసిన వివిధ వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్ధక, సాంకేతిక స్టాళ్లను మంత్రులు సందర్శించి, రైతులతో మమేకమ య్యారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులు, నూతన సాంకేతిక పరిజ్ఞానం, ప్రభుత్వ రైతు సంక్షేమ పథకాలపై అధికారులు అందిస్తున్న వివరాలను ఆసక్తిగా పరిశీలించారు.ఈ సందర్భంగా




పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ 2022 మే 6న ఇదే మైదానంలో రాహుల్ గాంధీ లక్షలాది మంది సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తరుపున రైతు డిక్లరేషన్ ప్రకటించారని అన్నారు. రైతులను నడిరోడ్డు మీద సంకెళ్లు వేసి చంటి పిల్లలతో నడిపించుకుని పోయిన ప్రభుత్వానికి రైతులు బుద్ధి చెప్పి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుతామని చెప్పారని గుర్తు చేశారు. ఇచ్చిన మాట ప్రకారం.. ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో ప్రభుత్వం రైతు పక్షపాతిగా వ్యవహరిస్తూ రైతుకు అనేక సంక్షేమ కార్యక్రమాలు అందిస్తున్నదని అన్నారు. ముఖ్యంగా గత ప్రభుత్వం లక్ష రూపాయల రుణమాఫీ చేయడానికి పది సంవత్సరాలు తీసుకుంటే ప్రజా ప్రభుత్వం ఏర్పడిన 9 నెలల లోపే రెండు లక్షల రుణమాఫీ 25 లక్షల మంది రైతులకు 21 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేశామని తెలిపారు. గత ప్రభుత్వం వరి వేస్తే ఉరే అని ప్రకటిస్తే ప్రజా ప్రభుత్వంలో వరి ధాన్యాన్ని గిట్టుబాటు ధరకు కొనుగోలు చేయడంతో పాటు సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ అందిస్తు న్నామని తెలిపారు. గత ప్రభుత్వం రైతు బంధు పేరుతో సంవత్సరానికి రూ.10,000 ఎకరానికి ఇస్తే ప్రజా ప్రభుత్వంలో రైతు భరోసా పేరుతో 12 వేల రూపాయలు అందిస్తున్నామని అన్నారు.గత ప్రభుత్వం చేసిన అరకొరా సంక్షేమ పథకాలను కొనసాగిస్తూనే రైతుల సంక్షేమం కోసం అనేక పథకాలను తీసుకువచ్చి వ్యవసాయ పనిముట్లను అందిస్తున్నామని అన్నారు. ఆర్ట్స్





కళాశాల మైదానంలో మూడు రోజులపాటు నిర్వహించే రైతు మేళాను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కావ్య, నగర మేయర్ సుధారాణి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజు, రేవూరి ప్రకాష్ రెడ్డి, రాష్ట్ర సీడ్ కార్పొరేషన్ చైర్మన్ అవినాష్ రెడ్డి, కుడా చైర్మన్, ఇనుగాల వెంకట్రామ రెడ్డి, వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సురేంద్ర మోహన్, హార్టికల్చర్ సెక్రటరీ యాస్మిన్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణహిత-చేవెళ్లకు జాతీయ హోదా
# కల్పించాలి

మొదటిపేజీ తరువాయి..

ఉద్దేశించి ఆయన మాట్లాడారు.రాష్ట్ర విభజన చట్టం ప్రకారం తెలంగాణలోని ఒక ప్రధాన సాగునీటి ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పిస్తామని నాటి కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామిని నెరవేర్చాల్సిన బాధ్యత ప్రస్తుత ప్రభుత్వంపై ఉందని ఆయన గుర్తు చేశారు. 2014లో అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌లోని పోలవరం ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా గుర్తించినప్పటికీ, తెలంగాణలో ఏ ఒక్క ప్రాజెక్టుకు కూడా ఆ హోదా కల్పించకపోవడం తెలంగాణ రాష్ట్రం పట్ల చూపుతున్న వివక్షతకు నిదర్శనమన్నారు. తెలంగాణలో రైతులు పండించే ప్రతి పంటను కేంద్రం నిర్ణయించిన కనీస మద్దతు ధర ప్రకారమే రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తోందని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. అయితే, రాష్ట్ర ప్రభుత్వం సేకరించిన ధాన్యాన్ని కేంద్రం తీసుకోకుండా కొర్రీలు పెట్టడం, నిధుల విడుదలలో జాప్యం చేయడం రైతుల్ని మోసం చేయడమేనని ఆయన విమర్శించారు. కేవలం కొన్ని పంటలకే మద్దతు ధర ప్రకటించి మిగిలిన వాటి విషయంలో కేంద్రం తప్పించుకునే ప్రయత్నం చేయవద్దని, రాష్ట్రం సేకరించిన ప్రతి గింజను కేంద్రమే సేకరించి సకాలంలో నిధులు విడుదల చేయాలని కోరారు. గత కాంగ్రెస్ ప్రభుత్వాలు రైతు సంక్షేమం కోసం బహుళార్థక సాధక ప్రాజెక్టులను నిర్మించి, వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చి రైతులకు అనేక రకాల ప్రోత్సహకాలు అందించి రైతులకు అండగా నిలబడిందన్నారు. వ్యవసాయ రంగంలో సరికొత్త విప్లవానికి నాంది పలుకుతూ వరి గడ్డిని ముడిసరుకుగా ఉపయోగించి బయో గ్యాస్ ఉత్పత్తి చేసే బృహత్తర ఆలోచనను కాంగ్రెస్ ప్రభుత్వం కార్యరూపంలోకి తెస్తోందన్నారు. సాధారణంగా పంట కోతల అనంతరం రైతులు పొలాల్లోనే గడ్డిని కాల్చివేయడం వల్ల వాతావరణం కలుషితమై ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ పడిపోతున్న తరుణంలో, ప్రభుత్వం ఈ వినూత్న కార్యక్రమాన్ని ప్రోత్సహిస్తోందన్నారు. దీనివల్ల పర్యావరణానికి రక్షణ కలగడమే కాకుండా, రైతులకు వ్యర్థాల ద్వారా అదనపు ఆదాయం లభించే అవకాశం ఉందని వివరించారు. ప్రస్తుతం



ప్రపంచవ్యాప్తంగా క్లీన్ ఎనర్జీ, గ్రీన్ ఎనర్జీపై పెద్ద ఎత్తున చర్చ జరుగుతున్న నేపథ్యంలో, అభివృద్ధి చెందిన దేశాల బాటలో మన రైతాంగం కూడా అడుగులు వేయాలని ప్రభుత్వం ఆకాంక్షిస్తోందన్నారు. సమాజానికి ఆహారాన్ని అందించే రైతు, ఆరోగ్యకరమైన గాలిని కూడా అందించాలనే ఉద్దేశంతో పంట వ్యర్థాలను కాల్చకుండా బయో గ్యాస్ ఎ÷–లాంట్‌లకు సరఫరా చేయాలని కోరారు. మరోవైపు, వ్యవసాయాన్ని మరింత లాభసాటిగా మార్చేందుకు పంట మార్పిడి విధానాన్ని రైతులు పాటించాలని కోరారు. కేవలం వరి మీదనే ఆధారపడకుండా ఉద్యానవన పంటలు, చిరుధాన్యాలు, ఆయిల్ పామ్ వంటి లాభదాయకమైన పంటల వైపు రైతులు దృష్టి సారించిన ప్పుడే ఆర్థిక స్థితిగతులు మెరుగుపడతాయని తెలిపారు. వీటి సాగు వల్ల రైతులకు ఆదాయం పెరగడమే కాకుండా సమాజానికి పోషక విలువలతో కూడిన ఆహారం అందించిన వారవుతారని చెప్పారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం, పండించిన ప్రతి గింజకూ కనీస మద్దతు ధర (ఓ÷ూఖ) కల్పించేందుకు కృతనిశ్చయంతో ఉందని. మద్దతు ధర ప్రకటించడమే కాకుండా, క్షేత్రస్థాయిలో కొనుగోలు పక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్టమైన వ్యవస్థను ఏర్పుట చేసిందన్నారు. పాత పద్ధతులకు స్వస్తి పలికి, ఆధునిక సాగు పద్ధతులను అవలంబించడం ద్వారానే వ్యవసాయం పండుగలా మారుతుందని, ఈ మార్పులో రైతులందరూ భాగస్వాములు కావాలని కోరారు.

## నేడు ఢిల్లీకి ముఖ్యమంత్రి
# రేవంత్ రెడ్డి

మొదటిపేజీ తరువాయి..

రవాణా వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు రూపొందించిన ఈ ప్రతిపాదనలకు కేంద్ర ప్రభుత్వం నుంచి క్లియరెన్స్ సాధించడం రేవంత్ రెడ్డి లక్ష్యం. ఇందు కోసం ఆయన పలువురు కేంద్రమంత్రులతో సమావేశమై రాష్ట్రానికి సంబంధించిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు అవసరమైన సహకారం కోరనున్నారు. ముఖ్యంగా పెండింగ్‌లో ఉన్న నిధులు, కొత్త ప్రాజెక్టుల మంజూరుపై ఈ భేటీలు కీలక పాత్ర పోషించనున్నాయి. ఈ ఢిల్లీ పర్యటనకు మరో ముఖ్యమైన రాజకీయ కారణం కూడా ఉంది. కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ విజయం సాధించి ప్రభుత్వం ఏర్పాటు దిశగా సాగుతోంది. ఈ విజయంలో రేవంత్ రెడ్డి కీలక పాత్ర పోషించారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. కేరళలో ప్రచారం నిర్వహించిన రేవంత్ , అక్కడ పార్టీ విజయానికి తనదైన శైలిలో సహకరించారని అంటున్నారు. ప్రస్తుతం కేంద్ర ముఖ్యమంత్రి రేసులో ఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. రేవంత్ రెడ్డికి వేణుగోపాల్‌కు మధ్య ఉన్న సన్నిహిత సంబంధాల దృష్ట్యా, ఈ విజయం రేవంత్ రెడ్డికి అధిష్ఠానం వద్ద మరింత పట్టును తెచ్చిపెట్టింది. రాష్ట్ర మంత్రివర్గంలో ప్రస్తుతం రెండు ఖాళీలు ఉన్నాయి. ఈ ఖాళీలను భర్తీ చేయడంతోపాటు కొందరు మంత్రుల శాఖలను మార్చడం లేదా పని తీరు సరిగా లేని వారిని తొలగించే అవకాశం ఉందనే చర్చ గట్టిగానే సాగుతోంది. మే నెలలోనే ఈ మార్పులు ఉండవచ్చని సమాచారం. మునుగోడు ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజ్‌గోపాల్ రెడ్డి లాంటి వారు తమకు గతంలో అధిష్టానం హామీ ఇచ్చిందని, ఈసారి మంత్రిపదవి ఖాయమంటున్నారు. ఎమ్మెల్సీ విజయశాంతి పేరు కూడా హైకమాండ్ పరిశీలనలో ఉన్నట్టు తెలుస్తోంది. ఎస్టీ కోటాలో డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్ర నాయక్ లేదా దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ పేర్లు వినిపిస్తున్నాయి. ఆది శ్రీనివాస్, మల్రెడ్డి రంగారెడ్డి, రామ్మోహన్ రెడ్డి ప్రేమ్ సాగర్ రావు లాంటి నేతలు కూడా మంత్రి పదవి కోసం ముమ్మరంగా ప్రయత్నాలు చేస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తి అయిన తర్వాత ప్రక్షాళన ఉంటుందని మరో వాదన కూడా ఉంది. అయితే ఖాళీగా ఉన్న రెండు స్థానాలను వెంటనే భర్తీ చేయాలని సీఎం పట్టుబడుతున్నారు. కేవలం కేబినెట్ మాత్రమే కాకుండా, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ టీమ్‌ను కూడా మే నెలాఖరులోగా ప్రకటించే అవకాశం ఉంది. సామాజిక న్యాయం పాటించేలా మాదిగ, లంబాడ, మైనారిటీ వర్గాల నుంచి వర్కింగ్ ప్రెసిడెంట్లను నియమించాలని అధిష్ఠానం యోచిస్తోంది. మహేష్ కుమార్ గౌడ్ పీసీసీ చీఫ్‌గా కొనసాగుతుండగా ఇతర కమిటీల్లో కొత్త ముఖాలకు చోటు కల్పించనున్నారు.

# ఏరోస్పేస్ దిగ్గజాలకు తెలంగాణ వ్యూహాత్మక భాగస్వామి

మొదటిపేజీ తరువాయి..

చేయకుండా.... గ్లోబల్ ఏరోస్పేస్ ఆర్ అండ్ డీ హబ్‌గా మార్చేందుకు అవసరమైన 'కాంప్రహెన్సివ్ రోడ్డు మ్యాప్'ను సిద్ధం చేస్తున్నామన్నారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ హార్డ్ వేర్ పార్క్‌లో రూ.453 కోట్ల పెట్టుబడితో 10 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేయనున్న 'ఐటీపీ ఏరో – ఇండియా' మ్యానుఫ్యాక్చరింగ్ ప్లాంట్ కు ఆయన భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.... ఆనతికాలంలో ప్రపంచంలోనే అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న ఏరోస్పేస్, డిఫెన్స్ హబ్‌లలో ఒకటిగా తెలంగాణను నిలిపామన్నారు. వరుసగా అయిదేళ్లు కేంద్రం నుంచి 'బెస్ట్ స్టేట్ ఫర్ ఏరోస్పేస్' అవార్డును అందుకోవడం రాష్ట్రంలోని పటిష్ఠమైన ఎకో సిస్టమ్‌కు నిదర్శనమన్నారు. బోయింగ్, జీఈ ఏవియేషన్, సాఫ్రాన్, లాక్హీడ్ మార్టిన్, టాటా వంటి గ్లోబల్ ఏరోస్పేస్ దిగ్గజాలు ఇప్పటికే మన దగ్గర కార్యకలాపాలు నిర్వహిస్తున్నా యన్నారు. తాజాగా... ఈ జాబితాలో స్పెయిన్ దిగ్గజ సంస్థ 'ఐటీపీ ఏరో' కూడా చేరడంతో 'మేడ్ ఇన్ తెలంగాణ' బ్రాండ్ మరింత విశ్వవ్యాప్తమవుతుందన్నారు. సంప్రదాయ తయారీ రంగంతో పాటు డ్రోన్ టెక్నాలజీ, శాటిలైట్ కమ్యూనికేషన్స్ లాంటి నెక్స్ట్ జనరేషన్ టెక్నాలజీస్ లోనూ రాష్ట్రాన్ని గ్లోబల్ లీడర్‌గా నిలిపేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామన్నారు. అందుకు అవసరమైన... మౌలిక సదుపాయాల కల్పన, ఎకోసిస్టమ్ అభివృద్ధి, ఇన్నోవేషన్, ఆర్ అండ్ డీ, ఇండస్ట్రీ రెడీ వర్క్ ఫోర్స్ తయారీ తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. విమాన ఇంజిన్ల తయారీలో వినియోగించే అత్యంత కీలకమైన విడిభాగాలు ఈ 'ఐటీపీ ఏరో ? ఇండియా' నూతన మ్యానుఫ్యాక్చరింగ్ ప్లాంట్ లో ఉత్పత్తి అవుతాయన్నారు. వచ్చే ఏడాది నాటికి ఇక్కడ




కార్యకలాపాలు పూర్తిస్థాయిలో ప్రారంభమవుతాయన్నారు. ప్రిసిషన్ ఇంజనీరింగ్, అడ్వాన్స్డ్ మ్యానుఫ్యాక్చరింగ్, క్వాలిటీ కంట్రోల్ తదితర విభాగాల్లో ప్రాథమికంగా 350 మంది నిపుణులకు ఉపాధి లభిస్తుందని, రాబోయే రోజుల్లో ఈ సంఖ్య 600కు పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఐటీపీ గ్రూప్ సీఈవో ఈవా అజూలే, ఎండీ కార్లోస్ అల్జోలా, వైస్ ప్రెసిడెంట్(ఆపరేషన్స్) వాలెంటిస్ గొరోనో, ఐటీపీ ఇండియా ఎండీ సందీప్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## తమిళనాట కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు
# కసరత్తు

మొదటిపేజీ తరువాయి..

118 సీట్లను దక్కించుకోలేకపోయింది. మెజారిటీకి మరో 10 మంది ఎమ్మెల్యేల మద్దతు అవసరం ఉంది. టీవీకే సారథ్యంలోని ప్రభుత్వానికి మద్దతిచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ సుముఖంగా ఉందని వినిపిస్తోంది. వామపక్ష పార్టీలు సైతం టీవీకే నేతలతో సంప్రదింపులు సాగించనున్నట్టు



చెబుతున్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్–5, వీసీకే–2, సీపీఐ–2, సీపీఎం–2 సీట్లు గెలుచుకున్నాయి. ఐయూఎంఎల్, డీఎండీకే, పీఎంకే పార్టీలను నుంచి కూడా టీవీకేకు మద్దతు లభించే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది. కాగా, ప్రభుత్వం ఏర్పాటుకు తమను ఆహ్వానించాల్సిందిగా గవర్నర్ రాజేంద్ర ఆర్లేకర్‌కు విజయ్ మంగళవారంనాడు లేఖ రాసినట్టు తెలుస్తోంది. మెజారిటీ నిరూపించు కునేందుకు రెండు వారాలు గడువివ్వాలని ఆ లేఖలో కోరినట్టు సమాచారం. మరోవైపు, ఓటమి నేపథ్యంలో ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ తన పదవికి రాజీనామా చేశారు. గవర్నర్‌ను కలిసి రాజీనామా పత్రాన్ని సమర్పించారు. దానిని గవర్నర్ వెంటనే ఆమోదించారు. కొత్త ప్రభుత్వం ఏర్పాటయ్యేంత వరకూ ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా కొనసాగాలని స్టాలిన్‌ను గవర్నర్ కోరారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967